Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 239 Issue No :239 | శుక్రవారం Friday | జనవరి 23, 2026 23 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## జులై నాటికి ఏపీలో శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్..

- దావోస్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా క్వాంటమ్ నిపుణులకు తీవ్ర కొరత ఉందని వెల్లడించిన మంత్రి లోకేశ్
- అమరావతిని క్వాంటమ్ హబ్‌గా మార్చి, కంప్యూటర్ల తయారీ, ఎగుమతే లక్ష్యమన్న లోకేశ్
- ఏపీలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ ఏర్పాటుకు చర్యలు
- ఇంధన పరివర్తన, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఏపీకి డబ్ల్యూఈఎఫ్ సహకారం

దావోస్ : క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక ముందడుగు వేయనుందని, 2026 జులై నాటికి దక్షిణాసియాలోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఆవిష్కరిం చనున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు.

- మిగతా 2లో..



# సత్యదేవా ఏమిటయ్యా ఇది..!



- భక్తుల సొమ్ముతో చెలగాటమా..? ‣ సొమ్ము భక్తులది సోకు ఉద్యోగులదా.. ‣ వ్రతాల కొరకు వాతలు పెడుతుంటే.. ‣ కానుకలు కోసం కీచులాడకొంటుంటే... ‣ కానులిస్తేనే కటాక్షం వస్తుందని అంటుంటే... ‣ ముడుపులు చెల్లిస్తేనే మోక్షం వస్తుందా...? ‣ ఇది హిందూ ధర్మమా లేక వేరే ధర్మమా.. ‣ సనాతన ధర్మానికి ఎంత చెడ్డకాలమొచ్చేనో ‣ నారాయణ ఏమిటే నాయనా ఇది..



(పట్నాయక్ ప్రజా భూమి ఇంచార్జ్,గోదావరి జిల్లాల ప్రతినిధి)

అది ఒక పవిత్రమైన పుణ్యదామం,అద్భుతమైన పర్యాటక స్థలం.మానవుడు ఆశాపరుడు. ఏదో కావాలని, ఇంకేదో చేయాలని ఆరాటపడుతుంటారు. అయితే ఈ భారతావనిలో హైన్దవ సమాజం బలంగా భగవంతుడు ఉన్నాడని విశ్వసిస్తూ ఉంటారు.ప్రపంచంలోభారత దేశం వేదభూమిగా అభివర్ణించారు ఆనాటి మహనీయులు.అందుకు నిదర్శనం గా ఈ భారతావని లో ఎన్నో పురాతన దేవాలయాలు ఎంతో పవిత్రతను, విశిష్టతను కలిగి భక్తుల పాలిట కొంగుబంగారమై పూజించబడుతూ ఉంటాయి.దేవుడు ఒక్కడే అయినప్పటికి రూపాలు అనేకంగా ఉంటూ అనేక ప్రాంతాల్లో అనాదిగా ఏర్పాటు కాబడి ఉన్నాయి.అలాంటి పవిత్ర పుణ్య క్షేత్రం కాకినాడ జిల్లా అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయం.ఇక్కడ స్వామి వారికి వ్రతం ఆచరించి పూజలు చేస్తే సకల శుభాలు జరుగుతాయని భక్తుల ప్రతీక.

2

## ప్రజా సమస్యలపై గళమెత్తండి

### ఎంపీలకు దిశానిర్దేశంచేసిన వైఎస్ జగన్



ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంబంధించిన ప్రతి ముఖ్యమైన సమస్యను పార్లమెంట్ ఉభయ సభల్లో సమర్థవంతంగా, ధైర్యంగా లేవనెత్తాలని వైఎస్సార్ సీపీ ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు. రాష్ట్ర ప్రజల కష్టాలు, సమస్యలు, ఆకాంక్షలను జాతీయ స్థాయిలో వినిపించే బాధ్యత వైఎస్సార్సీపీ ఎంపీలదేనని ఆయన గుర్తు చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి వైఎస్సార్‌సీపీ ఎంపీలు హాజరయ్యారు.

వివరాలు 2లో..



## జనసేనపై దుష్టశక్తుల దృష్టి

- అప్రమత్తంగా ఉండాలని పవన్ సూచన

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : జనసేనపై ఎలాంటి దుష్టశక్తుల దృష్టి పడకుండా కాపుకాస్తున్న జన సైనికులు, వీర మహిళలు, నాయకులు సర్వదా ప్రశంసనీయులని డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కొనియాడారు. గురువారం నాడు అమరావతిలో జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులతో పవన్ సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత విషయాలపై కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు పవన్.

2 లో



## విజయ్ పార్టీకి 'విజిల్', కమల్ పార్టీకి 'బ్యాటరీ టార్చ్'

### గుర్తులను కేటాయించిన ఇసి

న్యూఢిల్లీ : తమిళనాడులో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హీరో విజయ్ స్థాపించిన తమిళ వెట్రి కజగం (టివికె) పార్టీకి ఎన్నికల సంఘం విజిల్ గుర్తును కేటాయించింది. అలాగే ప్రముఖ నటుడు కమల్‌హాసన్ స్థాపించిన మక్కల్ నీది మయ్యమ్ (ఎంఐఎం) పార్టీకి బ్యాటరీ టార్చ్ గుర్తును కేటాయించింది. కాగా, ఈ ఏడాది పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి.



## "అనంత"లో స్కై ఫ్యాక్టరీ !!

### సార్లా ఏవియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం

- మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 1300 కోట్లు
- 500 ఎకరాల్లో ఏర్పాటు
- 150 ఎకరాల్లో మొదటి దశ పనులకు అంగీకారం
- ఫేజ్ వన్ పనుల కోసం రూ.330 కోట్లు కేటాయింపు

(పులివారి హరిప్రసాద్ - ప్రజాభూమి, అనంతపురం బ్యూరో )

అనంతపురం జిల్లాలో భారీ స్కై ఫ్యాక్టరీ ఏర్పాటు కాబోతోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం చక చక అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్ల అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఫ్లయింగ్ ట్యాక్సీల తయారీ పరిశ్రమ కరువు జిల్లాలో ఏర్పాటు కానుంది. దీంతో జిల్లా ప్రజల్లో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి. భారతదేశంలోనే ఇది మొట్ట మొదటి పరిశ్రమ గా అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.




#### ఈ విమానాలే ప్రత్యేకం..

ఇక్కడ ఏర్పాటయ్యే పరిశ్రమలో తయారయ్యే విమానాలు... ఎలక్ట్రిక్ వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ ( ఈ విటిఓఎల్ ) విమానాలుగా పేర్కొంటున్నారు. వీటిని ఫ్లయింగ్ ట్యాక్సీలు ఉపయోగిస్తారు. ఈ ప్రత్యేక విమానాల తయారీ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక అడుగు వేసింది.

బెంగళూరు ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న సార్లా ఏవియేషన్ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో అనంతపురం జిల్లాలో భారీ 'స్కై ఫ్యాక్టరీ' ఏర్పాటు కానున్నట్లు అధికారిక సమాచారం. ఇది దేశంలోనే మొదటి గిగా స్థాయి ( ఈ విటిఓఎల్ ) తయారీ కేంద్రంగా నిలుస్తుంది.

- మిగతా 2లో..





## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్..

### 10మంది మావోయిస్టులు మృతి

రాంచీ : జార్ఖండ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10మంది మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. పశ్చిమ సింగ్భూమ్ జిల్లాలోని అటవీప్రాంతంలో గురువారం ఉదయం మావోయిస్టులకు, భద్రతాబలగాలకు మధ్య కాల్పులు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో 10మంది మావోయిస్టులు మరణించారని అన్నారు. కిరీబురు పోలీస్‌స్టేషన్ పరిధిలోని సారండా అటవీ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభమైందని అన్నారు. కాల్పులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు.

ప్రజాభూమి
శుక్రవారం, జనవరి 23, 2026


## సంపాదకీయం

### గిరిజన జాతర.. మేడారం !



కొయ్య సెక్కితె బొమ్మరా..కొలిచి మొక్కితె అమ్మరా..! అంటూ కవి అందెశ్రీ పాడిన పాట ఎంతో అద్భుత మైనది. అందులో ఆధ్మాత్మిక తత్వ చింతనను బాగా వెలవరించారు. భారతదేశ పురాణెతిహాసాల్లో విగ్రహాలు, దేవుళ్లు, పూజలు కూడా అంతా నమ్మకం, విశ్వాసం, భక్తిపైనే ఆధారపడి ఉన్నాయి. అందుకే చెట్టు, పుట్టా, గాలీ,నీరు, రాయిరప్పా అన్నీ మనకు దైవాలే. మనకు మేలుచేస్తున్న ప్రకృతిని దైవంగా కొలవడం ఒక్క భారతీయ సంస్కృతిలోనే చూస్తున్నాం. నమ్మకంతో పూజించడం మన ఆచారం. అది దేవత కావచ్చు..మైసమ్మ, మారెమ్మ ఇలా ఏ రూపంలో అయినా గ్రామదేవతనలు కొలవడం ఆచారంగా వస్తోంది. అలాంటి ఓ అద్భుతమైన ఆచారంతో కోట్లాదిమంది ఆరాధ్యదైవాలుగా వెలిసిన వారే సమ్మక్క-సారలమ్మలు. సామాన్యమైన గిరిజన కుటుంబానికి చెందిన వీరు అసామాన్యంగా భక్తులు మనస్సులో నిలిచిపోయారు. కేవలం గిరిజనుల నమ్మకం ఇప్పుడు సమస్త జనజాతికి నమ్మకంగా, ఆరాధ్యంగా ఆ దేవతలు వెలిశారు. రెండేళ్లకోమారు జరిగే మేడారాం గిరిజన జాతర చూస్తే..ఆ అమ్మలు జనహృదయంలో ఎంతగా గూడుకట్టుకున్నారో చెప్పలేం. ఇదంతా అమ్మల మీద ఉన్న గౌరవం కావచ్చు..నమ్మకం కావచ్చు.. విశ్వాసం కావచ్చు...కొలిచి మొక్కిన వారికి కొండంత వేల్పులుగా వారు నిలిచి పోయారు. గుడిలేదు.. గంటలు లేవు...కట్టుబాట్లు లేవు..పూజలు, ఆరాధనలు,,హారతులు వంటివి ఏవీ లేకుండా నేరుగా అమ్మలను తలచుకుని మొకకకుని రావడం అన్న ఆధ్యాతిక జాతర బహుశా ప్రపంచంలో ఎక్కడా కానరాదు. ప్రపంచం లోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారక్క జాతర ప్రారంభం కాబోతున్నది. ప్రారంభానికి ముందే వేలాదిగా భక్తులు తరలివచ్చి గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారు. మేడారం అంటే గొప్ప జాతర .. రెండేళ్ల కొకసారి వన దేవతలు భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదిస్తారు. ఇది కేవలం జాతర మాత్రమే కాదు.. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధికెక్కింది. జాతర వచ్చిదంటే తెలుగు రాష్ట్రాలతో పాటు.. భారతదేశం.. ప్రపంచవ్యాప్తంగా భక్తులు మేడారంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుంటారు. కుంభమేళా తర్వాత కోట్ల సంఖ్యలో భక్తులను ఆకర్షించే అతిపెద్ద ఉత్సవంగా నిలిచింది. నాలుగు రోజుల జాతరలో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఈ ఏడాది గద్దెలను అభివృద్ధి చేశారు. జాతరకు నెల ముందు నుంచే లక్షలాది మంది మేడారానికి పోటెత్తారు. నిజానికి వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ తల్లి-కూతుర్లు... తెలంగాణ ప్రాంతాన్ని కాకతీయ రాజులు సుమారు 700 సంవత్సరాలు పరిపాలించారు. సమ్మక్క సారలమ్మలు జగిత్యాల జిల్లా ప్రాంతానికి చెందిన గిరిజన జాతికి చెందినవారు. గిరిజనుల దొర మేడరాజు అడవిలో వేటాడుతుండగా.. ఒక పుట్టపై పులులు, సింహాలు కాపలాగా ఉన్న పసిపాప సమ్మక్కను చూసి.. ఆ పాపను తీసుకెళ్లి పెంచుకున్నాడని చరిత్ర ద్వారా తెలుస్తుంది. అప్పటి వరకు కరువు.. కాటకాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు... సమ్మక్క రాకతో సమస్యలు తగ్గిపోయాయి. అంతేకాదు.. ఎలాంటి జబ్బునైనా ఆమె చేతి పసరుతో రోగాలు నయమయ్యా యని చెబుతుంటారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత సమ్మక్కను మేడారం పాలకుడు.... గిరిజన దొర...తన మేనల్లుడు అయిన పగిడిద్ద రాజుకు ఇచ్చి వివాహం చేశారు. వీరి దాంపత్య జీవనంలో సారలమ్మ, నాగులమ్మ అనే ఇద్దరు కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు కలిగారు. మేడరాజు పొలవాస ప్రాంతానికి కోయ రాజు కాగా... పగిడిద్ద రాజు మేడారాన్ని పాలించాడని చరిత్ర చెబుతోంది. కాకతీయ సామ్రాజ్యం విస్తరణలో భాగంగా, కాకతీయ మొదటి ప్రభువు మేడరాజు పాలించిన ప్రాంతాన్ని ఆక్రమించేందుకు దండెత్తాడు. ఈ దాడిని తట్టుకోలేక మేడరాజు తన కుమార్తె సమ్మక్క దగ్గర మేడారంలో ఆశ్రయం పొందుతాడు. పగిడిద్ద రాజు కాకతీయుల సామంతుడిగా ఉంటూ, వారికి ప్రతి నెలా కప్పం కట్టేవాడు. మూడు సంవత్సరాలుగా ఏర్పడిన కరువుల వల్ల కప్పం కట్టలేకపోవడం... మేడరాజుకు ఆశ్రయం ఇవ్వడం వంటి కారణాలతో కాకతీయులు ఆగ్రహించి మేడారంపై దండెత్తారు. కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొనేంత బలం లేకపోయినా.. పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, వారి పిల్లలు సారలమ్మ, నాగులమ్మ, జంపన్నతో సహా కోయ ప్రజలంతా యుద్ధానికి సిద్ధమయ్యారు. బలమైన ఆయుధాలు, గుర్రాలు, ఏనుగులతో వచ్చిన కాకతీయ సైన్యంతో వందల సంఖ్యలో ఉన్న కోయ ప్రజలు బాణాలు, మొండి కత్తులతో భీకరంగా పోరాడారు. ఈ యుద్ధంలో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ వీరమరణం పొందారు. కుటుంబ సభ్యుల మరణాలను చూసిన జంపన్న.. అవమానాన్ని భరించలేక పక్కనే ఉన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగుగా పిలుస్తున్నారు. తన కుటుంబ సభ్యులందరూ మరణించారని తెలిసిన సమ్మక్క, ఏమాత్రం వెనుకాడకుండా కాళీమాతలా విజృంభించి శత్రువులను ఎదుర్కొంది. అయితే, వెనుక నుంచి ఒక సైనికుడు దొంగచాటున పొడిచి సమ్మక్కను తీవ్రంగా గాయపరిచాడు. రక్తం కారుతుండగానే ఆమె చిలుకల గుట్ట వైపు వెళ్లి, నెమలినార చెట్టు కింద ఉన్న పుట్ట దగ్గర కుంకుమ భరిణెగా మారి అదృశ్యమైందని చెబుతుంటారు. సమ్మక్క అదృశ్యమైన తర్వాత, గిరిజన ప్రజలకు ఆకాశం నుంచి కొన్ని మాటలు వినిపించాయి. 'ఈ గద్దమీద పుట్టిన ప్రతి ఒక్కరూ వీరుడిలా రాజ్యాన్ని పాలించాలని, ఇక్కడ రెండు గద్దెలు కట్టి రెండేళ్లకొకసారి ఉత్సవం జరిపిస్తే వారి కోరికలు నెరవేరుస్తాను' అని ఆ మాటల సారాంశం. ఈ మాటలను అమ్మ ఆదేశంగా భావించిన గిరిజనులు.. అప్పటి నుంచి అమ్మలకు జాతర నిర్వహిస్తున్నారు. ప్రతి రెండేళ్లకోసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంలో ఈ మహా జాతర జరుగుతుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరలో అనేక సంప్రదాయాలు పాటిస్తారు. మొదటిరోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకొస్తారు. రెండవ రోజు చిలుకల గుట్టలోని కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఈ దేవతలను గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగిపోతారు. మూడవ రోజు అమ్మవార్లు సమ్మక్క, సారక్క ఇద్దరూ గద్దెలపై కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తారు. నాలుగవ రోజు సాయంత్రం వారికి ఆవాహన పలికి తిరిగి వనప్రవేశం చేయిస్తారు. దీంతో మేడారం జాతర ముగుస్తుంది. ఈ పూజలను వంశపారంపర్యంగా గిరిజన పూజారులే నిర్వహిస్తారు. అమ్మవార్లకు బంగారంగా బెల్లాన్ని సమర్పించుకోవడం ఇక్కడి ప్రత్యేక ఆచారం.

# సత్యదేవా ఏమిటయ్యా ఇది..!



మాసం తిథి వారములతో సంబంధం లేకుండా స్వామి అన్నవరం కొండపై అత్యంత భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం ఎంతో నిష్ఠతో అటు దంపతులు కావచ్చు, ఇటు ఒంటరి గా అయిన స్వామి వ్రతాన్ని చేయుంచడం అక్కడ ఆనవాయితీ. ఇంతటి విశిష్టత కలిగి ఉన్న శ్రీసత్య నారాయణ స్వామి సన్నిధిలో అనేక అపచారాలు చోటు చేసుకుంటున్న ఉదంతాలు లోకమ్ కోడై కూస్తుంటే మీడియా మొత్తుకున్నా పాలక ప్రభువులు వాటిని పట్టించుకున్న పాపాలు పోలేదు. ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు గాంచిన ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ప్రసాదం తరవాత శ్రీఅన్నవరం సత్య దేవుని ప్రసాదం కోసం ఎంతో ప్రాముఖ్యత నిస్తారు భక్తులు. స్వామి ఉత్సవాలు కూడా అంగరంగ వైభవంగా జరుగుతాయి. అయితే మానవుడు తన ఆశకు హద్దు పద్దు లేకుండా పోవడంతో మనుషులనే కాకుండా దేవుళ్లను సైతం కూడా దోచుకోవడానికి ఏమాత్రం వెనుకాడడంలేదని చెప్పడం లో ఏమాత్రం సందేహ పడాల్సిన అవసరం లేదు. ఒకటి కాదు రెండు కాదు అనేక వివాదాస్పద సంఘటనలు అక్కడ జరుగుతున్నా కూడా ఆలయ సంరక్షణకోసం నియమింప బడ్డ ఆలయ అధికారులే అంతులేని అవినీతి కి పాల్పడుతున్న సంఘటనలు జరుగుతూ ఉండటం పరిపాటిగా మారిపోయింది. అయినా ప్రజలను పాలించే ప్రభువులు అన్యాయం, అక్రమాలు చేసే అధికారులకు అత్యంత కీలకమైన బాధ్యతలు అప్పగిస్తూ ఉండటం అత్యంత బాధాకరం. భగవంతుడు ఎవరిని కానుకలు, ముడుపులు అడిగినట్లు చారిత్రక ఆధారాలు ఎక్కడ లేవు. కానీ భక్తులు మాత్రం భగవంతుడి మీద ప్రీతికరమైన బుద్ధితో కానుకలు, విరాళాలు సమర్పించుకుంటారు. అయితే ఇక్కడ భగవంతుడు కి భక్తుడికి మధ్య అనుసందాన కర్తగా ఉన్న పరమ పూజ్యుల చే పెద్ద ప్రమాదం వచ్చి పడుతోంది. భక్తితో ఇచ్చేదానిని కానుక అంటారు భయం తో ఇచ్చేదానికి ఏ అర్థం పరమార్థం వస్తుందో భగవంతుడు కి ప్రతిరూపంగా కొలువబడుతున్న ఆఆహానీయలే వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పాలి. ప్రజల్లో ఉన్న భక్తి అనే బలహీనతను దేవుళ్ల పేరుతో ఎలా నిలువు దోపిడీ చేయాలో స్వామి సన్నిధిలో ఉండే కనిపించే స్వాములను చూస్తే అట్లే అర్థవుతూ ఉంటుంది. అత్యంత పవిత్రమైన ఆలయాల్లో అడుగడుగునా అవినీతి, అన్యాయం, అక్రమాలకు నిలయంగా మారుతున్న వాతావరణం చూసి సనాతన ధర్మాన్ని, హైన్దవ సంప్రదాయం ఈ నాడు ఎంతో చులకనగా కాబడు తొందని ఆధ్యాత్మిక వేత్తలు ఆవేదన చెందుతున్నారు. ధర్మము అనేది దారితప్పుతోందని ధార్మిక సంఘాలు దండాలు పెట్టి మొక్కుతున్నారు. అయినా కూడా ఎవరి దారి వారిదే అన్న రీతిలో ఉండటం ఈ భారతావని చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పక తప్పదు.

**అన్నవరం స్వామి సన్నిధిలో జరుగుతున్న అక్రమాలపై ఇంకా పూర్తి వివరాలు వచ్చే సంచిక లో**

# "అనంత"లో 'స్కై ఫ్యాక్టరీ"..!!

మొదటి పేజీ తరువాయి



**కియా తర్వాత మరో భారీ ప్రాజెక్టు...**
ఇప్పటికే అనంతపురం జిల్లాలో ఉత్పత్తి ప్రారంభించిన కియా కార్ల పరిశ్రమ తర్వాత రాబోయే మరో భారీ ప్రాజెక్టు ఈ విమానాల తయారీ పరిశ్రమ. ఈ ప్రాజెక్ట్? నిర్మాణం కోసం మొత్తం రూ.1,300 కోట్ల పెట్టుబడి అవసరమని అంచనా వేశారు. దాదాపు 500 ఎకరాల విస్తీర్ణంలో సమగ్ర సౌకర్యాలతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. డిజైన్, తయారీ, అసెంబ్లీ, టెస్టింగ్, మెయింటెనెన్స్ వంటి అన్ని దశలను ఇక్కడే చేపట్టేలా సమగ్రమైన డీపీఆర్ రూపొందించారు. మొదటి దశ కింద 150 ఎకరాల భూమిలో రూ.330 కోట్లతో పనులు ప్రారంభమవుతాయి. పరిశ్రమ నిర్మాణ పనులు 2028 నాటికి పూర్తి అవుతాయని అంచనా. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో పనిచేసినప్పుడు సంవత్సరానికి సుమారు 1,000 ( ఎలక్ట్రిక్ వర్టికల్ టేక్ ఆఫ్ అండ్ ల్యాండింగ్ ) విమానాల తయారీ సామర్థ్యం ఉంటుందని అధికారిక అంచనా.

**విద్యుత్ శక్తి ఆధారం..** ఎలక్ట్రిక్ వర్టికల్ టేక్ ఆఫ్ అండ్ ల్యాండింగ్ విమానాలు పూర్తి విద్యుత్ శక్తితో నడుస్తాయి. ఈ ఆధునిక విమానాలకు రన్వే అవసరం ఉండదు. ఈ విమానాలు నిలువుగా ఎగిరి, దిగగలిగే సామర్థ్యం కలిగి ఉంటాయి. శబ్దం తక్కువ. కాలుష్యం శూన్యం. నగరాల్లో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా భవిష్యత్ ఎయిర్ ట్యాక్సీలుగా పరిగణిస్తున్నారు. ఈ విమానాలు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తాయని భావిస్తున్నారు. సార్లా ఏవియేషన్ సంస్థ 2028 నాటికి భారతదేశంలో మొదటి ఫ్లయింగ్ ట్యాక్సీ సేవలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**ఎన్నెన్నో లాభాలు..**
ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌కు అనేక లాభాలను తెచ్చిపెడుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. సార్లా ఏవియేషన్ సంస్థతో ఒప్పందం వల్ల వేలాది హై-టెక్ ఉద్యోగాల సృష్టితో పాటు ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులు తరలి వస్తాయి. యువతకు అత్యాధునిక టెక్నాలజీ శిక్షణ లభించడంతో పాటు అనంతపురం వంటి వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేస్తుంది. రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఇవన్నీ ఈ ఒప్పందం ద్వారా సాధ్యమవుతాయి.

**మేక్ ఇన్ ఇండియాకు ఊతం..**
దేశ స్థాయిలో చూస్తే ఇది కేంద్ర ప్రభుత్వ మేక్ ఇన్ ఇండియా భావనకు బలమైన ఊతం కాబోతోంది. భారతదేశంలో అర్బన్ ఎయిర్ మొబిలిటీ (యు ఏ ఎం)కు బాటలు వేస్తుంది. దిగుమతులపై ఆధారపడకుండా స్వదేశీ తయారీని ప్రోత్సహిస్తుంది. భవిష్యత్తులో ఎగుమతుల అవకాశాలు కూడా మరింతగా పెరుగుతాయి.
ప్రస్తుతం తయారీ కేంద్రంగా ప్రారంభమయ్యే ఈ ప్రాజెక్ట్ రాబోయే రోజుల్లో టెస్ట్ ఫ్లైట్స్, సిటీ ఎయిర్ ట్యాక్సీ సేవలు వరకు విస్తరిస్తుంది. అంతే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతుల వరకు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. భారతదేశ ఆకాశ రవాణాలో స్వావలంభన, ఆవిష్కరణల దిశగా వేస్తున్న గొప్ప అడుగుగా ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్ రవాణా విప్లవానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహించడానికి, రాష్ట్ర ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలక మలుపు అవుతుందనడంలో సందేహం లేదు.

# జులై నాటికి ఏపీలో శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్..



స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) సదస్సులో ఆయన పాల్గొన్నారు. "నైపుణ్యాలు, సహకారంతో క్వాంటమ్ ఆవిష్కరణలను వేగవంతం చేయడం" అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో లోకేశ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్వాంటమ్ కంప్యూటింగ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగమని తెలిపారు. 2024లో 1.3 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ మార్కెట్, 2030 నాటికి 41.8 శాతం వార్షిక సగటు వృద్ధి రేటుతో 20 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అయితే, ఈ రంగానికి అవసరమైన నిపుణుల్లో ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒకవంతు మాత్రమే అందుబాటులో ఉన్నారని, ఈ నైపుణ్యాల అంతరాన్ని పూడ్చడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కిచెప్పారు.

**అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ :** ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో 133-క్విట్ హెరాన్ ప్రాసెసర్‌తో కూడిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్ 2ను అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ఇది భారతదేశంలోనే తొలి డెడికేటెడ్ క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్‌కు కేంద్రంగా ఉంటుందని తెలిపారు. 50 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఈ ఇన్నోవేషన్ జిల్లాలో అంతర్జాతీయ స్థాయి పరిశోధన కేంద్రాలు, ప్రముఖ కంపెనీలతో కలిసి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు, 50 వేల మందికి పైగా శిక్షణ అందించే వ్యవస్థలను ఏర్పాటు చేస్తామన్నారు.
2026 జనవరి నాటికి 100 క్వాంటమ్ అల్గోరిథంలను, ఆగస్టు 15 నాటికి 100 క్వాంటమ్ వినియోగ కేసులను పరీక్షించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి నుంచి క్వాంటమ్ కంప్యూటర్లను తయారు చేసి, ప్రపంచానికి ఎగుమతి చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.

**మూడంచెల నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక**
క్వాంటమ్ రంగంలో నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు ఏపీ ప్రభుత్వం మూడంచెల వ్యూహాన్ని అమలు చేయనుందని లోకేశ్ వివరించారు. తొలి దశలో 10 లక్షల మందికి క్వాంటమ్ అక్షరాస్యత కల్పించడం, రెండో దశలో పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారు చేయడం, మూడో దశలో పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా లక్ష మంది డెవలపర్లను సిద్ధం చేస్తామని తెలిపారు. భారత ప్రభుత్వం కూడా 'నేషనల్ క్వాంటమ్ మిషన్' ద్వారా రూ.6,000 కోట్లతో ఈ రంగాన్ని ప్రోత్సహిస్తోందని గుర్తుచేశారు.

**ఏపీలో డబ్ల్యూఈఎఫ్ సెంటర్**
దావోస్ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మరూన్ ఖైరౌజ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఏడాదిలోగా ఏపీలో డబ్ల్యూఈఎఫ్-సీ4ఐఆర్ (సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్)ను కార్యాచరణలోకి తీసుకురావడంపై చర్చించారు. ఇంధన పరివర్తన, సైబర్ సెక్యూరిటీ, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై ఈ కేంద్రం దృష్టి సారిస్తుంది. గత ఏడాది నవంబర్‌లో ఏపీ ప్రభుత్వం, డబ్ల్యూఈఎఫ్ మధ్య కుదిరిన ఒప్పందం మేరకు సాధ్యమైనంత త్వరగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఖైరౌజ్ హామీ ఇచ్చారు. ఈ ప్రయత్నాలన్నీ ఫలించి, చర్చలు వాస్తవ పెట్టుబడులుగా మారాలని ఆశిస్తున్నట్లు మంత్రి లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# జనసేనపై దుష్టశక్తుల దృష్టి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో వ్యక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేనకు ఆపాదించడానికి కిరాయి వక్తులు, మాధ్యమాలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వివాహేతర సంబంధాల రచ్చను కూడా పార్టీపై రుద్దాలని మార్గాలను అన్వేషిస్తున్నాయని పవన్ తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి ప్రచారాలను తీవ్రంగా ఖండించవలసి ఉందని పార్టీ నేతలకు సూచించారాయన. రాజ్యాంగ బద్ధంగా, ప్రజాసేవే పరమావధిగా జనసేన ప్రయాణం అప్రతిహతంగా కొనసాగుతుందన్నారు. ఈ ప్రయాణంలో తోడూ నీడగా ఉన్న జనసేన శ్రేణులకు జనసేనాని పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రజా సమస్యలపై గళమెత్తండి



**ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ** ఏపీలో రైతులు, యువత, మహిళలు, కార్మికులు, పేదలు, బడుగు-బలహీన వర్గాల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారన్న వైఎస్ జగన్ ఈ వర్గాలపై కూటమి ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం, అన్యాయాన్ని పార్లమెంట్ వేదికగా ఎండగట్టాలని ఎంపీలకు సూచించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అమలైన అనేక సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేయడం, ప్రజల హక్కులను కాలరాస్తున్న తీరును కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీలకు చెప్పారు. దీంతోపాటు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని, అప్పులు చేయడంలో యధేచ్ఛగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, దీంతో రాష్ట్రం భయంకరమైన రుణభారంలో కూరుకుపోతుందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ అమలు చేస్తున్న "రెడ్ బుక్ పాలన" కారణంగా రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపు పెరిగిపోయిందని, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై దాడులు, అక్రమ కేసులు, వేధింపులు కొనసాగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కులు కూటమి నాయకులు కాలరాస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వైఎస్సార్సీపీకి చెందిన దళిత కార్యకర్త మందా సల్మాన్‌పై జరిగిన దాడి, హత్య ఘటనను ప్రస్తావించిన వైఎస్ జగన్ రాష్ట్రంలో దళితులపై దాడులు, అక్రమ కేసులు, వేధింపులు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ప్రభుత్వం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలపై ఎంపీలు జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్?ను కలసి సమగ్ర నివేదికతో కూడిన వినతిపత్రం అందజేయాలని వైఎస్ జగన్ సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, హత్యలు, వేధింపులపై రాజ్యాంగబద్ధ సంస్థలు తక్షణమే స్పందించి జోక్యం చేసుకోవాలన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపవద్దని ఎంపీలకు స్పష్టం చేశారు. పార్లమెంట్‌ను ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఒక శక్తివంతమైన వేదికగా ఉపయోగించాలని, కేంద్రంపై నిరంతర ఒత్తిడి తీసుకువచ్చే విధంగా ఎంపీలు పనిచేయాలని వైఎస్ జగన్ సూచించారు. వైఎస్సార్సీపీ ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# మ్యాజిక్ వీవ్స్.. మహిళా సాధికారతకు వేవ్స్!

- జిల్లాలోనూ మ్యాజిక్ వీవ్స్‌కు కారంచుడదాం
- స్వయం సహాయక సంఘాల మహిళలకు చేయూతనిద్దాం
- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్య సాధనలో ముందడుగు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
మ్యాజిక్ వీవ్స్ కార్యక్రమం ఔత్సాహిక స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడు తుందని.. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాల సాధనలో మరో అడుగు ముందుకేస్తూ ఆశల తరంగాల్లా ఈ వినూత్న కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఆప్కో ఆధ్వర్యంలో మంగళగిరి లోని ఎర్రబాలెంలో అమలవుతున్న మ్యాజిక్ వీవ్స్ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ గురువారం పరిశీలించారు. హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ కమిషనర్ జి.రేఖారాణితో మాట్లాడి కార్యక్రమ విశిష్టతను అడిగి తెలుసు



కున్నారు. పర్యావరణ హితంగా సంప్రదాయ చేనేత కళకు ఆధునిక డిజైన్లను జోడించి.. విలువైన ఉత్పత్తులను రూపొందించడం, తద్వారా అనాథలు, బలహీన వర్గాల వారికి చేయూతనివ్వడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ప్రస్తుతం 30 మంది అనాథ పిల్లలకు వస్త్రాన్ని గ్రేడింగ్ చేసి బ్యాగులు, పౌచ్‌లు, దుస్తులు, ఫైల్ కవర్లు, ఔషధ కిట్లు వంటి విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చేందుకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ కాలుష్యానికి అడ్డుకట్ట వేస్తూ చిన్న వయసు నుంచే సృజనాత్మకత, పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని రేఖారాణి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విలువ జోడింపుతో ఉపాధి అవకాశాలు విస్తృతమవ ుతాయని.. ఆప్కో ద్వారా వస్త్రాలు, యంత్రాలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ, మార్కెట్ లింకేజీ సౌకర్యాల సహకారంతో కార్యక్రమాన్ని జిల్లాలోనూ అమలుచేస్తామని తెలిపారు. ఈ మ్యాజిక్ వీవ్స్ కార్యక్రమం చేనేత వారసత్వ సంపద పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, ఉపాధి సృష్టి, సామాజిక భాగస్వామ్యంతో సుస్థిర అభివృద్ధికి దోహదపడుతుందని.. స్వర్ణాంధ్ర సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.



## ప్రాచీన కవుల వారసులచే బొల్లు రామమోహన్ కు అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారం

ప్రజాభూమి పోరుమామిళ్ల :
విజయవాడలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జాతీయ సాహిత్య సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవంలో పోరుమామిళ్ల కు చెందిన రచయిత కవి బొల్లు రామమోహన్ కు అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారాన్ని శ్రీ శ్రీ కళా వేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వారు తెలుగు భాష సంస్కృతి సాహిత్య పరిరక్షణలో నిరంతరం అక్షర సేవ చేస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రచయిత కవి బొల్లు రామమోహన్ కు అక్షర ప్రవీణ పురస్కారం రాజమండ్రి ఎస్పీ కొండా నరసింహారావు, డాక్టర్ పద్మజ, ప్రాచీన కవుల వారసులు డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ శ్రీనాథ మహాకవి వారసులు,ఏనుగు లక్ష్మణ కవి వారసులు డాక్టర్ శివరామ ప్రసాదు, భక్త రామదాసు వారసుడు కంచర్ల శ్రీనివాసరావు,చేతుల మీదుగా అక్షర ప్రవీణా పురస్కారాన్ని అందజేశారు సమాజంలో సాహిత్యానికి ప్రాధాన్యత తగ్గుతున్న కాలంలోని అక్షరాన్ని ఆయుధంగా చేసుకొని సామాజిక చైతన్యం కోసం బొల్లు రామమోహన్ చేస్తున్న కృషి అభినందనీయమని నిర్వాహకులు కొనియాడారు. గతంలోనూ పలు రాష్ట్ర జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్న రామ మోహన్ కు తాజాగా లభించిన ఈ అక్షర ప్రవీణా పురస్కారం ఆయన సాహిత్య ప్రయాణానికి మరింత బలాన్ని చేకూర్చిందని పోరుమామిళ్ల ప్రాంతవాసులు, ఉపాధ్యాయులు పుర ప్రముఖులు భాషాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## రాములోరికి ప్రత్యేక పూజలు

ప్రజభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణ పల్లె రోడ్డు నాగుల కట్ట వద్ద ఉన్న శ్రావణ సూపర్ మార్కెట్ వద్ద సీతా రాముల చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి,రేఖ లు మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముని విగ్రహం ప్రతిష్టించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పానకం పెసర పప్పు ప్రసాదం ఏర్పాటు చేసి భక్తులకు పంచిపెట్టడం జరిగింద న్నారు. ముందు గా మహిళల ఆధ్వర్యంలో సీతారాముల చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తులందరు జైశ్రీరామ్,జైశ్రీరామ్ అంటూ రామ నామ స్మరణ చేశారు. కార్యక్రమంలో బ్యాటరీ ప్రసాద్ సుబ్రహ్మణ్యం సువర్ణ అనూష పద్మావతి శ్రీను కృష్ణవేణి నాగేంద్ర కోలాటం బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా పల్లంశెట్టి పండరి



ప్రజాభూమి పోరుమామిళ్ల :
బిజెపి జిల్లా కార్యదర్శిగా పల్లంశెట్టి పండరి నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగాపల్లంశెట్టి పండరి మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా పార్టీలో మండల స్థాయి జిల్లా స్థాయి బాధ్యతలు నిర్వర్తించిన నాకు నా సేవలను గుర్తించి కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించినటువంటి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు స్టేట్ మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డికి. జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డికి. మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి. పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడుకి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డికి. పోరుమామిళ్ల మండల అధ్యక్షులు నారిసెట్టి నాగేంద్రకి. నాకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ బాధ్యతను జిల్లాలోని రైతాంగానికి రైతుల సమస్యల పరిష్కారానికై నా వంతుగా కృషి చేస్తానని రైతులకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉండి ప్రతి ఒక్క సమస్యను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేటందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

## పాములను ఎవరు చంపొద్దు

### ఎలాంటి పామునైనా పట్టుకుంటా అడవిలో వదిలేస్తా

### స్నేక్ క్యాచర్ సుదర్శన్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల నియోజకవర్గంలో ఎక్కడ అయినా సరే ఏ పాము ఉన్న ఫోన్ చేస్తే వచ్చి పట్టుకుంటా అని స్నేక్ క్యాచర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గం గురజాల గ్రామంలో రైతు రవి తోటలో పెద్ద పాము ఉండడంతో సుదర్శన్ రెడ్డికి ఫోన్ చేయగా ఆయన తోట వద్దకు చేరుకుని పొదలలో ఉన్న పెద్ద కొండచిలువను పట్టుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లో చుట్టుపక్కల ఏ గ్రామంలో అయినా ఇళ్లలో గాని, తోటలలో కానీ, ఇబ్బంది కలిగిస్తుంది అని తెలిస్తే వెంటనే ఈ నెంబర్ కు 9866660195 ఫోన్ చేస్తే వెంటనే అక్కడికి వచ్చి ఎలాంటి పామునైనా ,ఎంత పెద్ద పామునైనా, ఏ రకం పాపునైనా, పట్టుకుంటా నని ఆయన తెలిపారు.ఈ కొండచిలువ 10 అడుగు ల పొడవు 10 కిలోల బరువు ఉందన్నారు. ఎవరైనా కూడా అనవసరంగా ఫోన్ చేయవద్దని కచ్చితంగా పాము ఉంటేనే ఫోన్ చేయాలన్నారు. కొంతమంది పాము ఉందని ఫోన్ చేస్తే అక్కడికి వెళ్తే ఇప్పుడే వెళ్లిపోయిందని చెప్తున్నారని ఆయన అన్నారు. నాకు 100 గొర్లు ఉన్నాయని వాటిని మేపుకుంటూ ఉంటానని అలా ఫోన్ చేస్తే ఇబ్బంది కలుగుతుందన్నారు.సుదర్శన్ రెడ్డికి బూట్లు, బ్లౌజులు ఇచ్చిన పులివెందుల హరి పులివెందుల నియోజకవర్గంలో ఎక్కడ పాములు ఉన్నా కూడా సుదర్శన్ రెడ్డి పడుతున్నాడు అన్న విషయాన్ని తెలుసుకున్న పులివెందుల రైతుబిడ్డ, పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ తరపున సుదర్శన్ రెడ్డికి పాములు పట్టేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు కాళ్లకు బూట్లు, చేతికి బ్లౌజులు అందజేశారు.



## అగ్రిగోల్డ్ భూముల భౌతిక పరిశీలన

- క్షేత్రస్థాయిలో ప్రత్యేక కమిటీ సందర్శన
- విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
అగ్రిగోల్డ్‌కు సంబంధించి ప్రభు త్వం అటాచ్ చేసిన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సేకరించిన వివరాలతో నివేదికను రూ పొందించడం జరుగుతోందని విజ యవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య అన్నారు.ప్రభుత్వ మార్గద ర్శకాలకు అనుగుణంగా గురువా రం విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య.. జిల్లా రిజిస్ట్రార్‌తో పాటు రెవెన్యూ, విజయవాడ నగర పాలక సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ, సీఐడీ, ఈ-ఆక్ష న్స్ తదితర విభాగాల అధికారులతో కూడిన జిల్లాస్థాయి కమిటీ విజయవాడలోని వివిధ ప్రాంతాలను సందర్శించింది. లోటల్ ల్యాండ్ మార్క్, పాయకాపురం, వాంబే కాలనీలోని మూడు సర్వే నంబర్ల లోని భూములను కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో చైతన్య మా ట్లాడుతూ అగ్రిగోల్డ్‌కు సంబంధించి ఏర్పాటైన జిల్లాస్థాయి కమిటీ సభ్యులు తాజాగా మూడు ఆస్తులను భౌతిక పరిశీలన చేయడం జరిగిందని.. ఈ తనిఖీల్లో సేకరించిన ఆస్తుల సమాచారం ఆధారంగా లిటిగేషన్ లేని భూముల వేలం ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా రీసర్వే, ప్రభుత్వ విలువ, మార్కె ట్ విలువ, మ్యుటేషన్ తదితర వివరాలతో నివేదికలు పంపనున్నట్లు ఆర్‌డీవో చైతన్య తెలిపారు. క్షేత్రస్థాయి తనిఖీలో జిల్లా రిజిస్ట్రార్ పీవీవీ దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి:ఎంపీపీ వెంకటరత్నమ్మ



ప్రజాభూమి, లేపాక్షి :
మండల కేంద్రమైన లేపాక్షి వెలుగు కార్యాలయంలో ఎంపీపీ వెంకటరత్నమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు సమావేశపు అజెండాను చదివి వినిపించారు. అనంతరం మండల స్థాయి అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. మండల కో ఆప్షన్ సభ్యులు బషీర్ మృతికి సంతాపం ప్రకటించిన అనంతరం సభ్యులు సమస్యలపై చర్చించారు. గత సమావేశంలో అజెండాలో చేర్చిన సమస్యలను ఇంతవరకు పరిష్కరించలేదని కొందరు సభ్యులు అధికారులను నిలదీశారు. మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి మాట్లాడుతూ, కో ఆప్షన్ సభ్యులు బషీర్ మృతి చెందితే కనీసం అతని మృతికి సంతాప సూచకంగా నిర్వహించాల్సిన మండల సమావేశం నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. ఎంపీపీ వెంకటరత్నమ్మ మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తోందని, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో తాగునీటి సమస్య రాకుండా చూడాలని సూచించారు. గ్రామ సమస్య లను సభ్యులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లీలావతి, ఎంఈఓ నాగరాజు లతోపాటు సర్పంచులు, ఎంపీటీ సీలు ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.






## రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుంది

- బద్వేల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :
గోపవరం మండలంలో గురువారం జరిగిన సర్వసభ సమావేశంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, ఎంపీపీ, ఎంపీడీఓతో కలిసి గోపవరం మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్నారు. రైతులు , వ్యవసాయ సంబంధ విషయాల పైన , బద్వేల్ మార్కెట్ యార్డ్ లో నూతనంగా నిర్మితమైన రైతుబజార్ గురించి స్థానిక ప్రజా ప్రతినిధులతో , అధికారులతో చర్చించడం జరిగింది , రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ,ప్రతి రైతు సేవ కేంద్రంలో కనీస మద్దతు ధర పట్టిక ఏర్పాటు చేయడం జరిగింది అని ప్రతి రైతు పంట నమోదు చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ సిబ్బంది కృషి చేయాలనీ తెలపడం జరిగింది . ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి ఏడవ వార్షికోత్సవ వేడుకలు

### భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కదిరి రోడ్డు లోని డంపింగ్ యార్డ్ వెళ్లే రహదారిలో కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం ఏడవ వార్షికోత్సవ వేడుకలు ఆలయ నిర్వాహకులు షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా స్వామివారికి ఉదయాస్తమాన వేద పండితులచే పంచామృతాభిషేకం, సహస్రనామార్చన తదితర పూజ కైంకర్యాల అనంతరం అభయాంజనేయ స్వామి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అభయాంజనేయ స్వామి ఉత్సవ మూర్తి ఎత్తుకొని ఆలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి నామస్మరణతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు షరీఫ్ మాట్లాడుతూ ఈ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో ప్రత్యేక పూజలు, అన్నదా న కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో



భాగంగా గురువారం ఆలయ ఏడవ వార్షికోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలను భక్తుల కు అందజేశారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి భక్తుల సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయణం పై విద్యార్థులకు పోటీ పరీక్షలు

ప్రజా భూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల పట్టణంలో దేశవ్యాప్తంగా నిర్వహించుతున్నటువంటి రామాయణం పోటీ పరీక్షలలో పోరుమామిళ్ల పట్టణం నుండి శ్రీ వెంకటేశ్వర హైస్కూల్, శ్రీ వెంగమాంబ హైస్కూల్, శ్రీ మహర్షి హైస్కూల్, శ్రీ వైష్ణవి హైస్కూల్, శ్రీ సాయిరాం హైస్కూలు, నుంచి విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనడం జరిగింది అత్యధిక మార్పులు వచ్చినవారికి ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి ఇవ్వడం జరుగుతుంది,బహుమతి ప్రధానం తో పాటు పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మెమెంటో కూడా ప్రధానం చేయడం జరుగుతుంది ఈ రామాయణం పోటీ పరీక్షలకు సహకరించినటువంటి స్కూలు యాజమాన్యం నకు ఉపాధ్యాయులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం ఈ కార్యక్రమం భారతదేశ వ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. విశ్వహిందూ పరిషత్ తరపున కూడా పాల్గొన్న వాళ్ళందరికీ సహకరించిన వారందరికీ విద్యార్థిని విద్యార్థులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు ఫణి రావు గంగన్న ఆధ్వర్యంలో చాటకొండు నాగేంద్రబాబు ఉండేలా శ్రీనివాసరెడ్డి కొండా సుమంత్ రెడ్డి ఓరుగంటి రమేష్ బాబు నూకల రామకృష్ణ గాయక వాడ సుబ్బోజి గాయక వాడ శివాజీ పుల్లారెడ్డిపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి



## దక్షిణపు వీధి గంగానమ్మ జాతర జరిగే ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు నగరం తూర్పు వీధిలోని ప్రసిద్ధ శ్రీ గంగమ్మ తల్లి జాతర ఈ నెల 25, 26 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో, భక్తుల రక్షణ మరియు సౌకర్యార్థం జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, గురువారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులకు సూచనలు చేశారు.జాతర ముగింపు రోజుల్లో భక్తుల రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున, ఎక్కడా తోపు లాటలు జరగకుండా పటిష్టమైన క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అమ్మ వారి ఊరేగింపు సమయం లో నగరంలో సామాన్య ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ విభాగం అధికారులను ఆదేశించారు.జాతర కమిటీ సభ్యులు, రెవెన్యూ, మున్సిపల్ మరియు వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో పోలీస్ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా భక్తుల కోసం అత్యవసర వైద్య శిబిరాలు, తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. జాతర ముసుగు లో అసాంఘిక కార్య కలాపాలు జరగకుండా మఫ్టీలో పోలీసులను రంగంలోకి దించాలని, డ్రోన్ కెమెరాల సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజలకు, కమిటీ సభ్యులకు విజ్ఞప్తి జాతర కమిటీ సభ్యులు, భక్తులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు. నిబంధనలు పాటిస్తూ, క్రమశిక్షణతో అమ్మ వారిని దర్శించుకొని పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, ట్రాఫిక్ పోలీసులు, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్.ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ, ఎస్ సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రథశాంతి కళ్యాణోత్సవాల్లో నారాయణీయం పారాయణం



**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వారి మాఘమాస రథశాంతి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక ఆర్యవైశ్య వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో నారాయణీయంపారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ పారాయణం భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది. మొత్తం 100 దశకాలుగా (1036 శ్లోకాలు) సంస్కృతంలో రచించబడిన నారాయణీయం, 1586 సంవత్సరంలో నారాయణ భట్టతిరి రచించిన మహాభక్తి గ్రంథంగా ప్రసిద్ధి చెందింది. నారాయణీయ శ్లోకాల పారాయణం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్య వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందన్న భక్తుల విశ్వాసం ఉంది. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు చలువాది శైలజ, కార్యదర్శి మానేపల్లి సునీతతో పాటు సభ్యులు యండూరు భవాని, మదుపల్లి జయ, మణి, రేఖ, జూలూరు సీత, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏలూరు నగర డిప్యూటీ మేయర్‌గా కర్రీ శ్రీనివాసరావు ఏకగ్రీవం



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం డిప్యూటీ మేయర్ పదవికి ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ఆశీస్సులతో 12వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ కర్రి శ్రీనివాసరావుకు ఇవ్వడానికి తెలుగుదేశం పార్టీ పరంగా కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నగరపాలక సంస్థ కార్యాలయం మేయర్ చాంబర్లో జరిగిన కార్యక్రమంలో కర్రీ శ్రీనివాసరావును డిప్యూటీ మేయర్ గా నిర్ణయిస్తూ తీసుకున్న నిర్ణయం ప్రకారం త్వరలో ప్రక్రియ పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.భాను ప్రతాప్ ను ఆదేశించినట్లు ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మేయర్ కర్రి శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కర్రీ శ్రీనివాసరావు అభిమానులు,పలువురు కార్పొరేటర్లు,మహిళలు పాల్గొని ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.


## తూర్పు వీధి "ఘటాలకు ప్రత్యేక పూజలు "నిర్వహించిన చింతమనేని దంపతులు



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

తూర్పువీధి గంగానమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా ఏలూరు తూర్పు వీధిలోని జాతర కమిటీ కన్వీనర్ వంకినేని భాను ప్రకాష్ ఇంటి వద్ద తూర్పువీధి శ్రీ గంగానమ్మ, శ్రీ ఆది మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబుల ఘటాలకు జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,సతి సమేతంగా పాల్గొని అమ్మవారి ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ శతాబ్ద కాలం పైగా ఏలూరు ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న ఏలూరు తూర్పువీధి గంగానమ్మ జాతరను అత్యంత వైభవోపేతంగా జాతర కమిటీ వారు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, అమ్మవార్ల కరుణ కటాక్షాలు దెందులూరు నియోజకవర్గ మరియు ఏలూరు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈనెల 25వ తేదీన జరగనున్న మహాకుంభం కార్యక్రమంలో, అదేవిధంగా 26వ తేదీన చిత్ర విచిత్ర వేషధారణలతో భారీ భక్త జన సందోహంతో జరగనున్న కొర్ల బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనడానికి ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాతర కమిటీ కన్వీనర్లు,వాలంటీర్లు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

## జక్కంపూడిని పరామర్శించిన మంత్రి నిమ్మల




**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, పోడూరు మండలం ఇన్చార్జి, సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్ తండ్రి కీ.శే శ్రీ జక్కంపూడి నరసింహారావు ఇటీవల అకాల మరణం కారణంగా పాలకొల్లు అసెంబ్లీ శాసనసభ్యులు, రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు కుమార్ స్వగృహానికి విచ్చేసి ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి నారు.ఆయన పవిత్ర ఆత్మకు స్వర్గలోక ప్రాప్తి కలగాలని, భగవంతుని ప్రార్థించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రిగారితో తోపాటు జీవి, పెచ్చెట్టి బాబు, కడలి గోపాలరావు, గెద్దా వెంకట అప్పారావు, కొల్లి పవన్, గంధం సుబ్బారావు, వాకాడ గణేష్, సత్యనారాయణ, బేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తమ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లపై

## పాదయాత్ర ఎలా చేస్తారో జగన్ సమాధానం చెప్పాలని ఎద్దేవా

### దక్షిణపు వీధి అమ్మవార్ల జాతరలో ఎమ్మెల్యేలు బడేటి చంటి, బొలిశెట్టి శ్రీనివాస్



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

దక్షిణపు వీధి జాతర నందు అమ్మవార్లను దర్శించుకున్న ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొల్లిశెట్టి శ్రీనివాసరావు, ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి చంటి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని స్పష్టం చేశారు.ఇటీవల మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జిల్లా స్థాయి నాయకులతో నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు నాయుడిపై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అనుచితమని మండిపడ్డారు. అభివృద్ధి జరుగుతున్న రాష్ట్రంలో బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన అవసరం ఉందని హితవు పలికారు.

ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ, సంవత్సరం నర తర్వాత పాదయాత్ర చేస్తానని జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లపై పాదయాత్ర ఎలా చేస్తారో ఆయనే ప్రజలకు సమాధానం చెప్పాలని ఎద్దేవా చేశారు.గత ఐదు సంవత్సరాల పాటు ప్రజలను పట్టించుకోకుండా, ప్రజల మధ్యకు రాకుండా ఉండి, ఇప్పుడు మళ్లీ పాదయాత్ర పేరుతో ప్రజల్లోకి రావడం నాటకమని విమర్శించారు. ఈసారి పాదయాత్రలో ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పులపాలు అయిందని, అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని ఆరోపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి మొదలైందని, ప్రజలకు సంక్షేమంతో పాటు పురోగతి కూడా అందుతోందని తెలిపారు.రానున్న ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పనున్నారని, ప్రస్తుతం ఉన్న 11 సీట్లను కూడా కోల్పోయే పరిస్థితి తప్పదని బడేటి చంటి జోస్యం చెప్పారు. ప్రజలు ఇప్పటికే వైసీపీ పాలనను తిరస్కరించారని, ఇక భవిష్యత్తులో ఆ పార్టీకి రాష్ట్రంలో స్థానం ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక పాలకొల్లు నియోజకవర్గంలోని గ్రామాలకు సురక్షిత మంచినీరు

### టిన్నులతో మంచినీటి మోతకు స్వస్తి అవకాశం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం లోని గ్రామాలు అన్నిటికి ఇక నుండి కాలుష్య రహితమైన సురక్షిత మంచినీరు లభించనుంది. దీనికోసం స్థానిక ఎమ్మెల్యే, ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిసింది. దీనిలో భాగంగానే ముందుగా ప్రాథమిక అంచనా వ్యయంగా రూ. 65 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిసింది. జలజీవన్ మిషన్ ల్లో ఈ పథకాన్ని చేర్చి నట్లు తెల్సింది.ఈ నిధులతో పైప్ లైన్ ద్వారా విజ్జేశ్వరం నుంచి నేరుగా వేడంగి సమీప ప్రాంతానికి తరలించి అక్కడ నిర్మించబోయే ఆరు ఓవర్ హెడ్ ట్యాంకులను నింపి అక్కడ నుంచి నియోజకవర్గంలోనికొన్ని గ్రామాలకు, అలాగే ఎలమంచిలి మండలంలోని గ్రామాలకు తరలించే ప్రణాళిక చేసినట్లు తెలిసింది. ఇప్పటికే ఇంజనీరింగ్ నిపుణులు వేడంగి ప్రాంతాన్ని పరిశీలించి నట్లు తెల్సింది.

**టిన్నులతో మంచినీటి మోత బాధ తప్పినట్లే**

దశాబ్దాల తరబడి నియోజకవర్గంలోని దాదాపు 60 గ్రామాలకు ప్రజలు పాలకొల్లు బ్రాడిపేట కులాయి ల నుంచి టిన్నులతో గ్రామాలకు తీసుకెళ్లి తాగునీరు కోసం వినియోగించుకుంటున్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు కృషి ఫలిస్తే ఈ బాధలను తీరిపోతాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నేబిలైజర్లు అందజేత అభినందనీయం

**డా. జె. జగన్మోహన్ రావు**



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత పాలడుగు వెంకట శ్రీనివాసరావు అందించిన సేవలు అభినందనీయమని ఆగిరిపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా. జె. జగన్మోహన్ రావు తెలిపారు. శీతాకాలంలో ఊపిరితిత్తుల సమస్యలతో పీహెచ్సీకి వచ్చే రోగుల సంఖ్య పెరగడంతో నేబిలైజర్ల కొరత కారణంగా పేషెంట్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గమనించిన డా. జగన్మోహన్ రావు, స్థానిక భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పాలడుగు వెంకట శ్రీనివాసరావును సంప్రదించగా, వారు వెంటనే స్పందించి మూడు నేబిలైజర్లను గురువారం ఆరోగ్య కేంద్రానికి అందజేశారు. ఈ సందర్భంగా డా. జగన్మోహన్ రావు మాట్లాడుతూ, శ్రీనివాసరావును స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ హెచ్. వెంకట రమణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆస్కార్, ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గజ వాహనంపై శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం



**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి మాఘమాస రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు గురువారం స్వామివారు గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ ఝామున సుప్రభాత సేవ, స్నానం, విశేష అలంకరణతో పాటు నిత్య పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 10 గంటలకు రజక సంఘం ఆధ్వర్యంలో శాంతి కళ్యాణం జరగగా, మధ్యాహ్నం ఆర్యవైశ్య మహిళలచే నారాయణి పారాయణం 50 దశకాలు భక్తిభావంతో పఠించబడింది. సాయంత్రం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేదాంతం శేషబాబు, గుడిపూడి అనంతకృష్ణ శాంతి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి




**ప్రజా భూమి ప్రతినిధి -కుకునూరు**

బి బి జి రామ్ 2025 కార్పొరేట్ చట్టాన్ని రద్దుచేసి 2005 ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి నాగేంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం నాడు ఉపాధిని దెబ్బ కొట్టే కొత్త చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ గోడ పత్రికలను విడుదల చేసి అనంతరం కుకునూర్ మండల కేంద్రంలో ఇంటికి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు పని హక్కుగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, వి బి జి రాంచి స్కీం పథకం గా మార్చేసింది మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన 2025 ఉపాధి చట్టం భారతదేశ గ్రామీణ పేదలు వ్యవసాయ కార్మికులు నిరుద్యోగి యువత మరియు మహిళలపై కేంద్రం బహిరంగ యుద్ధాన్ని ప్రకటించింది అని అన్నారు 2005 ఉపాధి హామీ చట్టాన్ని ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్నారని ఈ చట్టబద్ధమైన పని హక్కును కేంద్రం లాక్కుంటుందని విమర్శించారు. కేంద్ర నిధులను 90 శాతం నుండి 60 శాతం కత్తిరించి రాష్ట్రాలపై 10 శాతం నుండి 40 శాతం భారం మోపింది మహనీయులు మహాత్మా గాంధీ పేరు తొలగించి నాదూ రామ్ పేరు పెట్టారు ఈ నేపథ్యంలో 2005 గ్రామీణ పేదలకు ఉపాధి హక్కు పరిరక్షణకై నిర్ణయం చేసిన చట్టాన్ని పునరుద్ధరించాలి. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తీరోజుల సురేష్ రమేష్ కిషోర్ వెంకట్రావు వెంకటేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ఏజన్సీ ప్రాంత గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిరంతర కృషి

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

ఏజన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, ఈ క్రమంలో తాను ఎల్లప్పుడూ గిరిజనులకు అండగా ఉంటానని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.గురువారం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన నాయకులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని, గిరిజనులు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశం సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న అనేక సమస్యలను గిరిజన నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రత్యేకంగా గిరిజన గ్రామాల్లో త్రాగునీటి కొరత, సరైన రహదారి సౌకర్యాల లేమి, విద్యా సంస్థల కొరత, వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం, ఉపాధి అవకాశాల లోపం, అటవీ హక్కులు, భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణ పథకాలు వంటి అనేక అంశాలపై




విస్తృతంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ, గిరిజనుల అభివృద్ధికి సంబంధించిన ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.గిరిజనుల సంక్షేమం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజనులు ధైర్యంగా తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ ముఖాముఖి సమావేశంలో గిరిజన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు.

## నేడు కోలంకలో ఉచిత దంతవైద్య శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

శుక్రవారం ఉదయం కోలంక సొసైటి ఆవరణలో ద్రాక్షారామంకు చెందిన భీమేశ్వర డెంటల్ హాస్పిటల్ అధినేత డా క్రాంతి కుమార్ చే మెగా దంత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు తెలియజేశారు. ఈమేరకు ఆయన గురు వారం స్థానిక విలేఖరులకు తెలిపారు. కార్యక్రమంలో దంత సంరక్షణపై అవగాన కల్పించడం తో పాటు ఉచిత దంత పరీక్షలు, అవసరమైన మందులు అందించడమే లక్ష్యంగా శిబిరం నిర్వ హించనున్నట్లు చైర్మన్ వెంకట నరసింహ నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దంత నిపుణులు, వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరంలో ఉచిత దీంతో వైద్య సేవలు అందించనున్నారు. కావున రైతులు పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ ఉచిత మెగా డెంటల్ క్యాంప్ విజయవంతం చేయాలని కోరారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి చేయి కట్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స

- రెండు గంటల పాటు సాగిన ఆపరేషన్.
- డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు.





ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

కొయ్య చక్కను కట్ చేస్తుండగా మిషన్ జంపై ఒక వ్యక్తి చేయి మీద పడి తెగిన సంఘటన కుయ్యేరు గ్రామంలో చోటుచేసుకుంది. దీంతో హుటా హుటీన రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా వెంటనే ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ఎస్ ప్రవీణ్, మరో సర్జన్ కళ్యాణబాబు లు అప్రమత్తమై వెంటనే క్షతగాత్రునికి సుమారు రెండు గంటలపాటు శాస్త్ర సికిత్స చేసి కాపాడ గలిగారు. ఈ మేరకు కాజులూరు మండలం కుయ్యేరు గ్రామానికి చెందినయాళ్ళ సూరిబాబు అనే వ్యక్తి చెక్కను మిషన్ తో కోయు చుండగా అతనికి ఎడమచేతి కి ప్రమాదవశాత్తు బ్లేడ్ కట్ అయి చేయి రక్త నాళాలు తెగిపోయాయి దీంతో చాలావరకూ రక్తం పోయి చూడటానికే గగుర్పాటు కలిగించే దృశ్యం రామచంద్రపురం ఏరియాలో హాస్పిటల్ లో ఆపరేషన్ చేసి మరల అతికించి యథాస్థితికి తీసుకువచ్చారు. దీంతో క్షతగాత్రుడు సూరిబాబు క్షేమంగా ఉన్నట్లు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ఎస్ ప్రవీణ్ సందర్భంగా తెలియజేశారు. ఈసందర్భంగా సూరిబాబు కుటుంబ సభ్యులు చేయికి ఆపరేషన్ చేసిన డాక్టర్లు ప్రవీణ్ ,కళ్యాణ్ బాబులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## టిటిడి ప్రత్యేక సమీక్ష సమావేశం

### సమావేశానికి హాజరైన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధ్యక్షతలో పద్మావతి గెస్ట్ హౌస్‌లో గురువారం నిర్వహించిన మహిళలు, శిశువులు, వృద్ధులు మరియు ప్రత్యేక ప్రతిభావంతుల సంక్షేమం కోసం టిటిడి తీసుకుంటున్న చర్యలపై సమీక్ష సమావేశం జరిగింది. ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ ఈ సమావేశం లో పాల్గొన్నారు. దేవస్థానంలో పనిచేస్తున్న మహిళా సంఘ సభ్యులు మరియు ప్రత్యేక ప్రతిభావంతులైన ఉద్యోగులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో టిటిడి వారు వర్గాలకు కల్పిస్తున్న సౌకర్యాలు,నిర్వహిస్తున్న సంక్షేమ విధానాలు, వైద్య, విద్యా, నివాస సదుపాయాల వివరాలు మహిళా కమిటీ సభ్యులకు వివరించారు. ఈ చర్యలు దేవస్థాన ఉద్యోగుల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేస్తాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ స్పష్టం చేశారు. టిటిడి ఈ వర్గాల సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉందని, ఇలాంటి సమీక్షల ద్వారా మరిన్ని సదుపాయాలను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు.

## కొత్తపేట నియోజకవర్గంలో పలువురిని పరామర్శించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



కొత్తపేట - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఈతకోట, దేవరపల్లి, కొత్తపేట, వాడపాలెం, వానపల్లి గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలను ఆయన పరామర్శించారు. పరామర్శ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటుందని, అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చిర్ల జగ్గిరెడ్డి భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములుగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ప్రజలకు పార్టీ అండగా ఉంటుందన్న సందేశాన్ని ఈ పర్యటన ద్వారా మరింత బలంగా చాటారని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఉప్పలగుప్తం లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేత



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలంలో శుక్రవారం టి.చల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో న్యూ 11 కె.వి పీడర్ వర్క్ జరుగుతుందని మండలం లోని టి.చల్లపల్లి, గోపవరం, సరిపల్లి, ఎస్. యానం, వాసాల తిప్ప, నక్కరామే శ్వరం, గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటలు వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడు తుందని. మరియు ఉప్పలగుప్తం సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ చల్లపల్లి ఫీడర్ లైన్ మరమ్మత్తులు జరుగుతున్నందున. వాడపర్రు, కూనవరం, కిర్తనచెరువు, గ్రామాలకు ఉదయం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే ,రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## తూర్పు కాపులకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ జి. ఓ విడుదల

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం






తూర్పు కాపు కులస్తులు గత ఎనిమిది సంవత్సరాలుగా ఓ బి సి రిజర్వేషన్ కోసం పోరాటం చేయడం జరిగినది. తూర్పు కాపు కులస్తుల విజ్ఞప్తులు విన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్విని స్పందించి తూర్పు కాపు కులస్తులకు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ కల్పించి లివిద్య ఉద్యోగాలలో తూర్పు కాపు నిరుద్యోగులు ఉన్నత స్థాయిలో ఉండాలని ఈడబ్ల్యుఎస్ జీవోను పాస్ చేయడం జరిగినది, నిరుద్యోగులైన తూర్పుకాపు లు మైగ్రేషన్ ద్వారా అంటే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం నుంచి మనం ఈ ప్రాంతాలకు వలస వచ్చినందు వలన అక్కడ నుంచి మైగ్రేషన్ తెచ్చుకున్న తరువాత ఇక్కడ ఎమ్ ఆర్ ఓ కి ఇస్తే ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ తక్షణమే మనకు ఇవ్వడం జరుగుతుంది, కనుక కలెక్టర్లు ఈ జీవోను సంబందిత ఎమ్ ఆర్ ఓ కార్యాలయా లకు సర్కులర్ లు పంపించడం జరిగింది. కావున తూర్పు కాపు కులస్తుల అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరుకుంటున్నాము. ఏలేశ్వరం బాలాజీ చౌక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరోతు గాంధి, జొన్నాడ వీరబాబు, సామంతుల కిషోర్, మామిడి లలిత, కోరాడ కృష్ణ, పాండ్రంకి సత్తిబాబు, సామంతుల గోపి,శంఖిని బాబ్జి, కిలారి రామచంద్ర రావు, గెద్ద రాము, లంక రాజు,సామంతుల సత్యనారాయణ, శిడగం బాలు, పాండ్రంకి రామకృష్ణ పాల్గొన్నారు .

### ఇంటర్మీడియట్ పబ్లిక్ అండ్ ప్రాక్టికల్ పరీక్షలు-2026

## సజావు నిర్వహణకు సమన్వయ సమావేశం

- ఫిబ్రవరి/మార్చి-2026 పరీక్షల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లపై సమీక్ష
- డిఆర్వో టి సీతారామ మూర్తి



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

కలెక్టరేట్‌లోని జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్‌లో బుధవారం ఇంటర్మీడియట్ పబ్లిక్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు--2026 నిర్వహణపై సమన్వయ సమావేశం జరిగింది. జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఫిబ్రవరి/మార్చి-2026లో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీ నుండి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒకే సెషన్‌లో జిల్లాలోని 52 పరీక్షా కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 2026 ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి పదవ తేదీ వరకు రెండో సంవత్సరం విద్యార్థులకు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షలు జిల్లాలోని 82 కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించ నున్నట్లు ఆయన వివరించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా పోలీస్ బందోబస్తు, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, పరీక్ష కేంద్రం వద్ద జిరాక్స్ కేంద్రాల మూసివేత, సీసీ కెమెరాల పర్యవేక్షణ, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య ఏర్పాట్లు, శుద్ధి చేసిన తాగునీటి సదుపాయం, వైద్య సిబ్బంది ద్వారా ప్రథమ చికిత్స, విద్యార్థుల రవాణా కోసం అదనపు బస్సుల నిర్వహణ వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని నిర్ణయించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి సూచించారు. ఫిబ్రవరి/మార్చి-2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 43,897 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఐ శారద తెలిపారు. ఇందులో జనరల్ స్ట్రీమ్‌కు చెందిన 1వ సంవత్సరం 21,738 మంది, 2వ సంవత్సరం 20,481 మంది కలిపి మొత్తం 42,219 మంది, అలాగే వృత్తిపరమైన కోర్సులకు సంబంధించిన 1,682 విద్యార్థుల తో కలిపి మొత్తం అభ్యర్థుల సంఖ్య 43,897 గా ఉన్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ ఇంటర్మీడియట్ అధికారి ఐ. శారద, జిల్లా ఒకేషనల్ విద్యా అధికారి డి వి ఈ ఓ డి. విజయశ్రీ, వైద్య శాఖ నుంచి పి. జాన్సన్ రాజు, పోస్టల్ శాఖ నుంచి వి. కృష్ణ, విద్యాశాఖ నుంచి ఎం. అమల కుమారి, పోలీస్ శాఖ నుంచి పి. విజయ్ కుమార్, రెవెన్యూ శాఖ నుంచి ఎం. సుజాత, డిసిహెచ్ఎండా ఎమ్. రవికుమార్, కొవ్వూరు మున్సిపాలిటీ నుంచి ఎస్. వెంకటేశ్వర్లు, అలాగే ఆర్ ఎంసీ నుంచి కె. సత్యనారాయణ హాజరయ్యారు. శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జనవరి 24వ తేదీన ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ నిలిపి వేసే ప్రాంతాలు...

### వినియోగదారులు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం, అడ్డతీగల మండలం లోని కొన్ని గ్రామాలాలో ఉన్నా విద్యుత్ వినియోగదారులకు జనవరి 24 వ తేది శనివరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏలేశ్వరం విద్యుత్ సబ్స్టేషన్లో లో ఉన్న ఫీడర్లు మీద ఏవి స్విచ్ అరేంజ్ చేయుట ఇంజనీర్ బి వీరభద్రరావు నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోగల నర్సీపట్నం రోడ్డు, రాజమండ్రి కాలనీ, చైతన్ నగర్, కోరి పేట, లింగంపర్తి రోడ్డు ,మార్కెట్ రోడ్, శివాలయం వరకు, దిబ్బలపాలెం, లక్కవరం కాలనీ, కాలేజీ రోడ్ మరియు షిరిడి నగర్ లో కొంత భాగం వరకు మరియు సి. రాయవరం, రమణయ్యపేట, గుంటువానుపాలెం, ఈ ఎల్ పురం, కిమ్మూరు, సరంపేట పాడు, పులిగోగులపాడు జె.అన్నవరం, లింగంపర్తి ,బద్రవరం, కే. తిమ్మాపురం మరియు పేరవరం గ్రామాలా పరిధిలో ఉన్నా ఇంటి వినియోగదారులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు ,పంచాయతీ వాటర్ వర్క్ సర్వీస్?లకు మరియు ఏలేశ్వరం నుండి జడ్డంగి అన్నవరం వెళ్లే దారిలో ఉన్న స్టోన్ క్రషర్లు అన్నింటికీ కూడా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి డిపార్ట్మెంట్ వారికి సహకరించవలసిందిగా కోరుతున్నాము.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఇన్వర్టర్ బహుకరణ



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పేరూరు గ్రామం మేరకవీధికి చెందిన పేరి పార్వతీశ్వర శాస్త్రి కళాశాలకు నలభై వేల రూపాయల విలువ చేసే ఇన్వర్టర్ ను బహుకరించారని ప్రిన్సిపాల్ డా వి. నరసింహస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మంద ఫణికుమార్, అమ్ము మూర్తి, అమ్ము వెంకటేష్‌లు పాల్గొన్నారు. ఇన్వర్టర్ ను బహుకరించిన పేరి పార్వతీశ్వర శాస్త్రిని అభినందిస్తూ ఇంకను సర్హృదయులైన గ్రామస్థులు కళాశాల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. అధ్యాపకులు కరుణశ్రీ, డా బాలస్వామి, డా ఆశిష్ బాబు, పి. శేఖర్, ఎం.త్రిమూర్తులు, సీనియర్ అసిస్టెంట్ మురళీకృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరి పార్వతీశ్వర శాస్త్రి, మంద ఫణికుమార్, అమ్ము మూర్తి, అమ్ము వెంకటేష్ గార్లకు ప్రిన్సిపాల్ నరసింహస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

### గొల్లమండల శామ్యూల్ కుటుంబానికి

## కలెక్టర్ చేతుల మీదుగా చెక్కు అందచేత



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

సఖినేటిపల్లి మండలం సఖి నేటిపల్లికి చెందిన దివంగత గొల్ల మండల శామ్యూల్ గత 29 సంవత్సరాల క్రితం సౌత్ అరేబి యాలోని రియాదలో బిన్ సాల్మన్ ఫ్యాక్టరీలో పనిచేసేవారు 2025 జనవరి 9న బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి రియాజ్ లోని హాస్పటల్లో మూడు నెలల పాటు కోమాలో ఉండి మార్చి 11న చనిపోయారని మార్చి 28న మృతదేహాన్ని భారత రాయబార కార్యాలయం వారు వారి బంధువులకు అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. సామ్యూల్ పనిచేసిన కంపెనీ వారు చట్టపర మరణ పరిహారం, రావాల్సిన బకాయి ముగింపు ప్రయోజన నిధులైన రూ. 13,98,568 ల మొత్తాన్ని భారత రాయబార కార్యాలయ విదేశీ వ్యవహారాల రెవెన్యూ చట్ట ప్రకారం సక్రమంగా ఏప్రిల్ 28న జమ చేయడం జరిగిం దన్నారు. సఖినేటిపల్లి తాసిల్దారు ద్వారా వారి వారసులైన భార్య మార్తమ్మ ఇద్దరు కుమారులు ఒక కుమార్తెను చట్టపరంగా ధ్రువీకరించగా చెక్కును గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కడలి కాశీ విశ్వేశ్వర రావు కే సి ఎం సమన్వయ అధికారి గోళ్ళ రమేష్ సిబ్బంది కే సత్తి బాబు సఫియా దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి ట్రై సైకిల్ అందజేసిన మంత్రి సుభాష్ తండ్రి సత్యం



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

కె గంగవరం మండలం తామరపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలికి మూడు చక్రాల సైకిల్‌ను మంత్రి సుభాష్ తండ్రి సత్యం రామచంద్రపురంలోఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో స్వతంత్రంగా జీవించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించడమే నిజమైన సామాజిక బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు రావాలి అని అన్నారు. మూడు చక్రాల సైకిల్ అందుకోవడం ద్వారా దివ్యాంగురాలు తన రోజువారీ పనులను సులభంగా నిర్వహించగలుగుతుందని, స్వావలంబన దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు, కవల నానాజీ, పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

రైతు సంక్షేమమే ధ్యేయంగా పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా నేడు ఉప్పల గుప్తం మండలం, కూనవరం గ్రామంలో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరంను నిర్వహించారు. పశువులకు అవసర మైన ఉచిత చికిత్స, టీకాలు మరియు మందులను కూనవరం సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారా యణ , దేశంశెట్టి లక్ష్మీ నారాయణ ,మాజీ ప్రెసిడెంట్ పండు వెంకటేశ్వరరావు, నానాజీ మరియు గ్రామపెద్దలు చేతుల మీద పంపిణీని చేయడం జరిగిందని పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అమలాపురం డిప్యూటీ డైరెక్టర్ డా. కర్ణిడి మూర్తి రైతులకు వివరించారు. ఈ శిబిరాన్ని రైతులు మరియు పాడి యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 98 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం సహాయ సంచాలకులు డా. బి. నాగేశ్వరరావు , ఉప్పలగుప్తం ఎమ్.పి.డి.ఓ జి. రామకృష్ణ , డా. ఏ. రమేష్ కుమార్, డా. ఎం నిరోష, డా.ఎమ్. వెంకటరమణ, కూనవరం ఏ.హెచ్. ఏ పి. వెంకటరమణ, పశు వైద్య సిబ్బంది త్రిమూ ర్తులు, వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు

# అహుడ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

**-ఇంఛార్జి జిల్లా కలెక్టర్ , వైస్ చైర్మన్ సి.విష్ణు చరణ్**

**-నగరంలోని అహుడ కార్యాలయంలో అహుడపై అధికారులతో చైర్మన్ టి.సి.వరుణ్ తో కలిసి సమీక్ష నిర్వహించిన ఇంఛార్జి జిల్లా కలెక్టర్ , అహుడ వైస్ చైర్మన్ సి.విష్ణు చరణ్**





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ వైస్ చైర్మన్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. నగరంలోని అహుడ కార్యాలయంలో గురువారం అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా)పై సంబంధిత అధికారులతో అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ తో కలిసి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అహుడ వైస్ చైర్మన్ సి.విష్ణు చరణ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అహుడా గురించి పూర్తి వివరాలను అధికారులు ఇంఛార్జి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఏ విభాగంలో ఎలాంటి పురోగతి ఉంది, ప్లానింగ్, ఎల్ఆర్ఎస్, ఇతర అంశాల గురించి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ అహుడా అభివృద్ధి కోసం అన్ని విభాగాల అధికారులు కష్టపడి పని చేయాలని సూచించారు. అనంతరం అహుడా కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి అర్జీదారుల నుంచి పలు అర్జీలను స్వీకరించారు. అర్జీల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకు ముందు అహుడ కార్యాలయంలోని తన ఛాంబర్ లో అహుడ వైస్ చైర్మన్ గా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అహుడ చైర్మన్, అహుడ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి వైస్ చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అహుడ డీఈ రేవంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, జీపీఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలి -అవగాహన ప్రచారంలో సిఐటియు నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ డిమాండ్ చేశారు. గురువారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని మణే సముద్రం, కగ్గల్లు, చౌళూరు, సంతేబిదనూరు గ్రామాల్లో కూలీలకు పథకం గురించి వివరిస్తూ కూలీలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలు, పేద రైతులు, ఇతర వృత్తిదారులకు పని కల్పించి ఆకలి చావులు నివారణకు, వలసలు తగ్గించడానికి తోడ్పడిన 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేయడం తగదన్నారు. వామపక్ష పార్టీల కృషితో ఈ పథకం వచ్చిందని, ఆ స్థానంలో తెచ్చిన కొత్త చట్టం ఉపాధి హామీ హక్కులను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 71 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతారని, అత్యధిక మంది కూలీలు పేద రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా 18.63 దళితులు, 17.32 గిరిజనులు, 36% మంది అట్టడుగు వర్గాల పేదలు. మిగిలిన వారు వెనుకబడిన కులాలవారు మైనార్టీలు. అగ్రకులాలకు చెందిన పేదలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ఒత్తిడితో ఈ కొత్త చట్టం తీసుకురావడం జరిగిందని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి మన దేశంలోని కార్పొరేట్ వర్గాలు చౌక శ్రమ కోసం, వేతనాలు తగ్గింపు కోసం లేబర్ కోడ్స్ తెచ్చారని, ఆ కోవలోనే అదనపు కార్మికుల కోసం గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు పెంచాలంటే ఈ ఉపాధి హామీ చట్టం మార్చాలని ఒత్తిడి చేశారని తెలిపారు. ఎక్కువ మంది కార్మికులు ఉంటే తక్కువ వేతనాలతో పని చేయించుకొని ఆర్థిక లాభం పొందవచ్చు అన్నది కార్పొరేట్ల దూరాలోచనగా పేర్కొన్నారు. భూస్వామ్య వర్గం, పెత్తందారులు ఈ పథకాన్ని రద్దు చేయాలని ఎప్పటినుండో పదేపదే డిమాండ్ చేస్తూ వచ్చారని, కార్పోరేట్ల ఒత్తిడికి లొంగి కొత్త చట్టం మోడీ ప్రభుత్వం తెచ్చిందని, కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన మొదలు ఈ పథకాన్ని దండగ మారిన పథకం అని పదేపదే విమర్శిస్తూ నిధులు తగ్గిస్తూ వచ్చారని ఆరోపించారు. 2021లో ఈ పథకానికి లక్ష 11 వేల కోట్లు కేటాయించగా 2024 - 25 లో కేవలం 86 వేల కోట్ల మాత్రమే కేటాయించారని, ఈ పథకానికి బడ్జెట్లో కనీసం రెండున్నర లక్షల కోట్లు రూపాయలు కేటాయించాలని, 100 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని, రోజూ కూలి 600 ఇవ్వాలని వామపక్ష పార్టీలు రైతు, వ్యవసాయల కార్మిక సంఘాలు పోరాడిన మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పేదలకు ఉపయోగపడే ఈ పథకానికి నిధులు కేటాయించలేదని, అయితే కార్పొరేట్లకు, బడా పెట్టబడుదారులకు మాత్రం లక్షల కోట్ల రూపాయలు సబ్సిడీ రూపంలో అప్పగిస్తున్నారని, మొండి బాకీల పేరుతో దాదాపు 12 లక్షల కోట్ల రూపాయలు బడా బాబులు అప్పులు రద్దు చేశారని ఆరోపించారు. 3 లక్షల కోట్ల పన్నులు రద్దు చేశారని, వేల కోట్లు రాయతీలు ఇచ్చారని, తక్కువ ధరలకు భూమి, నీరు, విద్యుత్తు, ఖనిజాలు కట్టబడుతున్నారని దుయ్యబట్టారు. రైతుల వద్ద లాక్కున్న భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, పేదలకు మాత్రం భూ పంపకం ఆటకించింది ఈ విధంగా కార్పొరేట్ల పెట్టుబడిదారుల సేవలో మోడీ ప్రభుత్వం తరిస్తోందన్నారు. పేదలకు, వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందని వాపోయారు. రాష్ట్రాలపై భారం, పథకం అమలకు మంగళం, జి రాంజీ. వికసిక్ భారత్ గ్యారెంటీ రోజ్ గార్ అజీవిక మిషన్ గ్రామీణ పేరుతో కొత్త చట్టాన్ని తెచ్చిందని, 2005 గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే రాష్ట్రాలు 10% భరించేవని, అయితే ఈ కొత్త చట్టంలో 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్రాలు భరించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే అప్పుల్లో ఉన్న రాష్ట ప్రభుత్వాలు ఈ పథకానికి నిధులు కేటాయించే పరిస్థితుల్లో ఉండమన్నారు. అలాగే రాష్ట్రాలు ఖర్చు పెట్టాకే కేంద్రం నిధులు ఇస్తుందని, ఈ విధంగా ఈ పథకాన్ని క్రమేపి ఎత్తివేసే దురుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తెచ్చిందని విమర్శించారు. జి.రాంజీ పథకాన్ని రద్దు చేసి పాత పథకాన్ని అమలు చేయాలని సిఐటియుగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

# రబీ సాగుకు ఇబ్బందులు లేకుండా పీఏబీఆర్ కుడికాలువ ద్వారా చెరువులకు పూర్తి స్థాయిలో నీటి విడుదల

**• ధర్మవరం నియోజకవర్గంలోని అన్ని చెరువుల నింపుదలే లక్ష్యం -- అధికారులు**

**• చెరువుల నింపుదలపై పూర్తి స్థాయిలో కృషి చేస్తాం -- నీటిపారుదల అధికారులు**

ప్రజాభూమి, ధర్మవరం

సాగు నీటి దృష్ట్యా ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి విడుదలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర వైద్య ఉ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, కనగానపల్లి, కూడేరు మండలాల్లోని మొత్తం 42 చెరువులకు నీరు అందించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగా చివరి చెరువుకు ముందుగా నీరు చేరేలా, మొదటి చెరువులకు అనంతరం విడుదల చేయాలన్న స్పష్టమైన సూచనలు చేశారు. పీఏబీఆర్ వద్ద నుంచి సుమారు 114 కిలోమీటర్ల మేర నీరు ప్రవహిస్తే తప్ప చివరి చెరువుకు చేరదన్న వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని, నీటి విడుదలను జాగ్రత్తగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. కాలువకు ఎక్కడా గండ్లు వేయకుండా హెచ్చరికలు జారీ చేయాలని, అలాగే నీటి చౌర్యం జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. పీఏబీఆర్ కుడికాలువ వెంట పోలీసుల ద్వారా గస్తీ నిర్వహించడంతో పాటు, కాలువ నిర్వహణను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లోని చెరువులను ముందుగానే నింపడం ప్రథమ ధ్యేయంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ అంశాలపై అనంతపురం జిల్లా కలెక్టర్, అనంతపురం జిల్లా ఎస్పీ, ఎస్ఈ హెచ్చెల్సీ, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి గారు విస్తృతంగా చర్చించారు. నీటి వనరుల అందుబాటు, పంపిణీ విధానం, కాలువ నిర్వహణ, భద్రత వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నీటిపారుదల అధికారులు పీఏబీఆర్ కుడికాలువ వెంట పరిశీలనలు చేపట్టి పీఏబీఆర్ డ్యాం వరకు క్షేత్రస్థాయిలో పర్యటన నిర్వహించారు. ఈ పరిశీలనలో ఎస్ఈ హెచ్చెల్సీ సుధాకర్, ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రాధాకృష్ణ, ఏ.ఈ శివ శంకర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న అన్ని చెరువులను నింపే దిశగా పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం రైతుల సాగునీటి అవసరాలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, ప్రతి పంట సాగు విజయవంతం అయ్యేలా అన్ని చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు, డీ.చెర్లోపల్లి నారాయణస్వామి, వెంకటేష్ చౌదరి, వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పశు రవాణాపై ఉక్కుపాదం

**-నలుగురు అరెస్ట్ -- 23 పశువులు గోశాలకు తరలింపు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హైదరాబాద్ నుండి హిందూపురం కబేళాలకు అక్రమంగా పశువులను తరలించి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారుల ఆటకు హిందూపురం టూ టౌన్ పోలీసులు కట్టడి చేశారు. ఈ ఘటనలో పశువులను తరలిస్తున్న ముగ్గురు వ్యాపారులతో పాటు కంటైనర్ డ్రైవర్ను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం తెల్లవారు జామున హైదరాబాద్ నుండి హిందూపురానికి కంటైనర్లో 23 పశువులను తరలిస్తున్నట్లు టూ టౌన్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. సమాచారం మేరకు రహమత్పురం సర్కిల్ వద్ద కాపు కాసిన పోలీసులు కంటైనర్ను పట్టుకున్నారు. కంటైనర్ను సీజ్ చేసి అందులో ఉన్న 23 పశువులను సురక్షితంగా గోశాలకు తరలించారు. అక్రమ పశు రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని టూ టౌన్ సీఐ కరీమ్ హెచ్చరించారు.

## పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణి




ప్రజా భూమి, లేపాక్షి :

మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య మండల శాఖ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి కేశవ ప్రసాద్, ఇన్చార్జి హెచ్ఎం హరికృష్ణ లు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా, చదువుకునేందుకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు క్షీర లింగేశ్వర్, రమణ కుమార్, సురేష్ బాబు, ఆంజనేయులు, ఓబులేశ్వర్రావు, అశ్వర్థ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలి -ఎన్.ఎం.యు.ఏ. రిలే నిరాహార దీక్షలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆర్టీసీలో ఉద్యోగుల అక్రమ సస్పెన్షన్లను వెంటనే ఎత్తివేయాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కడప, తిరుపతి రీజియన్ రీజనల్ మేనేజర్స్ అక్రమ సస్పెన్షన్లకు నిరసనగా గురువారం కడప జోన్ వ్యాప్తంగా జరుగుతున్న నిరాహార దీక్షల కు మద్దతుగా ఆ యూనియన్ నాయకులు గ్యారేజ్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ నాయకులు మాట్లాడుతూ, అక్రమ సస్పెన్షన్లు వెంటనే ఎత్తివేయాలని, జోనల్ వ్యాప్తంగామేనేజింగ్ డైరెక్టర్ 1/19 సర్క్యులర్ అమలు చేయాలని, సిక్ లీవ్ లకు జీతాలు ఇవ్వాలని, అక్రమ పనిష్మెంట్లను ఎత్తివేయాలని, కొత్త సర్వీసులు పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో రాష్ట్ర కమిటీ ఏ పిలుపు ఇచ్చినా అందుకు కట్టుబడి ఉంటామని, అవసరమైతే బస్సులు ఆపడానికి కూడా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కండక్టర్లు శివకుమార్, వికాస్, రాజు, డ్రైవర్ డ్రైవర్ నగేష్, అసిస్టెంట్ మెకానిక్ అనిల్, రీజినల్ కార్యనిర్వహణ అధ్యక్షులు రాజారెడ్డి , డిపో కార్యదర్శి వెంకటేష్, డిపో అధ్యక్షులు రంగనాథ్, డిపో కార్యనిర్వహణ అధ్యక్షులు కిరణ్ కుమార్, డిపో చైర్మన్ బాబా ఫక్రుద్దీన్, రీజినల్ కమిటీ మెంబర్ విజయలక్ష్మి , ఎస్పీఎం. భాష , గ్యారేజ్ రీజినల్ కమిటీ మెంబర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గూటిబైలులో ప్రజా దర్బార్



ప్రజాభూమి ఎన్ పి కుంట

గూటిబైలులో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు తహసిల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మమ్మ మర్రిమాను వద్ద నేడు మండల స్థాయి అధికారులు ప్రజలు నాయకులతో ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు తెలిపారు కావున మండల ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలని తెలిపారు ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు అందరూ హాజరవుతారు కాబట్టి తమ సమస్యలను తెలిపినట్లైతే పరిష్కార మార్గం చూపుతామని తెలిపారు

## గొట్లూరు శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుపై చిలకం మధుసూదన్ రెడ్డి వినతి

**గొట్లూరులో శ్రీకృష్ణదేవరాయ విగ్రహ ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ఉంటుంది.. చిలకం**



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో నిర్మించనున్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి కొందరు అడ్డుకుంటున్నారని గొట్లూరు బలిజ సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విషయమై గ్రామస్తులు గురువారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలోనే శ్రీకృష్ణదేవరాయ విగ్రహ ఏర్పాటుకు తన సంపూర్ణ మద్దతుతో పాటు సహాయ, సహకారాలు అందించానని భవిష్యత్తులో కూడా అదే విధంగా పూర్తి మద్దతు ఉంటుందన్నారు. శ్రీ కృష్ణదేవరాయులు మహోన్నత వ్యక్తని భారతదేశ చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన అటువంటి మహానుభావుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తప్పనిసరని ఆయన సేవలు, త్యాగాలు, పాలన విధానం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలి కోరారు. కొందరు గ్రామస్తులు అడ్డుపడుతున్నా కూడా ఈ అంశాన్ని సానుకూలంగా పరిష్కరించేందుకు జనసేన పార్టీ ప్రతినిధులను గ్రామానికి పంపించి వారితో చర్చలు జరిపిస్తామని తెలిపారు. అవసరమైతే తానే స్వయంగా గ్రామానికి వచ్చి గ్రామ పెద్దలతో మాట్లాడి అందరి సహకారంతో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయమై సంబంధిత అధికారులతో కూడా మాట్లాడి పరిష్కారం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

## మోడల్ కాలనీలో అభివృద్ధి పనులను భూమిపూజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు మోడల్ కాలనీ లో నూతన రహదారి, కాలువకు గురువారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 15వ ఆర్థిక సంఘం నిధులలో భాగంగా రూ. 9 లక్షలతో నూతన రహదారి, కాలువలకు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో రహదారి, కాలువలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇక ముందు వాహనదారులకు, పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. త్వరలోనే హిందూపురం అభివృద్ధి దిశగా వెళ్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజలి రెడ్డి, రహమత్ బీ, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, వార్డు ఇంచార్జి అరుణమ్మ, టీడీపీ నాయకులు అంజాద్, మురళి దేశాయ్, లోకేష్, మజీద్ ఖాన్, రామాంజనేయులు, ఆకుల నాగేష్, దస్తగిరి, ఆయూబ్ ఖాన్, గంగాధర్, చెల్లప్ప, గంగ మరత్నమ్మ, బీజేపీ నాయకులు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సానుకూల అవగాహన, సీసీ టీవీ ల ఏర్పాటు, మహిళల నేరాలపై కలెక్టర్లతో సమీక్ష: సి ఎస్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం మధ్యాహ్నం ప్రజా సానుకూల అవగాహన, సీసీ టీవీ ల ఏర్పాటు, మహిళలపై నేరాలు, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత స్పెషల్ సీస్ లు, కార్యదర్శులు తదితర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ సి. విష్ణు చరణ్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి ఖుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడి రామసుబ్బయ్య, జిల్లా ప్రొహిబిషన్ అధికారి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి అనుబంధ కమిటీల అధ్యక్షుల నియామకం



ప్రజా భూమి, లేపాక్షి

లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీల అధ్యక్షులు నియామకాన్ని అధిష్టానం ప్రకటించింది. మండల తెలుగు యువత అధ్యక్షులుగా లేపాక్షి కి చెందిన నరసింహమూర్తిని ఎంపిక చేసింది. మండల తెలుగు మహిళా అధ్యక్షురాలుగా నాగేపల్లికి చెందిన నాగమణి ఎంపికైంది. బీసీ సెల్ అధ్యక్షులుగా కంచి సముద్రం గ్రామానికి చెందిన మంజునాథ ఎంపికయ్యారు. ఎస్సీ సెల్ అధ్యక్షులుగా లేపాక్షి కి చెందిన నరసింహమూర్తి పేరును ప్రకటించారు. ఎస్టీ సెల్ అధ్యక్షులుగా గౌరీ గాని పల్లి గ్రామానికి చెందిన హనుమంతప్ప ఎంపికయ్యారు. మైనారిటీ సెల్ అధ్యక్షులుగా లేపాక్షి కి చెందిన నిజాముద్దీన్ ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# దీని ఇస్తిమా కు ముస్లిం మైనార్టీ ప్రజలందరూ తరలి రావాలి

### 1.25 కోట్లు విడుదల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్

ప్రజాభూమి, పులివెందుల



కడప నగరంలో జనవరి 23, 24, 25 తేదీలలో జరగనున్న దీని ఇస్తిమా కు రెండు తెలుగు రాష్ట్రాల ముస్లిం మైనార్టీ ప్రజలందరూ తరలి రావాలని హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని ఇస్తిమా కార్యక్రమం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1.25 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డి ఫరూక్ లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అతిపెద్ద ఇస్తిమా విజయ వంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వ తరపున అవస రమైన అన్ని సహాయ సహకారాలు అందించేందు కు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో భాగంగా ఇస్తిమాకు రూ కోటి 25 లక్షలు నేరుగా జిల్లా కలెక్టర్ కు చేరేలా నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. దేశం నలుమూలల నుండి కడపకు రానున్న ముస్లిం సోదరులకు కూటమి ప్రభుత్వం ప్రత్యక్ష, పర్యవేక్షణలో భద్రత,రవాణా త్రాగునీరు, వైద్యం,వసతి, పారిశుద్ధ్యం వంటి అన్ని అంశాల్లో అత్యుత్తమ ప్రమాణాలతో సౌకర్యాలు అందించే దుకు అవసరమైన ఏర్పాట్లకు ఈ నిధులు ఉపయో గించనున్నారని ఆయన తెలిపారు.కార్యక్రమాని కి విచ్చేసేవారికి ఎటువంటి అసౌకర్యాలు మరియు కొరత లేకుండా రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.నారా చంద్రబాబు నాయుడు మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని వారు తెలియజేశారు.

# షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రారంభమైన మాఘమాస పూజలు

### ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు - భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించండి

### - ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య

ప్రజాభూమి, పులివెందుల

పులివెందులలో పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో మాఘ మాసాన్ని పురస్కరించుకొని గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్ర మాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు.ఈ సంద ర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందు లో భాగంగా మాఘ మాసంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

**ఆలయ అభివృద్ధికి సహకరించండి :** ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఉపాధి గ్రామీణ పథకం ను యధావిధిగా అమలు చేయాలని ఆర్డీవో కు వినతి పత్రం

### - పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ పథకం యధావిధిగా అమలు చేయాలని,వికసిత్ భారత్ రాంజీ కి మార్చవద్దని ఆర్డీఓ కార్యాలయం నందు పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ,పులివెందుల పట్ట ణ అధ్యక్షులు బోనాల కాదర్ వల్లి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు విజయ,నగర ఉపాధ్యక్షులు చంద్రబాబు ,బీసీ సెల్ అద్యక్షులు నాగరాజు,నాయకులు సాయి, శ్యామ్, వినయ్ తదితరులతో కలిసి గురువారం నిరసన కార్యక్రమము చేపట్టి, ఆర్డిఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిం ది .పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి మాట్లాడుతు ఎంజిఎన్ఆర్ఇజిఎ అనే పథకాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 2,2006 న ఉమ్మడి అనంతపు రం జిల్లాలో సింగనమల నియో జకవర్గంలోని బండ్లపల్లిలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ,మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ,సోనియా గాంధీ ప్రారంబించారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం విబి రాంజీ పేరుతో ఈ పథకాన్ని తీసుకు రావడం జరుగుతోందని , పూర్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా కూలీలకు ఉద్యోగ హొదాను కల్పించారు. డైరెక్టుగా ధనం వారి బ్యాంక్ ఖాతాలలో పడుతుం ది. దీని సంబందించిన నిదులు 90 కేంద్రప్రభు త్వం, 10 రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది, ధీని ద్వారా ఏ ఒక్క కార్మికుడు ఖాళీ కడుపుతో ఉండడు, అధే విధముగా సన్న, చిన్న కాల్వలు శుభ్రపరచడం, ఇంకుడు గుంతలలో నీరు నిల్వచేయడం వల్లన వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది. కానీ విబిరాంజీ పథకం అమలు అయితే 60 కేంద్రం, 40 రాష్ట్రం నిధులు ఇస్తారు. ఇప్పుడున్న రాష్ట్ర పరిస్థితుల్లో 40 ఇవ్వడం అంత సులువు కాదు, ధీని వల్లన కూలీలకు , కర్షకుల కు తీవ్ర అన్యాయం జరుగుతుంది. కావున మీరు మా విజ్ఞప్తిని గవర్నర్, రాష్ట్రపతి, సి.యం ల దృష్టికి తీసుకువెళ్ళి యధావిధిగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అమలు చేయాలని ఆర్డిఓ ని కోరినట్లు తెలిపారు.



# అనాధ వృద్ధులకు అన్నదానం ఏర్పాటు

### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షుడు కేపి.వి.రమణ

### - ఘనంగా జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె





స్థానిక పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షుడు కెపి. వెంకట రమణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ జన్మదిన సందర్భంగా అనాధవృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గురువారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం దాసరి రవిశంకర్ కార్యాలయంలో ఘనంగా కేక్ కట్ చేసి చేయడం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేపి.వెంకట రమణ మాట్లాడుతూ డా.దాసరి రవిశంకర్ జన్మదినం సందర్భంగా అనాధవృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశామని, ఆయన ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని, ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై దృష్టి సారించి, తక్షణమే పరిష్కరించేందుకు ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు. జనసేన పార్టీ బలోపేతానికి తనదైన శైలిలో ముందుకెళ్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనసేన పార్టీ మండల యువ నాయకులు గోసల ఆంజనేయులు, తిరుమలశెట్టి నాగమల్లికార్జున, కెపి.హరి, శివశంకర్, లక్ష్మీనారాయణ, గంగులయ్య, రఘునాథ్ రెడ్డి, శ్రీరాములు, చెన్న కృష్ణారెడ్డి, రమణ, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోటిక్ సెంటర్ ప్రారంభించిన లక్కిరెడ్డిపల్లి ఎస్సై

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

గురువారం లక్కిరెడ్డిపల్లి ఎక్సేంజ్ కార్యాలయం దగ్గర బోటిక్స్ సెంటర్ ను లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శోభ ప్రారంభించారు ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శోభ మాట్లాడుతుంది ప్రతి మహిళ కూడా తనకు నచ్చిన రంగం ఎంచుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కాంటాక్ట్ రాజు కావలి ఆంజనేయులు విశ్వం తదితరులు పాల్గొన్నారు



# సతీష్ రెడ్డి ని అమర్యాదగా మాట్లాడితే సహించేది లేదు

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్లూరు సుదర్శన్

ప్రజాభూమి,పులివెందుల



సజ్జ అజయ్ అనే వ్యక్తి కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఉందన్న అహంభావంతో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డిని ఏక వచనంతో మాట్లాడడం పద్ధతి కాదని జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్లూరు.సుదర్శన్ అన్నారు. గురువారం అయిన విలేకరులతో మాట్లాడుతూ సతీష్ రెడ్డిని అమర్యా దగా, విచక్షణ లేకుండా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు.మీ వ్యవహార శైలి మాత్రం వీధి రౌడీలా ఉందన్నారు.అధికారం ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్లు అమర్యాదగా మాట్లాడి వ్యక్తిత్వాహన నానికి పాల్పడితే ఆ అధికారం పోయినప్పుడు రోడ్ల మీద పడి ఏడవాలి.అజయ్ గుర్తుపెట్టుకో అని గుర్తు చేశారు. పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలి అధికారంలో ఉన్నాంకదా అని సంస్కారం లేకుండా మీరు మాట్లాడే మాటలు యధారాజ తథా ప్రజా అనే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎలా మాట్లాడుతున్నారో రాష్ట్ర ప్రజా నీకం ప్రతి ఒక్కరు గమనిస్తూనే ఉన్నారు అన్నారు.మీ నాయకుడు మాట్లాడే విధానమేంటో, మీ పార్టీ క్రమశిక్షణ ఏంటో ,మీ పార్టీ విధి విధానాలు ఏంటో,మీరు మాట్లాడే భాషను బట్టి అర్థమవుతుం ది అన్నారు. మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను అగౌరవంగా మాట్లాడితే సహించేది లేదు అన్నారు.

# మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం

ప్రజాభూమి, సిద్దవటం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ఆదేశాలమేరకు శుక్రవారం సిద్దవటం మండలం భాకరాపేటలోని రాజంపేట పార్లమెంట్ టిడిపి మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య ఆధ్వర్యంలో లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు 9;00 గంటలకు ఘనంగా నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ యువ నాయకుడు లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా భాకరాపేటలో జరగబోయే లోకేష్ బాబు జన్మదిన వేడుకలలో ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకుడు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడితం రామ్మోహన్ నాయుడు, అవ్వారు రవిశంకర్, పుత్తా శివానంద, గూండ్ల నాగేంద్ర, పుత్తా సుధీర్, సామల చెంగయ్య, పలువురు ఎన్.డి.ఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం తనిఖీ చేపట్టిన హెడ్మాస్టర్

ప్రజాభూమి, సిద్దవటం,



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థి కడుపునిండా భోజనం తినేందుకు ప్రభుత్వ, ఎడిటెడ్ రంగ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి నాణ్యమైన సన్న బియ్యంతో విద్యార్థిని, విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. అందులో భాగంగా సిద్ధవటం మండలం, ఏపీఎస్పీ పోలీస్ పటాలయం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గురువారం హెడ్మాస్టర్ పోతులూరయ్య మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత లోపం ఉంటే చర్యలు తప్పవని తెలిపారు ప్రతి విద్యార్థి భోజనం రుచికరంగా ఉందంటూ విద్యార్థులు తెలుపుతున్నారని 195 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు వంట ఏజెన్సీ వారు ఏమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు సమయపాలన దిశగా పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిద్దవటం మండలంలో మరో పురాతన తెలుగు శాసనం గుర్తింపు

ప్రజాభూమి, సిద్దవటం



కడప జిల్లా సిద్ధవటం మండలంలోని టక్కోలి గ్రామానికి తూర్పు దిశగా ఉన్న శివాలయంలో మరో పురాతన తెలుగు శాసనాన్ని గుర్తించినట్లు "దక్షిణ భారత పర్యాటక సంస్థ" జిల్లా అధ్యక్షుడు జ్యోతి జార్జి, కార్యదర్శి మురికి నాటి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పెన్నానది ఒడ్డున ఉన్న మాచుపల్లి, ఖాదర్ బంగ్లా బ్రిడ్జికి సంబంధించిన పునాది శిలాఫలకాన్ని సందర్శించిన అనంతరం మాచుపల్లిలోని శ్రీ రేణుకా ఎల్లమాంబ దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఇందులో బాగంగా టక్కోలి గ్రామానికి చెందిన పురాతన శివాలయాన్ని సందర్శించగా అక్కడ ప్రాచీన తెలుగు శాసనాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి పురాతన కాలం నాటి ఆలయాల పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సిద్దవటం ప్రాంతంలో పూర్వం శైవ మతం వర్ధిల్లినట్లు చెప్పారు. టక్కోలి శివాలయ శాసనంలోని సారాంశం కోసం మైసూర్ లోని ప్రాచీన శాసనాల పరిశీలనా సంచాలకులు (డైరెక్టర్ ) ఆచార్య మునిరత్నం రెడ్డికి కూడా పంపడం జరిగిందని చెప్పారు.

# రెడ్లకు పథకాలు కట్ చేస్తా అనే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



నెల్లూరు జిల్లా మలి వపాడు మండలం పొంగారులో జరిగిన బహిరంగ సభలో మంత్రి ఆనం రామనా రాయణరెడ్డి రెడ్ల కు పథకాలు అందకుండా కట్ చేస్తా అని చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచిత మైనవి, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనవి అని, ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని బెదిరించే ధోరణిగా ఉన్నాయని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తీవ్రంగా ఖండిస్తోంది అని సందర్భంగా ఆర్ సిడి ఎస్ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ వ్యక్తి దయతో ఇచ్చేవి కావని, అవి ప్రజల హక్కులు అని స్పష్టం చేశారు. ఓటు ఎవరికీ వేయాలన్నది ప్రతి పౌరుడికి రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, ఓట్లు వేయలేదని చెప్పి పథకాలు కట్ చేస్తా అని బహిరంగంగా బెదిరించడం ప్రజలపై అధికార దుర్వినియోగం చేయడమే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రత్యక్ష దాడి చేసినట్లని తీవ్రంగా మండిపడ్డారు. మంత్రి వ్యాఖ్యలు రాష్ట్రంలో వర్గాల మధ్య అనవసర ఉద్రిక్తతలు పెంచే ప్రమాదం ఉందని ఆర్ సిడి ఎస్ ఆందోళన వ్యక్తం చేస్తోందన్నారు. సంక్షేమ పథకాలు ఏ వర్గానికైనా శిక్షలా నిలిపివేయడం అనేది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ఇటువంటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకుని మంత్రి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆర్ సిడి ఎస్ డిమాండ్ చేస్తోందన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టే ఈ తరహా వ్యాఖ్యలను ప్రభుత్వం కూడా ఖండించా లని, ఏ వర్గానికైనా పథకాలు నిలిపివేసే ప్రయత్నం జరిగితే రెడ్డి సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యం లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ సిడి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లెక్కల మణికంఠ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు సంఘం తరపున తగిన కార్యాచరణ చేపడతామని స్పష్టం చేశారు. ప్రజల గౌరవం, సమానత్వం, రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు ఆర్ సిడి ఎస్ ఎప్పుడూ ముందుంటుందని, ప్రజలను బెదిరించే రాజకీయ ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సంఘం స్పష్టం చేశారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
శుక్రవారం 23 జనవరి 2025

# టిఎంఆర్ అధినేత మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన

## ఎస్పీ ఆదేశాలతో డి.ఎస్.పి పర్యవేక్షణలో ఎస్సై నాగరాజు విద్యార్థులకు చట్టాలపై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



చిట్టమూరు మండల కేంద్రమైన కొత్తగుంట టిఎమ?ర్ కాలేజ్ విద్యార్థులకు ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్.పి పర్యవేక్షణలో చిట్టమూరు మండలం స్థానిక ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం టిఎంఆర్ కాలేజీ ఆవరణంలో మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ. పిల్లలు బాగా చదువుకొని మంచి ఉన్న స్థానానికి చేరుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశయాలను ఆశలను పెట్టుకుని కాలేజీలకు స్కూళ్లకు పంపుతారని ఆ నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా మంచి ఉద్యోగాలు సాధించి వాళ్ళ నమ్మకాన్ని నిజం చేయాలని అలానే పిల్లలకు క్రమశిక్షణ అన్నది చాలా విలువైనదని అలాంటి విలువైన క్రమశిక్షణని మనం వృధా చేయకూడదని ఆలా చేస్తే చదువుకున్న దానికి అర్థం లేదు అని పెద్ద చిన్న గురువు దైవాన్ని అనుసరించి ముందుకు సాగాలని అన్నారు. పిల్లలకు చందువు, వల్ల వచ్చే ఉపయోగాలు,సెల్ ఫోన్ల వలన వచ్చే నష్టాలు, మద్యం సేవిస్తే వచ్చే సమస్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చెర్యలు పై అవగాహనా,విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాలు, హెల్మెట్ వాడకపోవడం వల్ల కలిగే నష్టాలు మరి ముఖ్యంగా ఆడపిల్లలకు రక్షణ పై అవగాహన ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి పూర్తిగా వివరించారు.వారికి భరోసాగా ప్రభుత్వం నియమించిన టోల్ ఫ్రీ నెంబర్లు 112 లేదా1091 నంబర్ కి రక్షణ కోసం అత్యవసర పరిస్థితుల్లో డయల్ చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నాగరాజు ఆయన సిబ్బందులు, టిఎంఆర్ కన్సాండెంట్ తమ్మినేని మనోహర్ రెడ్డి, ప్రిన్సిపల్ రాహంతుల్లా, ఆశ శ్రీనివాసులు,పాల్గొన్నారు.

# చెన్నూరు సిట్రస్ ఫ్యాక్టరీ క్రాస్ రోడ్డు దాటాలంటే టెన్షన్ టెన్షన్

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు రూరల్



నెల్లూరు జిల్లా గూడూరు అర్బన్ పరిధిలోని చెన్నూరు సిట్రస్ ఫ్యాక్టరీ క్రాస్ రోడ్డు నుండి చెన్నూరులోకి వాహనాలు పోవాలన్నా, రావాలన్నా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయపడుతున్నారు. ఆ కూడలి వద్ద వున్న జ్యూస్ వాహనం, టెంకాయలు అంగడి ఉండడం వల్ల వెంకటగిరి, రాపూరు, సైదాపురం, పొదలకూరు ప్రాంతాల నుండి రాకపోకలు చేస్తున్న వాహన దారులు అక్కడ వారి వాహనాలు ఆపడం వల్ల ట్రాఫిక్ ఏర్పడుతుంది. దీని వలన చెన్నూరు పై గ్రామాల నుండి గూడూరు వైపు వచ్చే వాహనాలు చెన్నూరు లోపల నుండి వాహనదారులకు కనబడక పోవడం వల్ల రోడ్డు దాటాలంటే ఏ వాహనం వచ్చి గుద్దుతుందని వాహనదారులు చాలా భయంగా రోడ్డు దాటుతున్నారు. అక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగకముందే ప్రభుత్వ అధికారులు ఆ ప్రాంతంలో ఎలాంటి వ్యాపారాలు జరుపకుండా..చిన్న, చిన్న షాపులు పెట్టకుండా చర్యలు తీసుకుంటే కొంత వరకు ప్రమాదాలు జరుగకుండా ఆపావచ్చు అని చెన్నూరు గ్రామ ప్రజలు తెలియజేశారు...

# ఘనంగా శ్రీ శ్యామల నవరాత్రుల ఉత్సవాలు

## శ్రీ రాజశ్యామల దేవి అలంకరణలో అమ్మవారి కటాక్షం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం





రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠంలో శ్రీ కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వరానంద భారతి స్వామిని ఆశీస్సులతో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధిస్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని ఆధ్వర్యంలో శ్రీ శ్యామల దేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం నాలుగో రోజు శ్రీ రాజశ్యామలాదేవి అమ్మవారు నెమలి పించాలు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం విశేషంగా సుహాసిని పూజ చేశారు. అనంతరం హోమంలో భాగంగాశ్రీ జ్ఞాన మాతంగి మూల మంత్ర హోమం నిర్వహించారు. ఈ హోమంలో పాల్గొన్న భక్తులకు విద్యా ఉద్యోగం జ్ఞాన శక్తి, పరీక్షలలో ఉత్తీర్ణశాతం పెంచే శక్తిని అమ్మవారు కలిగించారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీతీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు

# దేశంలో బలమైన శక్తిగా అవతరించిన బిజెపి : బిజెపి నేత డా. చంద్రప్ప


ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తిటౌన్



భారతీయ జనతా పార్టీ నిరంతరం యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డా. చంద్రప్ప పేర్కొన్నారు. సమర్ధవంతమైన వ్యక్తిని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిని చేసిందని ఆయన కొనియాడారు. బిజెపి పార్టీ యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుందని మరోసారి నిరూపితమైందని ఆయన వ్యాఖ్యానించారు. బిజెపి ప్రభుత్వం మొదటి నుండి యువతకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ఆయన గుర్తు చేశారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని డా. చంద్రప్ప వివరించారు. దేశంలో బిజెపి పార్టీ బలమైన శక్తిగా అవతరించిందని ఆయన పేర్కొన్నారు. యువనాయకుడిని జాతీయ అధ్యక్షుడిని చెయ్యడంతో దేశ ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకంగా ఉంటుందని నమ్మిన పార్టీ బిజెపి అని చంద్రప్ప తెలిపారు. యువత రాజకీయాలలో చురుగ్గా పాల్గొని దేశాభివృద్ధికి దోహదపడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# గూడలి సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద చర్చి నిర్మాణం పై తాసీల్దార్ కు ఫిర్యాదు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



నెల్లూరు జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన కాకతీయుల కాలం నాటి పర్వత వర్ధిని సమేత సంగమేశ్వర స్వామి ఆలయం సమీపంలో చర్చ్ నిర్మించడం పై గూడలి గ్రామస్తులు, విశ్వహిందూ పరిషత్ పరివార్, ఆర్ఎస్ఎస్ పరివార్ తాసిల్దార్ జయ జయ రావు కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన ఎండోమెంట్ ఆధ్వర్యంలో ఉన్న గూడలి భీమేశ్వర స్వామి ఆలయం మెట్లు సమీపంలో గత కొంత కాలంగా గుంటూరు తాళ్లూరు గిద్దోనే అనే వ్యక్తి అనుమతులు లేకుండా.. నిబంధన ఉల్లంఘించి ఎండోమెంట్ అధికారుల కళ్ళు కప్పి చర్చ్ నిర్మిస్తున్నారన్నారు. ఆలయ పరిధిలో మత ప్రచారం చేస్తూ.. అమాయకపు గిరిజనలను మత మార్పిడి చేస్తున్నారన్నారు. గుడికి వెళ్లే మార్గంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రార్థన మందిరాన్ని నిర్మించిన హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు అన్నారు. వెంటనే అక్రమంగా నిర్మిస్తున్న ఈ అన్యమత ప్రార్థనా మందిరాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇదే విషయమై నెల్లూరు జిల్లా సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేశామన్నారు. ఆ క్రమంలో ఉన్న మరో రెండు ప్రార్థన మందిరాల పై కూడా చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు...



# శ్రీసిటీ-ఐమాప్ పరిశ్రమ చేయూతతో రామాపురం ప్రభుత్వ స్కూళ్లకు నూతన శోభ

## రూ. 27.5 లక్షలతో వివిధ వసతుల కల్పన

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీ సిటీ వరదయ్యపాలెం





శ్రీసిటీలోని ఇండియా మెటల్ వన్ స్టీల్ ప్లేట్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఐమాప్ పరిశ్రమ చేయూతతో పలు విద్యా వసతులు ఏర్పాటై తడ మండలం రామాపురం ప్రభుత్వ జెడ్పి హైస్కూల్, మోడల్ ప్రాథమిక పాఠశాలలు నూతన శోభను సంతరించుకున్నాయి. ఇక్కడ గతంలో అర్ధాంతర నిర్మాణంతో ఆగిపోయిన తరగతి గదులు, చాలీచాలని మరుగుదొడ్లు, ఇతర అరకొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో ఐమాప్ సంస్థ ముందుకొచ్చి, తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా 27.5 లక్షల రూపాయలు దీని బాగుకోసం వెచ్చించింది. ఒక నూతన భవనం నిర్మాణంతో పాటు అర్ధాంతరంగా ఆగివున్న ఏడు తరగతి గదులు, టాయిలెట్లు, వంటగది, ప్రహరీ గోడలకు మరమ్మతులు చేపట్టింది. ఇంకా తరగతి గదుల్లో డెస్కులు, బల్లలు ఏర్పాటు చేసింది. శ్రీసిటీ డైరెక్టర్ సిఎస?ర్ నిరీషా సన్నారెడ్డి, ఐమాప్ ఉన్నతాధికారుల సమక్షంలో ఐమాప్ మేనేజింగ్ డైరెక్టర్ టయిజో ఇవామి లాంఛనంగా నూతన వసతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇవామీ మాట్లాడుతూ.. స్థానిక విద్యాసంస్థల మౌళిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఐమాప్ మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఐమాప్ చొరవను అభినందించిన నిరీషా, శ్రీసిటీ ప్రత్యేక చొరవకు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌళిక సదుపాయాలు చాలా వరకు మెరుగుపడ్డాయన్నారు. మెరుగుపడ్డ విద్యావసతులను వినియోగించుకుని విద్యాపరంగా మంచి పురోగతి సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తడ ఎంఈఓలు వేముల, మల్లికార్జున, హెడ్ మాస్టర్లు మాధవి, పారిజాతమ్మ, ఇతర ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. విద్యావసతుల కల్పనపై సంతోషం వ్యక్తం చేస్తూ..శ్రీసిటీ ఫౌండేషన్ మరియు ఐమాప్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు శ్రీసిటీ ప్రాంతంలో పలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర వసతుల కల్పనకు మరియు ఇతర కార్యక్రమాలకు ఐమాప్ సంస్థ తమ సీఎస్సార్ నిధులలో సుమారు 3.30 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది...

# టోక్యో ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పో కార్యక్రమంలో మెరిసిన శ్రీసిటీ

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీసిటీ, వరదయ్యపాలెం





దేశంలోని ప్రముఖ పారిశ్రామిక నగరం శ్రీసిటీ, జపాన్‌లోని టోక్యోలో జరిగిన ఃఃఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పో - 2026ఃః లో పాల్గొని ప్రపంచ స్థాయిలో ప్రధాన వ్యాపార గమ్యస్థానంగా తన ప్రాధాన్యతను చాటుకుంది. జనవరి 21 నుంచి 23 వరకు జరిగే ఈ ప్రదర్శన ఆసియాలోనే అతిపెద్ద ఆటో మోటివ్ టెక్నాలజీ ఎక్స్‌పో కాగా. ఇందులో దాదాపు 1,850 కంపెనీలు పాల్గొనడంతో పాటు 92,000 మందికి పైగా సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకుల అంచనా..ఇసుజు, ఆల్స్టోమ్ వంటి ప్రముఖ ఆటోమోటివ్ రంగ సంస్థలు, అనేక ఆటోమోటివ్ విడి భాగాల తయారీ సంస్థలతో మరియు విభిన్న రంగాల మొత్తం 245 పరిశ్రమలకు గ్లోబల్ హబ్‌గా శ్రీసిటీ తన స్థానాన్ని చాటుకుంది. ఆధునిక మౌలిక సదుపాయాలు, బలమైన జపాన్ పెట్టుబడులతో శ్రీసిటీ ప్రస్తుతం భారతదేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా నిలిచింది. ఇక్కడ ఇప్పటికే 35కి పైగా జపాన్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.నిదీని పై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ ఎక్స్‌పో ద్వారా శ్రీసిటీ బలాలను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు, ముఖ్యంగా జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే అవకాశం లభించిందన్నారు. ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా శ్రీసిటీ ఖ్యాతిని మరింత పెంచిందని వ్యాఖ్యానించారు. ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన శ్రీసిటీ స్టాల్ కు అంతర్జాతీయ ప్రతినిధుల నుంచి విశేష స్పందన లభించింది. మియామా ఎలక్ట్రిక్ సీఈఓ యోషిదా, టోరే మాజీ చైర్మన్ మరియు జపాన్ - ఇండియా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సుయెనాగా..పయోలాక్స్ మేనేజింగ్ డైరెక్టర్ తదితరులు శ్రీసిటీ స్టాల్‌ను సందర్శించారు. టయోటా, హోండా, నిస్సాన్, సుజుకి, టెస్లా, బోష్, డెన్సో, పానాసోనిక్ ఆటోమోటివ్ సిస్టమ్స్ వంటి ప్రముఖ గ్లోబల్ కంపెనీలు కూడా ఈ ఎక్స్‌పోలో పాల్గొన్నాయి.నిశ్రీసిటీ వ్యూహాత్మక స్థానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం, పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే వివిధ ప్రయోజనాలను శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్, ఆర్.శివశంకర్, ఏజీఎం మార్కెటింగ్, జి.హరి సందర్శకులకు వివరించారు.నిభారతదేశంలో వ్యాపార కేంద్రాల స్థాపన - శ్రీసిటీ పాత్ర అనే అంశం పై యోకోహామా ఇండియా సెంటర్‌లో వ్యాపార సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి టోక్యోలోని భారత రాయబార కార్యాలయ ఉప మిషన్ చీఫ్ ఆర్.మధుసూదన్ అధ్యక్షత వహించారు. ఆయన భారత్‌లో వేగంగా పెరుగుతున్న ఆర్థిక అవకాశాలు, ఇండో - జపాన్ సహకారానికి ఉన్న విస్తృత అవకాశాలను వివరించారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అద్భుతమైన కనెక్టివిటీ, ఆటోమోటివ్ సహా అనేక తయారీ రంగాల్లో శ్రీసిటీ వేగవంతమైన ప్రగతి, ప్రాధాన్యతను శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్, ఆర్. శివశంకర్ వివరించారు. ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పో 2026లో శ్రీసిటీ పాల్గొనడం, ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారం, భారతదేశంలోని అగ్ర పారిశ్రామిక కేంద్రంగా తన స్థాయిని మరింత బలోపేతం చేయాలనే సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది...

# వాకాడు డిపో వద్ద నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ నిరాహార దీక్షలు

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రంలోని వాకాడు డిపో వద్ద నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ డిపో అధ్యక్షులు ప్రశాంత్ ఆధ్వర్యంలో ఎరుపు రంగు రిబ్బన్ ధరించి నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కడప జొన్నల్లో ఉన్న అన్ని డిపోలో నిరాహార దీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష ముఖ్య ఉద్దేశం ఏమనగా వన్ బార్ 90 సర్కులర్ను అమ్ములు చేయడం లేదని అనేక సమస్యలను పరిష్కరించడం లేదని వారు తెలిపారు. కడప జోన్ లో ఉన్న డిపిటిఓ సిబ్బంది పై కొన్ని వాస్తవాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిపో ఎండీఓ వన్ బార్ 19 సర్క్యులర్లు అమలు చేయమని చెప్పిన కడప డిపిటివో అమలు చేయకుండా సిబ్బంది పై డిపో మేనేజర్లతో కార్మికులు ఏదైనా తప్పు చేస్తే సస్పెండ్ చేయండి అని డిపో మేనేజర్లతో చెప్తున్నారు. వనతాధికారులు డిపిటిఓ పై చర్యలు తీసుకోకపోతే ఈ నిరాహార సమ్మె రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ , కోటయ్య , బాలకృష్ణ, శేషయ్య , గ్యారేజ్ అధ్యక్షులు సుధీర్ జాయింట్ సెక్రటరీ నరేష్ ఉపాధ్యక్షులు కృష్ణ డిపో ఎనయు కార్మికులు పాల్గొన్నారు...





# చంద్రగిరిలో గంజాయి ముఠాలపై పోలీసుల ఉక్కుపాదం: సిఐ సురేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండలంలో గంజాయి మత్తులో కొనసాగుతున్న గ్యాంగ్ ల ఆట కట్టించేందుకు చంద్రగిరి పోలీసులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. గత కొంతకాలంగా గంజాయి సాగు, విక్రయాల వల్ల యువత పెడదోవ పడుతోందన్న ఫిర్యాదుల నేపథ్యంలో, సిఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. గంజాయి బ్యాచ్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారిన రెడ్డివారిపల్లి, నాగయ్యగారిపల్లి ప్రాంతాల్లోని రహస్య అడ్డాలపై పోలీసులు దృష్టి సారించారు.చీకటి పడగానే గంజాయి సేవించే ప్రాంతాలను సిఐ సురేష్ కుమార్ స్వయంగా సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఆయా ప్రాంతాల్లో అనుమానితుల కదలికలను రికార్డు చేస్తున్నారు. గంజాయి ముఠాల కదలికలను కట్టడి చేసేందుకు సమస్యాత్మక ప్రాంతాల్లో రాత్రి పూట పోలీసు గస్తీని పెంచారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం. గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవు అని సిఐ సురేష్ కుమార్ తెలిపారు.గంజాయి విక్రయాలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు...

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సమన్వయంతో చర్యలు
- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ సమీక్ష





ప్రజాభూమి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో 2026 మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో గురువారం బ్రహ్మ గుడి ఆవరణంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ జిల్లా ఎల్. ఎస్పీ సుబ్బారాయుడు అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు దర్శనం, భద్రత, త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. శాఖల మధ్య సమన్వయం ఉండాలని, ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఆదేశించారు. సమీక్షా సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ శ్రీ స్వామి అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి సభ్యులు, కార్యనిర్వాహణాధికారి వారిని సాదరంగా ఆహ్వానించి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్‌తో పాటు సభ్యులు గుర్రప్ప శెట్టి, గోపీనాథ్, రాఘవయ్య, నాగరాజు, కుసుమకుమారి, హేమావతి, మురళి, లక్ష్మమ్మ, స్రవంతి, లక్ష్మీనారాయణ, సావిత్రి, శైలజ పాల్గొన్నారు. కార్యనిర్వాహణాధికారి టి. బాపిరెడ్డి సమన్వయ బాధ్యతలు నిర్వహించారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేద్దాం...!చైర్మన్ సోమనాథ్ రెడ్డి

**- సమిష్టి కృషితో... విశిష్ట సేవలు అందిద్దాం... ఈవో రవీంద్ర రాజు**

ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం.



తలకోన మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరి సహకారం కావాలని ఆలయ కమిటీ చైర్మన్ సోమనాథ్ రెడ్డి అధికారులను కోరారు. గురువారం చైర్మన్ సోమనాథ్ రెడ్డి, ఈఓ రవీంద్ర రాజుల సంయుక్త ఆధ్వర్యంలో ఎర్రావారిపాలెం మండల పలు శాఖాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమనాథ్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల క్రితం కట్టిన సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని, మరలా ఎమ్మెల్యే పులివర్తి నాని కృషితో పునర్నిర్మాణం చేయడం ఆలయ చరిత్రకు ఒక సువర్ణ అధ్యయనమన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించే దిశగా చర్యలు చేపట్టి, జీవ వైవిధ్యాన్ని కాపాడే విధంగా బయోడైవర్సిటీలతో తలకోనను జీరో ప్లాస్టిక్ జోన్ గా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తలకోన ఆలయ అభివృద్ధి తో ఎమ్మెల్యే పులివర్తి నాని కీర్తి ప్రతిష్టలు శాశ్వతంగా చరిత్రలో లిఖించబడుతుందని అన్నారు. తలకోన కార్య నిర్వహణ అధికారి రవీంద్ర రాజు మాట్లాడుతూ తలకోన స్వామి సన్నిధిలో భక్తులకు సేవలు అందించడం గొప్ప భాగ్యంగా తలంచాలని ఆయన పలు శాఖ అధికారులను కోరారు. డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ తలకోనలో పోలీస్ వ్యవస్థ పటిష్టమైన బందోబస్తును ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి తలకోన విశిష్టతను పెంచే విధంగా సేవలు అందిచాలని ఆయన పలువురిని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకమండలిసభ్యులు,సిరివెలు రమేష్, రాజన్న,గుర్రప్పనాయుడు, మేడా శ్రీనాధ,ఎన్ చంద్ర, శివ, గురు, చలపతి, శివప్రసాద్.నాయకులు, మండలపార్టీ అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాద, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, రజక కార్పొరేషన్ డైరక్టర్ మధు, సహకారసంఘం చైర్మన్ సిరివెలు రఘు, కో క్లస్టర్ ఇంచార్జ్ బాలకృష్ణమనాయుడు, అశోక్ రెడ్డి, బానుప్రకాష్ రెడ్డి. రెడ్డప్ప, శ్రీధర్ నాయుడు, హేమరత్నం, విజయ్ నాయక్, వేణుగోపాల్ నాయుడు, రమణా రెడ్డి, కేశవలు నాయుడు,రాజకుమారి.విశ్వనాధ్ రెడ్డి, వెంకటశివరామి రెడ్డి మరియు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**• 18 సంవత్సరాలు నుండి ఓటు హక్కును వినియోగించుకోవాలి • ఓటు వేయడం మనందరి బాధ్యత**

**• స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికల పై అవగాహన • డిప్యూటీ డిఇఓ, ఎంఈఓ**

**• విద్యార్థులకు క్విజ్ పోటీలు, ఆకట్టుకున్న విద్యార్థుల ప్రసంగాలు**

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత విలువైనదో ప్రతి పౌరుడికి గుర్తు చేయడమే ప్రధాన ఉద్దేశ్యం గా ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని డిప్యూటీ డిఇఓ సనత్ కుమార్, ఎంఈఓ కాంచనమ్మ పేర్కొన్నారు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పాటలు, చిత్రలేఖనం, స్విమ్మింగ్, ఈజీ రైటింగ్, ఎన్నికల ప్రక్రియ పై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు నియోజకవర్గ పరిధిలోని గూడూరు, చిల్లకూరు, చిట్టమూరు మండలాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు అభినందనలు తెలిపారు. గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కే.సురేష్ రెడ్డి అను విద్యార్థి ఓటు హక్కు వినియోగం, ఎన్నికల్లో మద్యం, డబ్బు వినియోగం పై ప్రసంగం విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యాశాఖ అధికారులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఓ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో ఓటు హక్కును 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఓటు హక్కు పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీ పరీక్షలు, క్విజ్ పోటీలు, అవగాహన సదస్సులు, ప్రసంగాలు నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కాంచనమ్మ మాట్లాడుతూ..ఎన్నికల్లో ఓటు వేయడం మనందరి బాధ్యత అని, ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికల పై అవగాహన కల్పించాలని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి ఆమె తెలిపారు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని, ఓటు హక్కు పై ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించడం విశేషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# శరవణన్ కి సేవరత్న అవార్డ్ - శ్రీ శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి -- సత్యవేడు:



శ్రీ శ్రీ కళావేదిక తెలుగు అసోసియేషన్ నేషన్స్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్ గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ చేసి కళావేదిక సాహిత్య సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవం విజయవాడలో కనిగిరిచర్ల శేషయ్య హాల్ నందు శ్రీ శ్రీ కళావేదిక 162 వ ఈవెంట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ ప్రభుత్వ గుర్రం జాషువా అవార్డు గ్రహీత కత్తి మండ ప్రతాప్ విచ్చేశారు ఇదే రోజు కత్తిమండ ప్రతాప్ పుట్టినరోజు కావడంతో కవులు కళాకారులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు సుమారుగా ఈ కార్యక్రమానికి 300 మందికి పైగా కవులు కళాకారులు హాజరై వారి వారి కళారూపాలను ,కవిత గానాలను ఆలపించి తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కవులను సేవారంగం భావం కలిగిన పలువురిని శాలువాలతో పేమెంట్ వాళ్ళతో సత్కరించారు.అందులో భాగంగా తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గం కేంద్రానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ మరియు ఎస్ ఆర్ సెవెన్ టీవీ న్యూస్ చానల్ సి ఈ ఓ, బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత ఎస్ శరవణన్ కి సామాజిక సేవారంగం చేస్తున్న సేవను గుర్తిస్తూ సేవా రత్నా అవార్డ్, అక్షర ప్రవీణ్ అవార్డులను ప్రధానం చేశారు ,ఈ సందర్భం గా శరవణన్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డ్ ప్రధానం చేసిన శ్రీ శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ ప్రభుత్వ గుర్రం జాషువా అవార్డు గ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ కి శ్రీ శ్రీ కళావేదిక జాతీయ మహిళ అధ్యక్షురాలు ఈశ్వరి యశోభూషణం కి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు రెండు తెలుగు రాష్ట్రం ఎస్ ఆర్ సెవెన్ టీవీ జర్నలిస్టుల బృందం మరియు అమృత శ్రీ వర్షిణి సంస్కృతిక సేవా సంస్థ హైదరాబాద్ అధ్యక్షులు పి.కొండలరావు, పలువురు శరవణన్ ను అభినందించారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో గునపాటిపాళెం, రమణయ్యగారి పల్లిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**- వైద్యాధికారులు డాక్టర్ బి.రామాంజనేయులు, డాక్టర్ రవిరామ్**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి




టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం చిట్టమూరు మండలంలోని గునపాటిపాళెం పిహెచ్సీలో పాకాల మండలంలోని రమణయ్యగారిపల్లి సచివాలయంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారులు డాక్టర్ బి.రామాంజనేయులు, డాక్టర్ రవిరామ్ తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన



కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచ్ వై.పోలయ్య, స్థానిక నాయకులు బి.అంకబాబు, మధురెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎస్.ఆబిద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రిజ్వాన్, ఎంపిహెచ?ఓ కె.నాగయ్య, సూపర్వైజర్ జి.గీతావాణి, ఎంఎల్ హెచ్ పి సుష్మిత, ఏఎనంలు మహీరా, చాక్రూన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

## కోట ఎ.వి.కే.ఆర్ ఉన్నత పాఠశాలలో మనోదర్పన్ కార్యక్రమము



ప్రజాభూమి ప్రతినిధి – కోట

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మనో దర్పన్ కార్యక్రమము నిర్వహిస్తున్నది యుక్త వయసులో ఉన్న విద్యార్థుల ఆరోగ్య మానసిక స్థితులపై అధ్యయనం చేస్తూ భారతదేశమంతా



సైకాలజీ డిపార్ట్మెంట్ వారు పరిశోధనలను చేస్తుంది. ఈ పరిశోధనలో భాగంగా పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లాలోని కోట మండలం ఏపీ ఆర్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసుకుని ఎన్సీఈఆర్టీ న్యూఢిల్లీ నుండి డాక్టర్ గిరిజేష్ కుమార్ యాదవ్, అసోసియేటివ్ ప్రొఫెసర్ ఇన్ సైకాలజీ డాక్టర్ లక్ష్మీనరసింహ, అసోసియేటివ్ ప్రొఫెసర్ ఇన్ సైకాలజీ డాక్టర్ దీప తాల్ రాజ్ కన్సల్టెంట్ వారు 22.1.2026 తేదీన పాఠశాలను సందర్శించి 9,10,11,12 తరగతుల నుండి మొత్తం 60 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని వారి అభిప్రాయాలను ప్రశ్నల రూపంలో సేకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కరుణాకర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ సిబ్బంది పరిశోధనకు వారికి సహాయ సహకారాలు అందించారు. ఎన్సీఈఆర్టీ న్యూఢిల్లీ నుండి వచ్చిన ప్రొఫెసర్లు పాఠశాల చాలా చక్కగా ఉందని విద్యార్థులు క్రమశిక్షణతో నిర్భయంగా వారి అభిప్రాయాలను వెళ్ళబుచ్చినందుకు అభినందనలు తెలియజేశారు...

## తుడా అధికారులతో కీలక సమీక్షా సమావేశం

**చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్.గోవింద రావు**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి




తిరుపతి జిల్లా తిరుపతి తుడా కార్యాలయంలో తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, నూతన తుడా వైస్ చైర్మన్ ఆర్. గోవింద రావు, అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సమావేశంలో తుడా పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, పెండింగ్?లో ఉన్న ప్రాజెక్టుల పురోగతి పై వారు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..నూతన వైస్ చైర్మన్ గోవింద రావుతో కలిసి తుడాను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ?నూతన వైస్ చైర్మన్ ఆర్.గోవింద రావు, మాట్లాడుతూ..సీఎం చంద్రబాబు నాయుడు తన పై నమ్మకంతో తుడా వైస్ చైర్మన్ గా నియమించడం జరిగిందన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సహకారంతో నిర్దేశించుకున్న లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. లేఅవుట్లు, ప్లానింగ్ విభాగాలకు సంబంధించిన అంశాల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి శ్రీకాంత్ బాబు, చీఫ్ ప్లానింగ్ అధికారి దేవికుమారి, ఎస్.ఈ కృష్ణారెడ్డి, ఈ.ఈ రవీంద్ర బాబు, డి.ఈ నరేష్ బాబు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారులు వాణి శ్రీ, వాసుదేవ నాయుడు, హార్టికల్చర్ అధికారి మాలతి మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## తిరుపతి లో జాబ్ మేళా

**-జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం**

ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:

తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్, ఎంప్లాయ్మెంట్ ఆఫీస్ లో శనివారం జాబ్ మేళా నిర్వహించబడును అని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.లోకనాథం ఒక ప్రకటనలో వివరాలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో జనవరి 24 తేదీన శనివారం ఉదయం 8 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించబడునునాన్నారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలోని చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకుల కోసం ఈఎంసి క్లస్టర్,శ్రీ సిటీ , తిరుపతి, మరియు చెన్నైలోని 10 బహుళ జాతీయ కంపెనీలలో 700 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునునాన్నారు. జిల్లాలోని పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ జాబ్ మేళా కు అర్హులన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెనన్నారు. మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను 8143576866, 9988853335 (కాల్ సెంటర్) సంప్రదించగలరన్నారు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ జనవరి 23 వ తేదీ వరకు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదన్నారు. జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువకులు రిజిస్ట్రేషన్ లింకులో బిల్డ్ యువర్ రెస్యూమ్ పైన క్లిక్ చేసి ఆధార్ ఓటిపి తో రిజిస్ట్రేషన్ చేసుకొని మరియు సిటిజెన్ లాగిన్ ద్వారా మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి ప్రస్తుతం జరిగే జాబ్ మేళా పైన క్లిక్ చేసి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వ వలెనన్నారు.

## కృష్ణాపురంలో కార్డెన్ సర్చ్

ప్రజాభూమి ప్రతినిధి – చిల్లకూరు

నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల కేంద్రంలోని వరగలి క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న కృష్ణాపురం గిరిజన కాలనీలో గురువారం ఉదయం 6 గంటలకు గూడూరు రూరల్ సీఐ కిషోర్ బాబు ఆధ్వర్యంలో 35 మంది పోలీస్ సిబ్బందితో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. అనంతరం కార్డెన్ సర్చ్ లో భాగంగా సరైన పత్రాలు లేని ఒక మోటార్ బైకును దీనితో పాటు అనుమానితులుగా తిరుగుతున్న 23 మంది వేలి ముద్రలను పోలీసులు సేకరించారు. గూడూరు రూరల్ సీఐ కిషోర్ బాబుతో పాటు చిల్లకూరు ఎస్సై సురేష్ బాబు, గూడూరు రూరల్, గూడూరు పట్టణ ఎస్సైలు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు...



# 2030 నాటికి బాల్య వివాహ రహిత భారత్ సాధన లక్ష్యం

- తిరుపతి జిల్లాలో 'బాల్య వివాహ విముక్తి రథం' ప్రారంభం
- బాల్య వివాహాలపై కట్టడి కలెక్టర్, ఎస్పీ సమక్షంలో అవగాహన రథానికి శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశాన్ని నిర్మించాలనే మహత్తర లక్ష్యంతో, భారత ప్రభుత్వం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంయుక్తంగా ప్రారంభించిన 100 రోజుల ఇంటెన్సివ్ క్యాంపెయిన్లో భాగంగా, తిరుపతి జిల్లాలో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో 'బాల్య వివాహ విముక్తి రథం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమ కమిటీ చైర్?పర్సన్ గౌరు చరితారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. బాల్య వివాహాల అధిక





ప్రబలత ఉన్న గిరిజన, గ్రామీణ ప్రాంతాలను గుర్తించి, కాలపరిమితితో కూడిన తీవ్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ రథం ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించనున్నారు.

**శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష అనంతరం పోస్టర్ ఆవిష్కరణ :**శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయంలో రాబోయే మహాశివరాత్రి దృష్ట్యా భక్తులకు అవసరమైన సదుపాయాలు, ఏర్పాట్లపై ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, దేవస్థానం ఈవో బాపిరెడ్డి, ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ తదితరులు కలిసి బాల్య వివాహాలపై అవగాహన పోస్టర్ను విడుదల చేశారు.

**30 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు :**ప్రగతి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, బాలల హక్కుల పరిరక్షణకు సమాజాన్ని చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే శివరాత్రిని దృష్టిలో ఉంచుకొని, తిరుపతి జిల్లాలోని ప్రతి గ్రామంలో 30 రోజుల పాటు బాల్య వివాహ విముక్తి రథం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, బాల్య వివాహాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా యంత్రాంగం, దేవస్థానం సిబ్బంది, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

**పాల్గొన్న అధికారులు, ప్రతినిధులు :**ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, డీఎస్పీ భీమారావు, అడిషనల్ ఎస్పీ దశరథ చారి, ఐసీడీఎస్ సూపర్వైజర్ శాంతి దుర్గ, ప్రగతి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాజారెడ్డి, రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షులు చందమామల కోటయ్య, కమ్యూనిటీ సోషల్ వర్కర్లు లత, మోహన్తో పాటు దేవస్థానం బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# నాగలాపురంలో జాబ్ మేళాకు 247 మంది హాజరు

## 104 మంది నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు

ప్రజా భూమి ప్రతినిధి, నాగలాపురం




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ మరియు సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సహాయ సహకారాలతో నాగలాపురం ఎంపీడీవో ఆఫీస్ నందు జాబ్ మేళా గురువారం నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు. జాబ్ మేళాను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా సత్యవేడు నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. నాగలాపురంలో జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన అయిన వారికి 13500/- నుంచి 25000/- వరకు వేతన సదుపాయం ఉందని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాల సత్యవేడు నందు స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని అందులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు.ఈ జాబ్ మేళాకి 247 మంది హాజరుకాగా 104 మంది వివిధ కంపెనీలకు ఉద్యోగ అర్హత పొందడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ డిఎస్డిఓ లోకనాథం తెలిపారు. ఎంపికైన వారందరికీ నియామక పత్రాలు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, అధికారులు అందజేశారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా విస్తృత స్థాయి సమావేశం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. పంచాయతీ నుంచి పార్టీ బలోపేతానికి కీలక నిర్ణయాలు తీసుకోవడం శుభ సూచకం అని



అన్నారు. ప్రతి పంచాయతీ నుంచి 70 మందికి పార్టీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని చెబుతున్న అధిష్టానం ఆదేశాలను తప్పక పాటిస్తాం అని అన్నారు. చంద్రగిరి నియోజక వర్గంలో ప్రతి పంచాయతీ నుంచి కార్యవర్గంను ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని అన్నారు. జగనన్న పోరాట స్ఫూర్తితో పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాం అని తెలిపారు. పార్టీ నుంచి ఎటువంటి ఆదేశాలు వచ్చినా తప్పక పాటించి క్యాడర్ ను యాక్టీవ్ చేస్తాం అని తెలియజేశారు...

# రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన తొట్టంబేడు మండలం వైస్ ఎంపీపీ కన్నలి మల్లికమ్మ

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు



విజయవాడలోని తాడేపల్లి స్వగృహంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం తొట్టంబేడు మండల వైస్ ఎంపీపీ కన్నలి మల్లికమ్మ, కన్నలి భాస్కర్ రెడ్డి దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. త్వరలోనే పాదయాత్ర కార్యక్రమం చేపట్టనున్నానని జగన్మోహన్ రెడ్డి వారితో మాట్లాడారు. వైసిపి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జగన్మోహన్ రెడ్డి వారికి సూచించినట్లు తెలిపారు. పార్టీని నమ్ముకుని కష్టపడుతూ ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని వారికి భరోసా ఇచ్చినట్లు తెలియజేశారు...

# ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్ ద్వారా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ అరుణ్ సెల్వకుమార్ జాయింట్ సెక్రెటరీ మరియు జిల్లా అధ్యక్షులు ఫార్మసీ ఆఫీసర్ నాదముని జిల్లా కార్యదర్శి కె.నరేష్ జాయింట్ సెక్రెటరీ రాంప్రసాద్ ఫార్మసీ ఆఫీసర్ రుయా తిరుపతి శశిధర్, ఫార్మసీ ఆఫీసర్ ఎస్వీ మెడికల్ కాలేజ్ బాలరాజు నాయుడు, ఫార్మసీ ఆఫీసర్ డిఎంహెచ్వో స్టోర్స్ తిరుపతి మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ..ఫార్మసీ వృత్తి వైద్య ఆరోగ్యశాఖలోనే ఎంతో ప్రాధాన్యత కలిగినదని దానిని ప్రజలకు మరింత చేరువుగా సేవలు అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు..



# రాష్ట్రంపై భారంపడే కొత్త ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలి

## నగరి ప్రాంతంలో ప్రజాసమస్యలను పరిష్కరించాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

ప్రజాభూమిప్రతినిధి - నగరి



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం రాష్ట్ర పై భారం పడుతుందని దాని వెంటనే రద్దు చేయాలని గురువారం నగరి మండపం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ పోరాటాలు చేసి సాధించిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కోట్లాది మంది పేదలకు ఉపాధి కల్పిస్తున్న సందర్భంలో మోడీ ప్రభుత్వం పేరు మార్చి పూర్తిగా రద్దు చేయడానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలకడం దారుణం అన్నారు. రాష్ట్రంపై భారంపడే కొత్త పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నగరి ప్రాంతంలో వేలాదిమంది పవర్ లూం కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా తమిళనాడు తరహాలో 500 యూనిట్లకు ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న దాని ఊసే ఎత్తకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పవర్లూమ్ కార్మికులకు 50 సంవత్సరాలకే పింఛన్లు ఇస్తున్న వాటిని రద్దు చేయడం దుర్మార్గం. కార్మికుల ఉపాధిని కాపాడ్డానికి టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నగరి చుట్టుపక్కల పేదల నివసిస్తున్న కాలనీలు దగ్గర ఇసుక ఇష్టారాజ్యంగా తవ్వేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పర్యావరణ దెబ్బతినే విధంగా గ్రావెలు, గ్రానైట్ ఇష్ట రాజ్యాంగ తరలిస్తూ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ఏకాంబరం కుప్పం దగ్గర ఉన్న రైల్వే బ్రిడ్జి వలన వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దాని వెంటనే ఆధునికరించాలని డిమాండ్ చేశారు. నగరి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ముఖ్యమంత్రి 24న సభ జరుగుతున్న సందర్భంలో ఈ సమస్యల ప్రస్తావించి పరిష్కారాన్ని కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సిపిఎం ఈ సమస్యల కోసం పోరాటం చేసిందని భవిష్యత్తులో కూడా సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ప్రకటన చేయకపోతే సిపిఎం పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగరి శాఖ కార్యదర్శి పెరుమాళ్, సిపిఎం నాయకులు తంగరాజు, మునిరత్నం ,మైల్ స్వామి,షణ్మగం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరనగరి కావాలి :జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్

- ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పనులను రేపటి లోపల అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రత చర్యలు: జిల్లా ఎస్పీతుషార్ డూడీ
- స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాలను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమిప్రతినిధి - నగరి





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 24వ తేదీన నగరి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. వారి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు రేపటి లోపల పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నగరి పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ ఉంటుందని, బహిరంగ సభ వద్ద వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా లబ్ధిదారులతో మాట్లాడుతారని తెలిపారు, వివిధ సంక్షేమ పథకాలలో జిల్లా అభివృద్ధిపై సమగ్ర వివరాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, బహిరంగ సభ వద్ద ప్రత్యేక వైద్య శిబిరం, అంబులెన్స్ సిద్ధంగా ఉండాలని డిఎంహెచ్వోను ఆదేశించారు. పట్టణంలో ఎక్కడ హోర్డింగ్‌లు ఉండకూడదన్నారు. పట్టణ ప్రధాన వీధులన్నీ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు, ప్రజా వేదిక నందు నగరి ఆర్డీవో పర్యవేక్షణలో కార్యక్రమాలు ఉండాలన్నారు. ఎస్ పి తుషార్ డూడీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న హెలిప్యాడ్, డిగ్రీ కళాశాల, ఎస్సీ బాలుర, బాలికల సంక్షేమ వసతి గృహం, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు, సాయిబాబా గుడి దగ్గర తదితర ప్రాంతాలలో పటిష్ఠ బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఫ్లడ్ లైట్స్ , పటిష్టమైన భారీ కేడ్లు ఉండే విధంగా సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం ఏఎస్ఎల్ సమావేశానికి హాజరయ్యారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల హెలిప్యాడ్, ఎలిప్యాడ్ సమీపమున పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశం, స్టాల్స్ సందర్శించుట, బహిరంగ సభ, సాంఘిక సంక్షేమ శాఖ బాలురు, బాలికల వసతి గృహం నందు సందర్శించుట, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు డయాలసిస్ సెంటర్ పరిశీలించుట, సాయిబాబా గుడిని సందర్శించుట పై ప్రదేశాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడిల్, ఆర్డీవో అనుపమ, ముఖ్యమంత్రి భద్రతా అధికారి కృష్ణారావు, సభాప్రాంగణ పరిశీలకులు ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్, సీఐ మల్లికార్జునరావ్, తహసీల్దార్ రవికుమార్, మున్సిపల్ కమిసనర్ బాలాజి నాయక్, జిల్లా అధికారులు, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 125 రోజులు ఉపాధి హామీ గోడపత్రికలు ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి, నాగలాపురం

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఎన్ఆర్ఈజీఎస్ పథకం పేరు మార్పు చేసి జి రాంజీ పథకం గా మారుస్తూ 125 రోజులు పని దినాలు కల్పిస్తూ ఆదేశాలిచ్చాయి. ఇందులో భాగంగా నాగలాపురంలో జాబ్ మేళా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం 125 రోజులు ఉపాధి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఉపాధి హామీ ద్వారా 125 రోజులు పనులు పూర్తిచేసి ఆర్థికంగా బలపడాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకంద్వారా బిల్లులు ఆలస్యం కాకుండా త్వరగా వస్తాయన్నారు. ఉపాధి అధికారులు కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి శ్రామికులకు 125 రోజులు పనులు కల్పించాలని కోరారు. మండలంలోని ఉపాధి శ్రామికులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.




# వైభవంగా శ్రీ విజయ గణపతి దేవస్థానం23వ వార్షికోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపులో వెలసి ఉన్న శ్రీ విజయ గణపతి దేవస్థానం 23వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం శ్రీ విజయ గణపతి స్వామివారి ఉత్సవ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 6 గంటలకు దాతలు టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి, సురేఖ రెడ్డిల ఆర్థిక సహకారంతో చెన్నై తేజోవతి బృందం వారిచే పాట కచ్చేరి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డికి శ్రీ విజయ గణపతి ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బైనా.మల్లికార్జున్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి, గాలి.రాజేష్ నాయుడు, సుబ్బారెడ్డి, మణి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## స్విమ్స్ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే దశల వారి ఆందోళన తప్పదు - స్విమ్స్ డైరెక్టర్ కు సీఐటీయూ నేతలు వినతి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

గత సంవత్సరం ఇచ్చిన హామీలను ఇంత వరకు పరిష్కరించలేదు. రోగులను దృష్టిలో పెట్టుకొని మరోసారి వినతులు ఇవ్వడం జరిగిందనీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే దశల వారి ఆందోళన చేపడతాం అని స్విమ్స్ డైరెక్టర్ డా.ఆర్వీ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రాం, ఆర్ఎంఓ కోటి రెడ్డి, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ గోపిలకు సీఐటీయూ నేతలు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు.మురళి, సీఐటీయూ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సీఐటీయూ నాయకులు కే. వేణుగోపాల్ తదితరులు మాట్లాడుతూ..స్విమ్స్‌లో పని చేస్తున్న కార్మికులు ఏళ్ల తరబడి తక్కువ జీతాలతో అసురక్షిత పరిస్థితుల్లో పని చేస్తూ సంస్థకు కీలక సేవలు అందిస్తున్నప్పటికీ వారి సమస్యల పై యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కొనసాగుతుండటం తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల అమలు, బకాయిల చెల్లింపు, ఉద్యోగ భద్రత, నిబంధనల అమలు వంటి మౌలిక సమస్యలను ఇప్పటికే పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా.. ఇప్పటికీ స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోవడం కార్మికులను ఆగ్రహానికి గురిచేస్తోందని తెలిపారు. ఇది ఇక సహించేది లేదని సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సమ్మె తప్పదని స్పష్టంగా హెచ్చరించారు. స్విమ్స్ ఒక అత్యవసర వైద్య సంస్థ కావడం, ప్రతి రోజూ వందలాది మంది పేద, మధ్య తరగతి రోగులు చికిత్స కోసం రావడం దృష్ట్యా రోగుల ప్రాణాలు ప్రమాదంలో పడకూడదన్న మానవీయ కోణంతో సమ్మెలోకి వెళ్లేందుకు ఉన్న సర్వాధికారాలు ఉన్నప్పటికీ కేవలం ఎమర్జెన్సీ పర్పస్ కోసమే యాజమాన్యానికి మరో వారం రోజుల గడువు ఇస్తున్నట్టు సీఐటీయూ నాయకులు ప్రకటించారు. ఈ గడువు లోపు సమస్యల పై సానుకూల నిర్ణయాలు తీసుకుని అమలు చేయకపోతే రానున్న రోజుల్లో జరిగే ఉద్యమాలకు స్విమ్స్ యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. కార్మికుల సహనాన్ని బలహీనతగా భావిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సీఐటీయూ చివరి వరకు పోరాడుతుందని అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జీ.రవి, అధ్యక్షులు వి.సూరి, మారి ముత్తు, గోపి, జనార్దన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...

## చారిత్రక మండపం రక్షించేందుకు నడుంబిగించిన మాజీ మంత్రి

### మండపం కూల్చరాదంటూ హైకోర్డు నుంచి స్టే - చరిత్రను కాపాడుకోవడం మన బాధ్యత -- మాజీ మంత్రి



ప్రజాభూమిప్రతినిధి – నగరి

తరతరాలుగా దేవతా మూర్తులు కొలువు ధీరే పవిత్ర స్థలంగా కొలవబడే కొండచుట్టు మండవం రోడ్డు వెడల్పులో కూలిపోవాల్సిందేనా అంటూ ఆవేదనకు లోనైన నగరి ప్రజలకు మాజీ మంత్రి ఆర్కేరోజా రూపంలో వెలుగు కనిపించింది. వందల సంవత్సరాల చారిత్రక మండపం కనుమరుగు కాకుండా కాపాడేందుకు ఎవరైనా రాకపోతారా అంటూ ఎదురుచూసిన ప్రజల ఆకాంక్షను తీర్చేందుకు ఆమె నడుం బిగించారు. తొలి ప్రయత్నంగా చెంగమ నాయనం వారి ట్రస్ట్ ద్వారా హైకోర్టులో రిట్ పిటిషన్ వేయుటకు ఆమె న్యాయ సాయం అందించి రహదారి వెడల్పులో కూల్చకుండా హైకోర్టు నుంచి స్టే తీసుకువచ్చారు. స్థానిక ఎమ్మెల్యే గానీ, స్థానికమని చెప్పుకునే నాయకులు గానీ చూపని చొరవను చూపి చరిత్రను కాపాడుకోవడం అందరి బాధ్యతని నిరూపించి అందరిచేత శభాష్ అనిపించుకున్నారు.

**పూర్వీకుల చరిత్ర, సంప్రదాయాలకు మనవే వారసులం**

పూర్వీకుల ఆస్థులకే కాదు వారి చరిత్రకు, సాంప్రదాయాలకు కూడా మనమే వారసులమని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. స్టే తెచ్చినందుకుగాను గురువారం సాయంత్రం మండపం నిర్వాహకులు, గ్రామ పెద్దలు, స్థానిక వైసీపీ నాయకులు ఆమెను దుస్సాలువలతో సత్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన కొండచుట్టు ఉత్సవాల్లో ప్రాధాన్య తను సంతరించుకునే కొండచుట్టు మండపాన్ని రక్షించే చర్యలు చేపట్టినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ వందల సంవత్సరాల చరిత్ర కలిగి, దేవతలు కొలువుధీరే పవిత్ర మండపాన్ని కాపాడుకోవడం మన బాధ్యతన్నారు. సాళువరాజుల పాలనకు, కార్వేటినగరం రాజులు, జమీందార్లు, పాళేగార్లు అంటూ ఆరు శతాబ్దాలుగా ఎన్నో తరాలవారు కాపాడిన చారిత్రక విశేష కట్టడాన్ని మనం కాపాడుకుందామన్నారు. భక్తుల మనోభావాలను కాపాడాలన ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి పూనుకోవడం జరిగిందన్నారు. నగరి పేరు ప్రతిష్టకు చరిత్రకు మచ్చుతునకగా ఉన్న మండపాన్ని అందరం కలసి కాపాడుకుందాం అంటూ పిలుపునిచ్చారు.

## వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తే ఉద్యమిస్తాం

### అంజుమన్ ఇస్లామియా స్థలంలో ఉర్దూ యూనివర్సిటీ నిర్మించాలి

### వక్ఫ్ ఆస్తులు మైనారిటీల అభివృద్ధికి ఉపయోగించాలి -సీపీఐ, ఇన్సాఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడితే ఉద్యమిస్తామని సీపీఐ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ.శశి కుమార్ మాట్లాడుతూ..బీజేపీ పాలనలో దేశ వ్యాప్తంగా మైనారిటీలు, క్రిస్టియన్లు, దళితుల పై దాడులు అధికమాయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అదే బాటలో నడుస్తూ ప్రజల ఆస్తులను అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం దారుణమన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు జమాలుల్లా షేక్ మాట్లాడుతూ..అంజుమన్ ఇస్లామియా సంస్థ ఆధీనంలో ఉన్న 71.70 ఎకరాల భూముల వక్ఫ్ స్థలంలో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నారు. మైనారిటీల విద్యాభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మసీదుల ఇమామ్, మౌజన్ల గౌరవ వేతన బకాయిలు రూ. 90 కోట్లు విడుదల చేయడం హర్షణీయమన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు మైనారిటీలకు 50 ఏళ్లకు పింఛన్ పథకాన్ని, గత ప్రభుత్వం కూడా పట్టించుకోని దుల్హన్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ సీనియర్ నాయకులు యాదాల సునీల్ మాట్లాడుతూ..వక్ఫ్ బోర్డు సీఈఓగా ముస్లిమేతరులను నియమించడం సరికాదన్నారు. దేవాలయాలలో ముస్లింలను కమిటీ సభ్యులుగా తీసుకోనిపక్షంలో ముస్లిమ మేతరులను వక్ఫ్ బోర్డులో నియమించడం అన్యాయమన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుంటే చూస్తూ ఊరుకోమన్నారు. వక్ఫ్ ఆస్తులను నిర్వీర్యం చేస్తే దేశంలోని అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, మైనారిటీ, దళిత సంఘాలను కలుపుకుని సీపీఐ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ, ఇన్సాఫ్, ఏఐవైఎఫ్, ఏఐఎస?ఫ్ నాయకులు జీ.శశి కుమార్, షేక్.జమాలుల్లా, వై. సునీల్, సయ్యద్, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు...

## కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో గణపర్తి మార్కండేయులు నాయుడు 36వ వర్ధంతి - మండల నాయకుల ప్రసంగంలో ప్రజాసేవ



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు పంచాయతీ పార్క్‌లో గురువారం గంభీర వాతావరణం నెలకొంది. క్రీ.శే గణపర్తి మార్కండేయులు నాయుడు 36వ వర్ధంతి సందర్భంగా సంతాప సభ ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు కన్నీటి కళ్లతో ఆయన జ్ఞాపకాలను స్మరించారు.పాఠశాల సిబ్బంది ఆయన విద్యా సేవలను గుర్తుచేసి నివాళులు అర్పించారు.మండల నాయకులు ఆయన ప్రజాసేవా తపనను ప్రస్తావించారు. పార్టీ కార్యకర్తలు ఆయన రాజకీయ పయనాన్ని గౌరవంగా గుర్తుచేశారు.స్థానిక ప్రజలు ఆయన స్ఫూర్తిదాయక జీవితం గురించి చర్చించారు.పార్క్‌లో ఏర్పాటు చేసిన సంతాప వేదికపై పూలదండలు సమర్పించారు. ప్రసంగకర్తలు ఆయన నిజాయితీ,ధైర్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.సభలో పాల్గొన్నవారు నిశ్శబ్దంగా రెండు నిమిషాల మౌనం పాటించారు.ఆయన సమాజానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పలువురు అన్నారు.స్థానికులు ఆయన పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరుకున్నారు.వేదికపై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరి హృదయంలో ఆయన జ్ఞాపకాలు మిగిలాయి.చిట్టమూరు ప్రజల హృదయాల్లో గణపర్తి మార్కండేయులు నాయుడు శాశ్వతంగా నిలిచిపోయారు. ప్రజాసేవలో అహర్నిశలు కృషి చేసిన గణపర్తి మార్కండేయులు నాయుడు చిట్టమూరు ప్రజల హృదయాల్లో చిరస్థాయి స్ఫూర్తిగా నిలిచిపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ,మండల నాయకులు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ నియోజకవర్గ మహాసభను జయప్రదం చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

వరదయ్యపాలెం మండలంలో జనవరి 25వ తేదీ 2026 (ఆదివారం) నిర్వహించనున్న ఏఐటీయూసీ సత్యవేడు నియోజకవర్గ మహాసభను ఘనంగా జయప్రదం చేయాలని పిచ్చాటూరు మండలంలోని వివిధ రంగాల కార్మిక వర్గాలకు ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆటో కార్మికులు, గ్రీన్ అంబాసిడర్స్, ఆశ కార్యకర్తలు, మిడ్ డే మీల్స్ స్కావెంజర్స్, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్, అమాలి కార్మికులు, వీధివిక్రయిదారులు, ప్లంబర్స్ తదితర కార్మికులను మహాసభకు హాజరుకావాలని ఆహ్వానించారు. కార్మికుల సమస్యలు, హక్కులు, జీవనోపాధి భద్రత వంటి అంశాలపై ఈ మహాసభలో విస్తృతంగా చర్చ జరుగుతుందని తెలిపారు. ఏఐటీయూసీ సత్యవేడు నియోజకవర్గ నాయకులు సుభాష్, అన్నాదొరై, ముని చంద్ర తదితరులు హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్మిక వర్గ ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు..ఈ సందర్భంగా ఆటో కార్మికులు, గ్రీన్ అంబాసిడర్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభ విజయానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకలు ముఖ్య అతిథిగా బొజ్జల రిషిత రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి – తొట్టంబేడు

నేటి సాయంత్రం 4 గంటలకు మన శ్రీకాళహస్తి శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే సూచన మేరకుతొట్టంబేడు మండలం పిల్ల మేడు పంచాయతీ లోని ఎస్టీ కాలనీ నందు మన జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా పిల్లమేడు ఎస్టి కాలనీ యందు జన్మదిన వేడుకలు జరుపబడును ఈ సందర్భంగా బృందమ్మ బొజ్జల రిషిత రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని నిరుపేదలైన గిరిజన పుత్రులు 60 కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపడతారు ,ఈ కార్యక్రమంలో మండల అధికారులు సీనియర్ నాయకులు ,కార్యకర్తలు ,మండల నాయకులు మండల మహిళలు,గ్రామ,వార్డు కార్యకర్తలు పాల్గొనాలని తెలియజేశారు.

## శ్రీ పల్లికొండేశ్వరాలయంలో 28న మహా రథం ప్రతిష్ట (కుంభాభిషేకం)



ప్రజాభూమి ప్రతినిధి, నాగలాపురం

నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 17 వరకు మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని ధర్మకర్తల మండలి చైర్మన్ డి. పద్మనాభ రాజు తెలిపారు. ఈ మహాశివరాత్రి మహోత్సవాలలో ఏడవ రోజు రథోత్సవం నిర్వహించాలని పాలకమండలి సభ్యులు ఆమోదించారు. ఇందులో భాగంగా సురుటుపల్లిలో నూతనంగా తయారుచేసిన మహా రథం ప్రతిష్ట(కుంభాభిషేకం) ఈనెల 28వ తేదీన జరుగుతుందని ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు తెలిపారు. రథోత్సవం జరపడానికి వీలుగా ఆలయం చుట్టూ సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మహారథ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, పాలకమండలి సభ్యులు, ఈవో లత కోరారు

## ప్రజలకు హెచ్ఐవి, ఎయిడ్స్, టీబీ పై అవగాహనా కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి – బి.ఎన్ కండ్రిగా

స్టెప్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బి.ఎన్ కండ్రిగలోని నిరుపాకకోట గ్రామంలో ప్రజలకు హెచ్ఐవి మరియు ఎయిడ్స్, టీబీ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించి పరీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి.ఎన్ కండ్రిగా పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ..హెచ్ఐవి వ్యాప్తి కారణాలు, నిరోధక చర్యలు, సుఖ వ్యాధులు ప్రభావం వలన కలిగే సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టెప్స్ ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్, ఏ.ఎన్.ఎం లు మోనిక, అనురాధ, అనూష, అవుట్ రీచ్ వర్కర్స్ దేవేంద్ర, కళావతి, బుజ్జమ్మ పాల్గొన్నారు...

## నేడు మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పిచ్చాటూరు లో జరుపనున్నట్లు ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి వెల్లడించారు. ఉదయం 11 గంటలకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరగనున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని పుట్టిన రోజు కేక్ కట్ చేయడం తో పాటు పేదలకు అన్నదానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కూటమి పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు

## నేడు నాగలాపురంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి, నాగలాపురం

నాగలాపురం టవర్ క్లాక్ కూడలి వద్ద శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సత్య వేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని టిడిపి ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవులు ఉన్నవారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు , టిడిపి అభిమానులు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవు-శ్రీ సిటీ ఎస్ఐ ప్రియాంక



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ పరిధి కేవీపీ పురం, రాచకండ్రిగ వద్ద శ్రీసిటీ ఎస్ఐ ప్రియాంక వారి సిబ్బందితో వాహన తనిఖీలు



నిర్వహించారు. హెల్మెట్ లేని వాహన దారులకు అపారాద రుసుము విధిస్తూ ప్రయాణికులకు రోడ్డు బద్రత నియమాల ప్రణాళికలా గురించి ప్రయాణికులకు అవగాహనా కల్పించారు. ద్విచక్ర వాహన దారులు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ..ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని క్షేమంగా వారి వారి గమ్యలకు సురక్షితంగా చేరుకోవాలని ప్రయాణికులకు శ్రీ సిటీ ఎస్ఐ ప్రియాంక సూచించారు...

## గోవింద భక్తులకు అన్నదానం



ప్రజాభూమిప్రతినిధి – నగరి

మున్సిపల్ పరిధి రాజీవ్‌నగర్ సమీపం గల గ్రామ దేవత సామాలమ్మ ఆలయం వద్ద వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గోవింద భక్తులకు అన్నదానం చేశారు. తమిళనాడు, విళుపురం పొన్నాంగుప్పం నుంచి అధిక సంఖ్యలో పాదయాత్రగా విచ్చేసిన భక్తులకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పన్నెండేళ్లుగా పాదయాత్ర చేస్తున్నట్లు గోవింద భక్తులు వెల్లడించారు.

## రబీ సాగుకు ఇబ్బందులు లేకుండా పీఏబీఆర్ కుడికాలువ ద్వారా

# చెరువులకు పూర్తి స్థాయిలో నీటి విడుదల

### ధర్మవరం నియోజకవర్గంలోని అన్ని చెరువుల నింపుదలే లక్ష్యం అధికారులుచెరువుల నింపుదలపై పూర్తి స్థాయిలో కృషి చేస్తాం: నీటిపారుదల అధికారులు





ప్రజాభూమి, ధర్మవరం

సాగు నీటి దృష్ట్యా ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి విడుదలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా ధర్మవరం, బత్తల పల్లి, తాడిమర్రి, కనగానపల్లి, కూడేరు మండలాల్లోని మొత్తం 42 చెరువులకు నీరు అందించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగా చివరి చెరువుకు ముందుగా నీరు చేరేలా, మొదటి చెరువులకు అనంతరం విడుదల చేయాలన్న స్పష్టమైన సూచనలు చేశారు. పీఏబీఆర్ వద్ద నుంచి సుమారు 114 కిలోమీటర్ల మేర నీరు ప్రవహిస్తే తప్ప చివరి చెరువుకు చేరదన్న వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని, నీటి విడుదలను జాగ్రత్తగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. కాలువకు ఎక్కడా గండ్లు వేయకుండా హెచ్చరికలు జారీ చేయాలని, అలాగే నీటి చౌర్యం జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

పీఏబీఆర్ కుడికాలువ వెంట పోలీసుల ద్వారా గస్తీ నిర్వహించడంతో పాటు, కాలువ నిర్వహణను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లోని చెరువులను ముందుగానే నింపడం ప్రథమ ధ్యేయంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ అంశాలపై అనంతపురం జిల్లా కలెక్టర్, అనంతపురం జిల్లా ఎస్పీ, ఎస్ఈ హెచ్చెల్సీ, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి గారు విస్తృతంగా చర్చించారు. నీటి వనరుల అందుబాటు, పంపిణీ విధానం, కాలువ నిర్వహణ, భద్రత వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నీటిపారుదల అధికారులు పీఏబీఆర్ కుడికాలువ వెంట పరిశీలనలు చేపట్టి పీఏబీఆర్ డ్యాం వరకు క్షేత్రస్థాయిలో పర్యటన నిర్వహించారు. ఈ పరిశీలనలో ఎస్ఈ హెచ్చెల్సీ సుధాకర్, ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రాధాకృష్ణ, ఏ.ఈ శివ శంకర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న అన్ని చెరువులను నింపే దిశగా పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

ప్రభుత్వం రైతుల సాగునీటి అవసరాలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, ప్రతి పంట సాగు విజయవంతం అయ్యేలా అన్ని చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు, డీ.చెర్లోపల్లి నారాయణస్వామి, వెంకటేష్ చౌదరి, వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బుల్లెట్ టైమ్స్ న్యూస్ మాస పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్యాం కుమార్

### సమాజ అభివృద్ధి బలమైనది పత్రిక వ్యవస్థ పునాది

### ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పత్రికలు

### అవినీతిని నిర్భయంగా బయట పెట్టగల సామర్థ్యం ఒక పత్రికకు మాత్రమే

ప్రజా భూమి, ధర్మవరం

సమాజం బాగుండాలంటే పత్రిక వ్యవస్థ బాగుండాలని, ప్రజలకు–ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే మీడియా వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం సజావుగా నడుస్తుందని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ కుమార్ స్పష్టం చేశారు.ప్రజల నమ్మకాన్ని మూల ధనంగా చేసుకుని వార్తా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని, బుల్లెట్ టైమ్స్ న్యూస్ మాసపత్రిక 2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని సంక్రాంతి కానుకగా కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. వాస్తవాలకు అద్దం పట్టే మాస పత్రికలకే ప్రజల ఆదరణ. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ......ప్రజల మధ్య బలంగా నిలిచే వార్తా పత్రికలు, మాస పత్రికలు కాలాన్ని తట్టుకుని నిలుస్తాయని అన్నారు. వార్తల ప్రచురణలో వాస్తవబద్ధత, విశ్లేషణాత్మకత, బాధ్యతాయుతమైన దృక్పథంతో ముందుకు సాగుతున్న పత్రికలకే ప్రజల ఆదరణ ఉంటుందన్నారు. పత్రికా రంగంలో 10 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన ఎడిటర్ గురు ప్రసాద్ ( గోల్డ్ ప్రసాద్) ఆధ్వర్యంలో ఆర్ ఎన్ ఐ అనుమతులతో వెలుబడుతున్న బుల్లెట్ టైమ్స్ న్యూస్ మాస పత్రిక,తమదైన శైలితో ప్రత్యేక గుర్తింపు సాధించాలని ప్రశంసించారు.2026 మాసపత్రిక ముద్రణ కూడా చూడముచ్చటగా, ఆలోచనాత్మకంగా రూపొందించబడిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ టైమ్స్ న్యూస్ ఎడిటర్ గురు ప్రసాద్ (గోల్డ్ ప్రసాద్), సీనియర్ పాత్రికేయులు సూర్య పత్రిక శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి జీవి నారాయణ, అనంత జనశక్తి శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి బిల్లే. జయశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునః ప్రారంభనకు కృషి చేయండి

- గండి దేవస్థానం చైర్మన్ కావలి క్రిష్ణతేజ
- పదవి కాలం పూర్తేన సందర్భంగా సమావేశం



ప్రజాభూమి,చక్రాయపేట

రాయలసీమ జిల్లాలల్లోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి సంబంధించి ఆలయ పునః ప్రారంభనకు ప్రభుత్వం కృషి చేయాలని గండి దేవస్థానం చైర్మన్ కావలి క్రిష్ణతేజ అన్నారు. గురువారం గండి దేవస్థానంలోని కార్యాలయంలో తన చైర్మన్ పదవి కాలం పూర్తేన సందర్భంగా పాలక మండలి సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్ల కాలం నుంచి పాలక మండలి చైర్మన్ గా దేవుని సేవ చేసే అవకాశం కల్పించిన మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

గత ప్రభుత్వంలో గండిక్షేత్రం నందు భక్తులకు నిత్యాన్నదానం మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఏర్పాటు కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఆ నిత్యాన్నదానానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రూ.18 లక్షలు తన సొంత నిధులు అందజేశారన్నారు. అంతేకాకుండా భక్తుల సౌకర్యార్థం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణమునకు జిల్లా పరిషత్ నిధుల ద్వారా రూ.25 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. త్వరితగతిన ఆ పనులు పూర్తి చేయాలని కోరారు. ఇటివల గండిక్షేత్రంలో పనిచేస్తున్న నలుగురు హౌస్ కీపింగ్ సిబ్బందిని తొలగించడం దారుణమన్నారు. పొట్ట కూటి కోసం పని చేస్తున్న వారిని పార్టీలకు అంటగట్టడం సరైంది కాదన్నారు. వీరిని తిరిగి విధుల్లోకి తీసుకుని న్యాయం చేయాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో గండి దేవస్థానం పునః నిర్మాణ పనులకీ దాదాపు రూ.22 కోట్లు నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టినప్పటికీ ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో ప్రారంభించక పోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో గండి దేవస్థానం పాలక మండలి సభ్యులు చక్రపాణి రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి మరియు గోపాల్ నాయక్ పాల్గొన్నారు.



## యువనేత లోకేష్ పేరిట అన్నదానానికి రూ.44 లక్షల విరాళం

### అభిమానాన్ని చాటుకున్న భాష్యం రామకృష్ణ

ప్రజాభూమి అమరావతి:

యువనేత నారా లోకేష్ జన్మ దినాన్ని ఘనంగా నిర్వహించేందుకు తెలుగు రాష్ట్రాల్లోని ఆయన సన్నిహితులు, అభిమానులు సిద్ధమయ్యారు. వివిధ రూపాల్లో ఆయనపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ యువనేత లోకేష్ పేరిట తిరుమలలో ఒకరోజు అన్నదానానికి రూ.44 లక్షల విరాళాన్ని అందజేశారు.



## కళాశాలల నిర్వహణలో భోదనేతర సిబ్బంది సేవలే కీలకం

### -యన్.యస్.పి.ఆర్ కళాశాలలో రెండు రోజుల వర్క్ షాప్ ప్రారంభం

### -హాజరైన ఉన్నత విద్యా శాఖ ఆర్జేడి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కళాశాలలో నిర్వహణలో బోధనేతర సిబ్బంది సేవలు ఎంతో కీలకమని ఉన్నత విద్యా శాఖ ఆర్జేడి డాక్టర్ కే. జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన జోన్ -4 జిల్లాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బోధ నేతర సిబ్బందికి "కార్యా లయ నిర్వహణ - వ్యక్తిగత అభివృద్ధి" అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జ్ఞానేశ్వర్ హాజరై ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, బోధనేతర సిబ్బంది వ్యవస్థలోమారుతున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యాల్ని పెంపొందించుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని కార్యాలయ నిర్వహణలో అత్యుత్తమ ప్రగతికి కృషి చేయాలన్నారు. అధ్యాపకులకు, కార్యాలయాలకు సంబంధించిన డాక్యుమెంట్ల నిర్వహణ, సర్వీస్ రూల్స్ పెన్షన్ తదితర విషయాలపై పూర్తి పట్టు సాధించాలన్నారు.

విద్యార్థుల సేవలకై కూడా అంకితభావంతో కృషి చేయాలన్నారు. జోన్ -4 లోని జిల్లాల డిగ్రీ కళాశాలల బోధినేతర సిబ్బందికి మొదటిసారిగా ఇలాంటి వర్క్ షాప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. తదనంతరం కళాశాల రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరించారు. ప్రారంభోత్సవం తర్వాత,జ్యోతి ప్రజ్జలన అనంతరం విశ్రాంత పరిపాలన అధికారులు పి. జయ చంద్రుడు, జే.శ్రీనివాసులు కార్యాలయాల నిర్వహణ సర్వీస్ రూల్స్ పై ప్రసంగించారు. ఇందులో భాగంగా ఆర్జేడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జీ.వెంకటేశులు, పీఎం ఉషా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ బీ. నరసింహులు జోన్ -4 జిల్లాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఏవోలు, సూపరింటెండెంట్ లు, సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఆప్కోలో అమ్మకాలు పెంచండి:రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

ప్రజాభూమి అమరావతి:

వినియోగదారులకు కావాల్సిన వస్త్రాలు ఆప్కో షో రూమ్ ల్లో అందుబాటులో ఉంచుతూ, అమ్మకాలు పెంచాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం మూడో బ్లాక్ లో ఉన్న ఆప్కో, లేపాక్షి అవుట్ లెట్లను మంత్రి సవిత గురువారం సందర్శించారు. రికార్డులను పరిశీలించి, చేనేత వస్త్రాలు, హస్త కళారూపాల అమ్మకాలపై ఆరా తీశారు. అమ్మకానికి పెట్టిన చేనేత వస్త్రాలను, హస్త కళారూపాలు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సచివాలయ ఉద్యోగులు, సందర్శకుల అభిరుచుల మేరకు చేనేత వస్త్రాలను అందుబాటులో ఉంచాలన్నారు. షర్ట్స్, నైటీ, ఇతర రెడీమేడ్ చేనేత వస్త్రాలను, హస్త కళారూపాలను ఆకట్టుకునేలా ప్రదర్శనకు పెట్టాలన్నారు. హస్త కళా రూపాల డిస్కౌంట్ సేల్స్ పైనా డిస్ ప్లే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగ సమయంలో ఎంతమేర అమ్మకాలు జరిగియో అడిగి తెలుసుకున్నారు. ఆప్కో, లేపాక్షిలో అమ్మకాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. మంత్రి వెంట బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖాధికారులు, పలువురు కూటమి నాయకులు ఉన్నారు.

## బడ్జెట్ను ఆమోదించిన జెడ్పీ పాలకవర్గం..


### జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల ప్రతి హారిక అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశాలు..

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

గురువారం జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, వైస్ చైర్ పర్సన్ గరికిపాటి శ్రీదేవి అధ్యక్షతన స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. సమావేశంలో ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజాపరిషత్ పాలకవర్గం 2025–26 సంవత్సర సవరణ బడ్జెట్, అదేవిధంగా 2026–27 సంవత్సర అంచనాల బడ్జెట్ను ఆమోదించారు.కృష్ణా జిల్లా ప్రజా పరిషత్, 2025-26 సంవత్సర సవరణ బడ్జెట్ అంచనా ప్రారంభ నిల్వ రూ.143,97,36,614 కాగా ఆదాయము అంచనా రూ.817,82,04,492 గాను ఖర్చు అంచనా రూ.841,44,99,492 కాగా ముగింపు నిల్వ అంచనా రూ.120,34,41,614 గా చూపారు.అదేవిధంగా 2026-27 సంవత్సర బడ్జెట్ అంచనా ప్రారంభ నిల్వ రూ.120,34,41,614 కాగా ఆదాయము అంచనా రూ.2140,12,78,469 గాను ఖర్చు అంచనా రూ.2123,99,95,149 కాగా ముగింపు నిల్వ అంచనా రూ.136,47,25,114 గా చూపించారు.తొలుత జరిగిన స్థాయి సంఘ సమావేశాల్లో విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, సాంఘిక సంక్షేమం, స్త్రీ సంక్షేమం రక్షణ, ప్లానింగ్ ఆర్థికం, పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో ఆయా అంశాలపై సభ్యులు సమస్యలను లేవనెత్తగా సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు.మొవ్వ మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు సరైన ప్రత్యామ్నాయం చూపకుండా ఉన్న వసతి భవనాన్ని కూల్చివేశారని, ఈ విషయంలో ఆ శాఖ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించారని తగిన చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు జడ్పీ సీఈఓను కోరారు.ఎన్టీఆర్ జిల్లాలోని కొంతమంది రైతులకు గత సంవత్సర ఖరీఫ్ ధాన్యం సేకరణకు సంబంధించిన రవాణా చార్జీలు ఇప్పటికీ చెల్లించలేదని కొంతమంది సభ్యులు సమస్యలు లేవనెత్తగా, అట్టి రైతుల జాబితాను సమర్పించాలని దాని ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ తెలిపారు. దాల్వ పంట లేక కృత్తివెన్ను మండలంలో చాలా పొలాలు చౌడు భూములుగా మారుతున్నాయని, అందుకు ప్రత్యామ్నాయ అనువైన పంటలు వేసుకునేందుకు రైతులకు అవగాహన కల్పించలేదని మండల జడ్పీటీసీ సభ్యురాలు మైలా రత్నకుమారి అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా మండలంలోని చినగొల్లపాలెం గ్రామానికి తాగునీరు అందడం లేదని, వచ్చే వేసవి నాటికి ఈ సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని, ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. కంచికచర్ల మండలంలో సైతం మంచినీటి పైపులు తుప్పు పట్టి పాడైపోయాయని, సరిగా నీటి సరఫరా జరగడంలేదని, మరమ్మతులు చేపట్టాలని ఆ మండల సభ్యురాలు సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చారు.ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం, తిరువూరు, నూజివీడు మండలాల్లో అత్యధికంగా మామిడి సాగు చేస్తున్నారని, అయితే నకిలీ పురుగు మందులతో రైతులు మోసపోతున్నారని, సంబంధిత అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా యూరియా కొరత లేకుండా చూడాలని సభ్యులు కోరారు.తమ సమస్యలను చెప్పుకునేందుకు జెడ్పీ సమావేశాలకు ఏలూరు జిల్లాకు చెందిన అధికారులు హాజరుకావడం లేదని, ప్రతిసారి ఇలాగే జరుగుతోందని, ఇకనైనా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారిక సమావేశాలకు అధికారులు ఇప్పటికీ ప్రోటోకాల్ పాటించడం లేదని పలువురు సభ్యులు జెడ్పీ సీఈవో దృష్టికి తెచ్చి అసహనం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించాలని పై అధికారులు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ కిందిస్థాయి అధికారులు ఆదేశాలు పాటించడం లేదని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.రూ. 1.25 కోట్ల వ్యయంతో జిల్లా పరిషత్ సమావేశపు మందిరం, చైర్ పర్సన్ చాంబర్, సీఈవో ఛాంబర్, మరుగుదొడ్లు తదితర విభాగాలను ఆధునికరించేందుకు బడ్జెట్ కేటాయించామని, అందుకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయని జడ్పీ చైర్పర్సన్ ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, బందరు ఇన్చార్జి ఆర్డీవో పోతురాజు, వివిధ ప్రభుత్వ శాఖల ఉమ్మడి కృష్ణా జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేను 2018లోనే ప్రారంభించిన టీడీపీ ప్రభుత్వం :మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాభూమి అమరావతి:



అబద్దాలను అలవాటుగా చేసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి భూములు, రీ సర్వేపై అసత్యపు విషం కక్కారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వేను 2018లోనే జగ్గయ్య పేట మండలం తక్కెళ్లపాడు గ్రామంలో టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. అప్పుడే రీ సర్వేను అత్యాధునిక టెక్నాలజీతో చేసేందుకు ఆర్వోఆర్ చట్టంలో మార్పులు తీసుకువస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పారు. కానీ జగన్ రెడ్డి మాత్రం తానే రీ సర్వేను కనిపెట్టినట్లు క్రిమినల్ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత జగన్ కు లేదన్నారు. చంద్రబాబు కాలిగోటి కూడా జగన్ సరిపోడన్నారు. వైసీపీ ప్రభుత్వం రీ సర్వేను పూర్తిగా తప్పుల తడకగా నిర్వహించిందని, అందుకే ప్రజలు రీ సర్వే పై తమ ప్రభుత్వానికి 2.7 లక్షల ఫిర్యాదులు చేశారని చెప్పారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను అడ్డం పెట్టుకొని ప్రజల భూములను భక్షించేందుకు వీలుగా రీ సర్వేను నీరు కార్చారన్నారు. అందువల్లే గత ప్రభుత్వ రెవెన్యూ పాపాలపై 70 శాతం ప్రజల నుండి తమకు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ నేతలకు భూములు అమ్మనివారని బెదిరించేందుకు ఆ భూములన్నీ 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం భారీ స్తాయిలో భూ సంస్కరణలను అమలు చేస్తోందని, రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసి 22ఎ భూములను చాలా వరకు నిషేధిత జాబితా నుండి తొలగించిందని చెప్పారు. జగన్ రెడ్డి క్రెడిట్ మాకు అక్కర్లేదు చంద్రబాబు 8 పదుల వయస్సులోనూ ప్రజా సంక్షేమం కోసం కష్టపడుతున్నారని, ఇప్పుడు కూడా దావోస్ లో రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, అదీ ఆయన క్రెడిట్ అని అన్నారు. అయితే గులకరాయి, కోడి కత్తి, బాబాయి గొడ్డలి లాంటివి జగన్ రెడ్డి క్రెడిట్ అని, ఆ క్రెడిట్ తమకు అస్సలు అక్కర్లేదని అన్నారు. తమకు అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజం కోసం పనిచేయడమే తమ నాయకుని లక్ష్యమని అన్నారు. నీ బొమ్మల పిచ్చి కోసం ప్రజాధనం ఖర్చు చేస్తావా? జగన్ రెడ్డి తన ప్రచార పిచ్చి కోసం సర్వే రాళ్లపై, పాస్ పుస్తకాలపై తన బొమ్మలు ముద్రించుకునేందుకు 700 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసారని అన్నారు. ప్రజా ధనాన్ని సొంత ప్రచారం కోసం ఖర్చు చేసే అధికారం జగన్ కు ఎక్కడదని ప్రశ్నించారు. పాస్ పుస్తకాలను కూడా తప్పుల తడకగా ప్రచురించారని, తన బొమ్మ, భూమికి సంబంధించిన ఒకటి రెండు వివరాలు తప్ప ఏ ఒక్కటీ అందులో సరిగ్గా లేదని అన్నారు. తాము రాజముద్రతో పాస్ పుస్తకం ఇచ్చామని, అందులో దాదాపు 15కు పైగా భద్రతా అంశాలను జోడించి ఇచ్చామని చెప్పారు. అర్బన్ ప్రాంతం లో భూముల విలువకు, రిజిస్ట్రేషన్ విలువకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉన్న చోట రేట్ల పెంపుదలపై కసరత్తు చేస్తున్నామని, ఇంకా ఒక నిర్ణయం తీసుకోలేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి

శుక్రవారం 23, జనవరి 2026

# జనవరి 28తేది న రాజమహేంద్రవరంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ పర్యటన

- ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఫిర్యాదుల స్వీకరణ
- మధ్యాహ్నం 2 గంటల నుంచి కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష సమావేశం
- ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్





ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ గౌరవ చైర్మన్ కే.ఎస్. జవహర్ జనవరి 28న తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో పర్యటించనున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన ప్రజల నుంచి అర్జీల స్వీకరణతో పాటు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. చట్టంలోని సెక్షన్--12 ప్రకారం గత ఐదు సంవత్సరాలుగా షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి అమలవుతున్న చట్టపరమైన నిబంధనలు, సంక్షేమ పథకాల అమలు స్థితిగతులపై కమిషన్ సమీక్ష చేయనుంది. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ (అట్రాసిటీస్ నివారణ) చట్టం--1989, పౌర హక్కుల పరిరక్షణ చట్టం-1955 అమలు, ఎస్సీలకు సంబంధించిన భూ సమస్యలు, రిజర్వేషన్ అమలు, అందిన ఫిర్యాదుల పరిష్కారం, కమిషన్‌కు ఏటీఆర్‌ల సమర్పణ, జిల్లా--డివిజనల్ స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనవరి 28న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు రాజమహేంద్రవరం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించనున్నారు. అనంతరం అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి కలెక్టర్ కార్యాలయం, బొమ్మూరు లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ఓఆర్, బ్యాక్‌లాగ్ ఖాళీలు, వివిధ శాఖల్లో అమలవుతున్న ఎస్సీ సంక్షేమ పథకాల పురోగతి వంటి అంశాలపై చర్చ జరగనుందని మేఘా స్వరూప్ తెలిపారు. ఈ సమావేశానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టి, సంబంధిత రికార్డులు, గణాంకాలతో జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ఆదేశించారు.

## ప్రక్కిలంక మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవాలకు శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామ దేవత మావుళ్ళమ్మకు ఏటా మాఘ మాసం లో చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా, జనవరి 31, ఫిబ్రవరి 1,2 తేదీలలో చండి హోమం నిర్వహిస్తున్నట్లు మావుళ్ళమ్మ కమిటీ వెల్లడించింది. దీనిలో భాగంగా గురువారం పందిరి రాట, ముహూర్తం చేశారు. గ్రామ మహిళలు పెద్దలు విచ్చేసారు. 31 న లక్ష కుంకుమార్చన, సహస్ర కలువార్చన, చండి పారాయణ, రెండవ రోజు అమ్మవారి గ్రామ బలి హారణ, ఆదివారం జలభిషేకం, అమ్మవారికి సారె, చండి హోమం, గరగ నృత్యాలు, రథ యాత్ర, బుట్టబొమ్మలు, చివరి రోజున అన్నదానం జరుపుతామని తెలిపారు. భక్తులు అంతా హాజరు కావాలని కోరారు.

## ఈ పంటను నమోదు చేయించుకోవాలి ప్రతి ఒక్కరు

- వ్యవసాయాన్ని లాబాసాటుగా మార్చుకోవాలి
- ఎరువులు పురుగు మందులు ఖర్చు తగ్గించుకోవాలి



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ భాషా మండలంలో గల కామవరపుకోట, గుంటుపల్లి మొదలగు గ్రామాలలో వరి మరియు మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజను లో ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. మొక్కజొన్న మరియు వరి పంట సాగు చేయు రైతులు సస్య రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎరువుల యాజమాన్యంలో రైతులు సూచించిన మోతాదు మేరకు మాత్రమే ఎరువులు వినియోగించాలని తెలిపారు. మరీ ముఖ్యంగా యూరియా ఎరువులు తక్కువగా వినియోగించుట ద్వారా పంటలు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా కలిగి ఉంటాయని తద్వారా పురుగుమందుల వినియోగం తగ్గి ఖర్చు తగ్గుతుందని తెలిపారు. వ్యవసాయంలో ఖర్చును తగ్గించుకోవటం చాలా ముఖ్యమని తద్వారా రైతుకు నికర ఆదాయం ఎక్కువగా మిగులుతుందని తెలిపారు. కావున రైతులు తప్పనిసరిగా వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు మరియు వ్యవసాయ గ్రామ, రైతు సోదరులు గుడ్డేటి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ గారు పలువురు పాల్గొన్నారు.

### వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ని

# రెగ్యులర్ చేయించేలా ఎమ్మెల్యేకి వినతి పత్రం..

### అసెంబ్లీలో మాట్లాడతానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే శిరీష దేవి



ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండలంలో పైరేట్ ఇచ్చిన ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి కి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలనీ యం ఎల్ ఏ మిరియాల శిరీష దేవి కి వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. వినతి పత్రాన్ని అందించిన అనంతరం యం ఎల్ ఏ తో ఉద్యోగులు మాట్లాడుతూ డిఎస్సీ ద్వారా మెరిట్ మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి మమ్మల్ని రెగ్యులర్ ఉద్యోగుల స్థానం లో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా తీసుకోవడం జరిగింది అప్పటి నుంచి ఇప్పటి వరకు 10 సంవత్సరాలు గడిచిన రెగ్యులర్ చెయ్యలేదు చాలి చాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న పరిస్థితులు ఉన్నాయి ఆర్థిక పరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది, వయస్సు రీత్యా అందరు 45 సంవత్సరాలు వయస్సు దాటిపోతుంది ఇంకా రెగ్యులర్ చేయకపోతే మా పరిస్తితి ఎలా అని ప్రశ్నించారు అత్యవసర డిపార్ట్మెంట్ లో పని చేస్తున్నా మమ్మల్ని త్వరగా రెగ్యులర్ చూపించేలా అసెంబ్లీలో మాట్లాడి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయించేల,చర్యలు తీసుకొనేలా ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని కోరడం జరిగింది సమస్యలు విన్న అనంతరం యం ఎల్ ఏ సానుకూలంగా స్పందించి నా తరుపున అసెంబ్లీలో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే వివిధ హాస్పిటల్స్ లలో పని చేస్తున్న శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను కూడా యం ఎల్ ఏ కి వివరించడం జరిగింది యం ఎల్ ఏ సానుకూలంగా స్పందించి పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, పి దేవి లక్ష్మీ ప్రసన్న కుమారి, కె రాజేశ్వరి, వై అనసూర్య, పి రాజమణి, కె జోగారావు, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రూ.60లక్షలతో మాణిక్యాంబ వారి గర్భాలయంలో బంగారు తాపడం.

### 310 గ్రాములు బంగారం,150 గ్రాములు వెండి,95 కేజీల రాగి వినియోగం.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ద్రాక్షారామ మాణిక్యాంబ అమ్మవారి గర్భాలయంలో స్తంభాలు, తలుపులకు రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మంచం ఆంజనేయమూర్తి, చిరంజీవి వెంకట సత్య రామ దంపతులు బహుకరించి నట్లు ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారిణి అల్లు దుర్గా భవాని తెలియజేసారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ద్రాక్షారామం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానము నందు 12వ శక్తిపీఠమైన శ్రీ మాణిక్యాంబ అమ్మవారి సన్నిధిలో రాగిపై బంగారు రేకు తాపడంతో బంగారు వాకిలిగా వెంకటాయపాలెంకు చెందిన వీరు సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో 310 గ్రాముల బంగారం 150 గ్రాములు వెండి 95 కేజీల రాగితో రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ స్వర్ణకారుకారులు ఎం అశోక్ సుందరంగా తీర్చిదిద్ది తయారు చేసినట్లు పేర్కొన్నారు.

## శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు.

### 28 నుంచి ప్రారంభం అందరూ ఆహ్వానితులే.

### కార్యనిర్వహణాధికారిణి దుర్గా భవాని.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

పంచరామ క్షేత్రాలలో ఒకటిగా అష్టాదశ మహాశక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న మహా మహిమాన్వితమైన శైవ క్షేత్రం అయినటువంటి ద్రాక్షారామ శ్రీ మాణిక్యంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవములు ఈనెల అనగా 28 వతేది బుధవారం నుండి ఫిబ్రవరి 3వ తేదీ మంగళవారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించబడును న్నట్లు ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వాహణాధికారిణి అల్లు దుర్గా భవాని తెలియజేసారు. ఈమేరకు గురువారం సాయంత్రం ద్రాక్షారామంలో స్థానిక విలేఖరులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 28 వ తారీఖున రాత్రి రోహిణి నక్షత్ర యుక్త సింహళగ్న మందు 10:17 ని.లకు సుముహూర్తమును పెద్దలు దైవజ్ఞులు నిర్ణయించినారని అలాగే 30 వ తారీఖున సదస్యం 31 వ తేదీన రథోత్సవం 1 వ తేదిన త్రిశూల చక్ర స్నానములు 2 వ తారీఖున తెప్పోత్సవం 3వ తేదీన పుష్పోత్సవం కార్యక్రమములు నిర్వహించబడనున్నట్లు తెలియజేశారు . ఈసందర్భంగా జరిగే కళ్యాణ మహోత్సవానికి అందరికీ ఆహ్వానితులేనని ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు జుత్తుక శ్రీకాంత్ శర్మ, జుత్తుక చిన్నా,కల్లేపల్లి శ్రీనివాస్ శర్మ, మద్దిరాల రాజకుమార్ శర్మ, కల్లేపల్లి గణేష్ శర్మ, ఆలయ బ్రహ్మ దేవులపల్లి ఫణి రామకృష్ణ , వేద పండితులు సామంచి రామ జోగి రాజేశ్వర శాస్త్రి , ఇంద్రకంటి రామారావు శర్మ ,వైదిక సిబ్బంది తదితర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రమణయ్యపేట జే అన్నవరం మధ్య ఉన్న ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం కోసం... ప్రాణ త్యాగానికైనా సిద్ధం

### ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోత తమ్మారావు







ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

350 గ్రామాలకు రహదారి అయినా రమణయ్యపేట - జె. అన్నవరం మధ్య ఉన్న పది కిలోమీటర్ల రహదారిని వేయడానికి అప్పటి వైసీపీ హయాంలో 28 కోట్ల 85 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ రహదారి నిర్మాణానికి 8 కల్వట్లు పళ్ళు చోట్ల సిసి రోడ్లు అదేవిధంగా 12 మీటర్ల రహదారిని నిర్మించేందుకు ప్రభుత్వం హైదరాబాద్ కు చెందిన నాగార్జున ఇన్ఫ్రాస్ట్రక్చర్కు కాంట్రాక్టు మంజూరు చేయడం జరిగింది. 2023లో ప్రారంభించిన ఈ రహదారి కేవలం అటు ఇటు మేటిన్నర మేటన్నర బెరమలం తవ్వి వాటిని వారికి నచ్చిన మట్టితో నింపి కాంట్రాక్టర్ చేతులు దులుపుకొని అప్పట్లో సుమారు 22 లక్షల రూపాయలు డ్రా చేసుకున్నట్టుగా తెలిసింది. అనంతరం మరో ఏడాది పోయిన తర్వాత అక్కడక్కడ బెలూన్స్ నిర్మాణం మిగిలి పోయి ఉంటే దాన్ని చేయడం జరిగింది. తిరిగి 2024 సంవత్సరంలో కొంతమేర ఆ బెరముల నిర్మాణం చేపట్టి కాంట్రాక్టర్ వదిలేశాడు. మళ్లీ ఏం గుర్తొచ్చిందో ఏమిటో తెలీదు గానీ జె అన్నవరానికి రమణయ్యపేటకు మధ్య నున్న ప్రస్తుతం పోలవరం జిల్లా అడ్డతీగల మండలం గొంటివానిపాలెంలో ఆర్ అండ్ బి రహదారికి కొంతమేర అటు ఇటు మురికి కాలవల నిర్మాణం చేపట్టి మధ్యంతరంగా పనులు నిలిపివేశారు. ఆరు నెలల్లో 10 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తి చేయాలి కానీ కాంట్రాక్ట్ తీసుకున్న అసలు కాంట్రాక్టు సబ్లిజికి ఇవ్వడంతో ఈ రహదారి పనులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. అక్కడికి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఆర్ అండ్ బి ఉన్నతాధికారులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రమణయ్యపేట జె.అన్నవరం ఆర్ అండ్ బి రహదారిని పరిశీలింప చేసి కాంట్రాక్టర్ ని పిలిచి త్వరగా పూర్తి చేయవలసిందిగా సూచించడం జరిగింది. ఈ నేపథ్యంలో సబ్ కాంట్రాక్టర్ తన ఐదు కోట్ల రూపాయలు ముందస్తుగా మంజూరు చేసి ఇస్తే పని పూర్తయిన వెంటనే మిగతా సొమ్మును బిల్ చేయాలని ఒప్పందం మీద ఆ సమ్మును డ్రా చేయించుకున్నారు. సొమ్ము డ్రా చేసుకున్న తర్వాత తనకు మొత్తం 14 కోట్ల రూపాయలు ప్రభుత్వ నుండి రావాల్సి ఉంది ఆసుమ్మును కూడా విత్ డ్రా చేస్తే తాను ఈ పనులు చేపడతానని చెప్పడంతో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఏం చెప్పాలో తెలియక ఏం చేయాలో కూడా తెలియక కాంట్రాక్టర్ పై చర్య తీసుకునేందుకు మూడు నోటీసులు ఇవ్వడం జరిగింది. అయినా దున్నపోతుపై వర్షపు నీరు పడ్డట్టుగా కాంట్రాక్టర్ మీ దిక్కున కాడ చెప్పుకోండి అంటూ మిగతా పనిని పూర్తి చేయకుండా చేతులు దులుపుకున్నాడు. ఇప్పుడు ఆ పనిని పూర్తి చేయాలంటే పూర్తిగా డబ్బులు డ్రా చేసి ఇవ్వాలి లేదా ఆ కాంట్రాక్ట్ చేయాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రికే సాధ్యమని స్థానిక నాయకులతోపాటు ప్రత్తిపాడు ఎమ్మెల్యే కూడా అక్కడక్కడ అన్నట్లుగా దాఖలు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో రమణయ్యపేట జె అన్నవరం ఆర్ అండ్ బి రహదారికి మోక్షం కలిగే సూచనలు కనుచూపుమేరలో కనబడకపోవడమే కాక ఈ రహదారి పై వెళ్లే సుమారు 350 గ్రామాలకు చెందిన గిరిజన ప్రజలు గత సెప్టెంబర్ లో ఒకసారి ఆందోళన కార్యక్రమం చేపట్టగా అప్పటి రంపచోడవరం సబ్ కలెక్టర్ ఈ రహదారి నిర్మాణానికి ఒక నెల రోజుల లోగా వేసేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో లోతా తమ్మా రావు చేపట్టిన ఆందోళన ఆనాడు విరమించుకోవడం జరిగింది. అధికారులు ఇచ్చిన మాట నెరవేర్చకపోవడంతో తిరిగి జనవరి 22వ తేదీన తన నేపథ్యంలో గిరిజన సంఘాలతో కూడి గొంటివానుపాలెం లో వంట వార్పు ధర్నా రాస్తారోకో భారీ ఎత్తున నిర్వహిస్తామని జనవరి 18వ తేదీన లోతా తమ్మారావు పత్రిక ప్రకటన వెలువడించారు. గురువారం మరో సారి ఆందోళన చేపట్టే పరిస్థితి నెలకొంది. ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా తమ్మారావు ఆధ్వర్యంలో జనవరి 22వ తేదీన ఆందోళన కార్యక్రమం చేపడతామని వెల్లడిచేసిన తరువాత కూటమి ప్రభుత్వం నాయకులు సిగ్గు లేకుండా పోలీస్ బందోబస్తుని బుధవారం రాత్రికి రాత్రే ఎక్కడకక్కడ పికెట్లను ఏర్పాటు చేసి ఆందోళన కారులను నిర్వరించేందుకు పూలుకుంది. ఈ రహదారి నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాన్ని ఉపగ్రహించేందుకు గిరిజన ప్రాంతాల నుండి యువకులు నాయకులు సర్పంచులు గొంటివానిపాలెం వచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని ఆ ప్రాంతానికి చేరనివ్వకుండా వారిలో భయభ్రాంతాలకు గురి చేశారు. ఇదే పరిస్థితి గత ఐదు నెలల క్రితం లోతా రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో పాల్గొన్న సుమారు 55 మంది యువకులపై అడ్డతీగల పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. గురువారం జరిగిన ఆందోళన కార్యక్రమానికి సుమారు ఒక 50 మంది లోతారామారావు నేతృత్వంలో బుధవారం రాత్రి ఈ రహదారికి సమీపంలో తుప్పల్లోనే డొంకల్లో నిద్రించి కడకి అనుకున్న ప్రాంతము కాకుండా రమణయ్యపేట అటవీ శాఖ చెక్ పోస్ట్ కి కొద్ది దూరంలో లోతా రామారావు తోపాటు రాజవొమ్మంగి జడ్పిటిసి వడుగుల ఆశా జ్యోతి కలిసి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించకుండా చేసేందుకు ఇటు ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు తో పాటు ప్రతిపాద ఎస్సై లక్ష్మీకాంతం ఏ ఆర్ పోలీస్ వర్గాలు అటు అడ్డతీగల రాజువొమ్మంగి ప్రాంతాల నుండి జే.అన్నవరం గుంటువానిపాలెం తూర్పు లక్ష్మీపురం రమణయ్యపేట సి. రాయవరం గొంటివానిపాలెం ఫారెస్ట్ చెక్ పోస్ట్ ల వద్ద భారీ బంధోబస్తుని ప్రభుత్వం ఏర్పాటు చేసి గిరిజనుల ఆందోళన గాలికి ఎగరవేసి వారిపై పోలీస్ కేసులను నమోదు చేసింది. ఎన్ని పోలీస్ కేసులు నమోదు చేసిన తమను ఎన్కౌంటర్ చేసిన రమణయ్యపేట గొంటివానిపాలెం జే అన్నవరం వరకు ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం జరిగేంత వరకు తాము ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ గిరిజనులు పడుతున్న బాధలను బాహ్య ప్రపంచానికి వెల్లడి చేస్తామని లోత రామారావు ఆశాజ్యోతి లు వెల్లడి చేశారు. వై రామవరం అడ్డతీగల ఏలేశ్వరం రాజవొమ్మంగి మండలాలకు చెందిన 350 లోతట్టు గిరిజన గ్రామాల ప్రజల ఆక్రందన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి కి పట్టలేదని వారు ప్రశ్నించారు. ఈ రహదారి నిర్మాణం అయ్యేంతవరకు తాము వామపక్షాలతో కూడి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తూనే ఉంటామని అంతేకాక త్వరలో ఆమరణ నిరాహారదీక్ష కూడా ఉపక్రమిస్తామని లోతా రామారావు ఈ సందర్భంగా వెల్లడించారు.

ఈ ఆర్ అండ్ బి రహదారి సుమారు 15 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని అప్పటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉన్నతాధికారులకు అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా ఉన్నతాధికారులకు కాకినాడ జిల్లా ఉన్నతాధికారులకు రంపచోడవరం ప్రభుత్వం ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఏ ఒక్క అధికారికి గాని రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష గాని ప్రతిపాది ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ గాని చీమకుట్టినట్లుగా కూడా లేదని వారు విమర్శించారు. తమ గిరిజన ప్రాంతాలకు చెందిన అనేక మహిళ గర్భవతులు ఈ రహదారి గుండానే ప్రయాణించే పరిస్థితుల్లో గర్భస్రావం జరిగి ఎంతోమంది చనిపోయారని, అలాగే అనేకమంది గిరిజన యువకులు ఈ రహదారిలో ఉన్న గుంతల వల్ల ప్రమాదాన్ని కి లోనై మృత్యువాత పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ పరిస్థితిని గమనించి వెంటనే ఈ రహదారి నిర్మాణానికి కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ప్రజాభూమి



## జాతీయ స్థాయి కోకో పోటీలకు ఎంపికైన పెద్దేవం విద్యార్థి

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన విద్యార్థి డి.హేమంత్ జాతీయ స్థాయి (సబ్ జూనియర్) కోకో పోటీలకు ఎంపికైనట్లు పెద్దేవం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర వెల్లడించారు. జాతీయ స్థాయి పోటీలు హర్యానా లో జనవరి 31, ఫిబ్రవరీ 1,2 తేదీలలో జరగ నున్నాయని తెలిపారు. ఏలూరు జిల్లా ముండుర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది, జాతీయ స్థాయి పోటీలకు హాజరవుతు న్నాడని, పిడి మేడం మనోజ్ఞ శిక్షణ లో జాతీయ స్థాయి పోటిలకు హాజరవుతున్న హేమంత్ ను ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ తీగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ, స్థానిక నాయకులు కోడి శంకరం, మలకపల్లి సొసైటీ ఉపాధ్య క్షులు బోడపాటి గంగరాజు, నామన బూరయ్య, కల్లూరి సుబ్రహ్మణ్యం తదితరులు అభినందించారు.

## ప్రతిభ స్కాలర్షిప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉపకార వేత్తనాలు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర్ పంచాయతీ లోని ప్రతిభా స్కాలర్షిప్ ట్రస్ట్ ప్రతి సంవత్సరం ప్రతిభ గల పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తూ వారి చదువును ప్రోత్సహిస్తుంది. అమెరికాలో స్థిరపడిన చెక్కపల్లి రమేష్ ఆర్థిక సహాయంతో ఈ ట్రస్ట్ నిర్వహించబడుతుంది.ట్రస్ట్ చైర్మన్ వరుపుల తమ్మయ్య బాబు(చిట్టిబాబు) మాట్లాడుతూ ప్రతిభ గల పేద విద్యార్థులు చదువుకి ఆటంకం కలగకుండా సహాయం చేయడం కోసం ఈ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎస్.విజయబాబు,తాళ్లూరి గొల్లాజి హాజరయి మాట్లాడుతూ ఉపకార వేతనం అందుకున్న విద్యార్థులు భవిష్యత్తులో అభివృద్ధి చెందాక అవకాశం మేరకు మిగిలిన వారికి సహాయం చేయవలెనని ఆయన గురువారం పిలుపు నిచ్చారు.ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ ఇబ్రహీం ఖాన్ మాట్లాడుతూ ఏడు మంది ఎంబిబిఎస్ విద్యార్థులకు 30 వేల చొప్పున 2 లక్షల 10 వేల రూపాయలు,ఆరుగురు బీటెక్ విద్యార్థులకు 15 వేల చొప్పున 90 వేల రూపాయలు,బిఎస్సి, బీకాం విద్యార్థులకు 4 వేల రూపాయలు ఉపకార వేతనం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్స్ జోగిరాజు, మూర్తి, విద్యార్థులు వారి తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పథకంలో అవకతవకలు

- 5 పనులకు సంబంధించి లక్షల్లో నిధులు దుర్వినియోగం అయినట్లుగా గుర్తించిన అధికారులు.
- పనులు జరిగినట్టు సరైన ఆధారం లేకుండా నగదు బదిలీ.
- సంబంధిత విషయంపై సమాధానం చెప్పడానికి నిరాకరించిన పెదపాడు మండల ఏపీఓ.
- గ్రామస్థాయి నుంచి మండల స్థాయి అధికారుల వరకు జరిగిన పనులు అవుకుతావకులు తెలియవా.



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు

పేద ప్రజలకి పట్టెడు అన్నం పెట్టే దిశగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో అపహాస్యం అవుతుంది. దీనికి గ్రామస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్ల దగ్గర నుంచి మండల స్థాయి అధికారుల వరకు నిర్వహణ లోపం ప్రధాన కారణం. అధికారులు తమకు ఎంతో కొంత ఫీల్డ్ అసిస్టెంట్ ముట్టజెప్పడంతో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళనీయకుండానే, మసిపూసి మారేడు కాయ చేస్తున్నారు. గ్రామాల్లో నిర్వహించే పనుల్లో సరైన విధివిధానాలు అమలుపరచకపోవడం, జాబ్ కార్డ్ దారుడు వచ్చినా రాకపోయినా "మనోడు లే" అన్న చందంగా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసి దాని నుంచి కమిషన్ రూపంలో రాబట్టుకోవటం నేడు పరిపాటిగా మారింది. ప్రభుత్వం ఎన్ని రకాల నియమ నిబంధనలు అమలుపరిచిన, అవి మాకు ఉపయోగపడతాయా వాటివల్ల మాకు లాభమేంటి మా పని మేము చేసుకుంటే చక్కగా కాసులు కూడా పెట్టుకోవచ్చు మాకు ఎట్లాగో మండల స్థాయి అధికారుల అండ ఉండనే ఉంది అనే విధంగా గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారు. చేసిన పని నాణ్యత లేకపోవడం కొన్ని పనులు గుర్తించిన వాటిని చెయ్యకపోయినా ఆ ప్రాంతంలో యాప్ పనిచేయటం లేదు అందుకే సంబంధిత చిత్రాలను చూపించలేకపోతున్నామనేది సహజంగా వినపడుతుంది. జరిగిన పనులను నిర్ధారణ జరిగే క్రమంలో విధులు నిర్వహించే అధికారులు పని జరిగిన ప్రాంతాల్లో పని జరగనట్లు గుర్తించిన వారికి ఎంతో కొంత ముట్టజెప్పడంతో సమస్యను గ్రామస్థాయిలోనే సర్దుబాటు చేసేస్తున్నారు. అధికారులు గ్రామాల్లో గతంలో జరిగిన ఉపాధి హామీ పనులలో జరిగిన అవకతవకలను బహిర్గతం చేసిన మండల స్థాయి అధికారులు మళ్లీ ఇటువంటి పొరపాటు జరగకుండా చూస్తామని చెప్తున్నారే గాని, జరిగిన పనిలో ప్రభుత్వ సొమ్ము ఎంత దుర్వినియోగం అయింది, అందుకు ఎవరెవరు కారణం అధికారికంగా చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడా కనబడడం లేదు. తాజాగా ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో అధికారులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి గ్రామస్థాయిలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం రసాభాసగా సాగింది. రైతులు సమావేశంలో పాల్గొని మా పంట పొలాల ప్రాంతాల్లో ఉన్న బోధలను పూడిక తీసినట్లుగా ఫోటోలు తీశారే కానీ పనులు జరగలేదు అని అధికారులకు తెలియజేశారు. గ్రామంలో జరిగిన అనేక పనులకు సంబంధించి అధికారులకు ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అయింది. దీనికి సంబంధించిన మండల ఏపీఓ సమాధానం చెప్పటంలో కాలయాపన చేయడం తప్ప, రైతులకు సరైన సమాధానం చెప్పడంలో విఫలం చెందారు. దీంతో ఆ ప్రాంతంలో గందరగోళం ఏర్పడింది. గ్రామాల్లో పనులు చేసిన వారి కన్నా చేయని వారికి పనిరోజులు ఎక్కువ కల్పించారన్న అభియోగాలు కూడా ఈ ఈ సమావేశంలో అధికారుల ముందు బహిర్గతమయ్యాయి. ఏ మాటకైనా అధికారులు ప్రభుత్వం ఆయా యాప్ పెట్టింది. ఈ యాప్ పెట్టింది. మేము దాన్ని ఫాలో అవుతున్నామన్నారే గాని జరిగిన పనుల్లో ఎంతవరకు ప్రభుత్వ విధి విధానాల బట్టి నిర్వహించడం జరిగింది. వాటి నాణ్యత ఎంతవరకు ఉంది. అసలు ఆ పని జరిగిందా లేదా అనే ప్రశ్నలకు అక్కడ ఉన్న అధికారులు ఎవరూ సరైన సమాధానం చెప్పలేదు. ప్రభుత్వం పేద ప్రజలకు వాళ్ళ అభివృద్ధికి సంబంధించి ఉపయోగించే పని దినాలు పక్కదారి పట్టి ఫీల్డ్ అసిస్టెంట్లకు మండల స్థాయి అధికారులకు కాసులు వర్షం కురిపిస్తుండటంలో అతిశయోక్తి లేదు. సమావేశంలో అనేకమంది మాకు ఇన్ని రోజులు రావాలి అన్ని రోజులు రావాలి పని డబ్బులు అన్నారే గాని మాకు పూర్తిగా అందుతున్నాయి అన్న విషయం వినపడలేదు. ప్రజల నుంచి ఎన్ని తిరస్కరణలు ఎదురైనా మండల పిఆరచవతీతీచ మాత్రం మేము చూస్తాము చేస్తామన్నారే గాని దుర్వినియోగమైన డబ్బులు ఎంత. ఆ ప్రాంతాల్లో ఏ ఏ పని నిమిత్తం దుర్వినియోగమయ్యాయి. వాటి వివరాలు తెలపడానికి మండల పిఆరచవతీతీచ నిరాకరించారు. జరిగిన గ్రామ సభకు సంబంధించి, నిధుల దుర్వినియోగమైన గుర్తించిన పనుల గురించి సమగ్ర నివేదిక ఉన్నతాధికారులకు ఇస్తారో లేదో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అయిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతం చెయ్యాలి

- మిగిలి ఉన్న నిధులు జనవరి 31వ తేదీ లోగా వెచ్చించాలి, లేకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధులు సక్రమంగా మంజూరు కావు.
- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం కేంద్ర ప్రభుత్వ ద్వారా మంజూరు అయిన 30 స్కీములుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖలు వారీగా కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన నిధులు, ఇప్పుడు వరకు చేసిన ఖర్చు, మిగిలి ఉన్న నిధులు అడిగి తెలుసుకుని అవి జనవరి 31వ తేదీ లోగా వెచ్చించి పనులు పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అయిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతం చేసి, మిగిలి ఉన్న నిధులకు సంబంధించి పనులను జనవరి 31వ తేదీ లోగా పూర్తి చెయ్యాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. మిగిలి ఉన్న నిధులకు సంబంధించి పనులు పూర్తి చేయలేకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధులు సక్రమంగా మంజూరు కావని స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రజలకు నేరుగా లాభం చేకూర్చే కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏవి పెండింగులో ఉండకూడదని, ప్రతి శాఖ తమకు వచ్చిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించాలని అన్నారు. కేటాయించిన అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేసి, అభివృద్ధి పనులు ప్రజలకు వాడుకలోకి తేవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, ఉపాధి, గృహనిర్మాణం, తాగునీరు, విద్య, ఆరోగ్యం, ఐసిడియస్, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, తదితర శాఖలు సంబంధించిన పథకాలు అమలుపై అధికార్లు ప్రత్యేక దృష్టి సారించాలని, గడువు లోగా లక్ష్యాలు పూర్తిచెయ్యని అధికారులపై శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు.ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ యస్ ఇ జింక రమేష్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విశ్వమోహన్ రెడ్డి, జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె.అమృతం, ఆర్డబ్ల్యూఎస్ అధికారి జి.హరినాథ బాబు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, సర్వశిక్ష అభియాన్ ఎపిడి పంకజ్ కుమార్, ఐసిడి యస్ పిడి పి.శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి సి.హెచ్. సూర్య చక్రవేణి, వన్ స్టాఫ్ సెంటరు అడ్మినిస్ట్రేటరు సి.హెచ్.నిర్మల, మిగిలిన సంబంధిత అధికారులు వారివారి కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన.

- ప్రతి గ్రామానికి పోలవరం ప్యాకేజీ.
- నాలుగు సచివాలయాలు ఆర్.బి.కె .హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం.
- మండలంలో ప్రతి నెల మొదటి శుక్రవారం పర్యటన.
- మాజీ ఎంపీ సోడారామయ్య మనవడి మృతికి వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే.


ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం.

మండలంలోని ప్రతి గ్రామంలోనూ నేనున్నాను అంటూ విస్తృత పర్యటన చేసి నాలుగు సచివాలయాలను వ్యవసాయ ఆర్ బి కె. హెల్త్ సెంటర్ ప్రారంభించిన అనంతరం ముల్లూరు గ్రామంలో పార్టీ కార్యకర్త మృతికి సంతాపంగా వారి కుటుంబాన్ని కలిసి ఓదార్చిన అనంతరం మాజీ ఎంపీ సోడా రామయ్య మనవడు మృతితో వారి కుటుంబం దిగ్భ్రాంతిలో ఉండటంతో వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది అనంతరం టేకుల బోరు గ్రామంలోని ఉదయ భాస్కర సినిమా హాల్లో సభను ఏర్పాటు చేయటం జరిగింది అందులో ని టిడిపి మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కర రావు పోడియం అప్పారావు మాట్లాడుతూ మండలంలోని ఉన్న అనేక సమస్యలపై ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవికి వివరించడం జరిగింది సమావేశానికి సుమారు 800 మంది ప్రజలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో ప్రతి పంచాయతీ నుండి ప్రజా ప్రతినిధులు ప్రజలతోని మాట్లాడించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయించే విధంగా మాట్లాడించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనేక తప్పిదాలు చేశారు అందుకుగాను మరలా వారి ప్రభుత్వానికి చేదు అనుభవాన్ని మీరే కల్పించారు మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో పోలవరం సమస్యను తెలియజేసి కూటమి ప్రభుత్వం నుండి 1000 కోట్ల రూపాయలను మంజూరు చేయించి ముంపు ప్రాంత ప్రజలకు మేమున్నాము అని తెలియజేయడం జరిగింది అలాగే పోలవరం ముంపుకు గురైన ప్రతి గ్రామాన్ని కూడా ముంపు బాధితులుగా గుర్తించి ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా పోరాడతాని అలాగే రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి ప్రతి పంచాయతీ నుండి మా ఓటమి సభ్యులను గెలిపించి మాకు బహుమతిగా ఇవ్వాలని అలాగే మీకు ఏ సమస్య వచ్చినా ప్రతి శుక్రవారం మా పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మీ సమస్యలు స్వీకరించడం జరుగుతుంది ఆ సమస్యలు నా వద్దకు తీసుకువచ్చి ఆ సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. ప్రతి నెల మొదటి శుక్రవారం నేను వచ్చి మిగిలి ఉన్న మీ ఫిర్యాదులను సేకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలియజేసారు అలాగే కొత్తగా కాంగ్రెస్ పార్టీ వైసిపి పార్టీల నుండి భారీ ఎత్తున టిడిపి పార్టీలో చేరడం జరిగింది అందులో మర్రిగూడెం పంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీకి కంచు కోటగా ఉన్న ఆ పంచాయతీ నుండి సుమారు 100 కుటుంబాలు కొండ్రాజు పేట గ్రామం నుండి 20 కుటుంబాలు టిడిపిలోకి ఆహ్వానిస్తూ ఎమ్మెల్యే వారికి టిడిపి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సమావేశంలో అబ్జర్వర్ శ్రీనివాస యాదవ్, మాజీ జెడ్పిటిసి కన్యకా పరమేశ్వరి, చలికాని ఉమామహేశ్వరరావు వారి సతీమణి, ఎస్.కె రసూల్, ప్రేమ్ చంద్ ఇంటి భాస్కరరావు,హెచ్,రవి హెచ్ రామ, చిన్ని బొట్టు భాస్కరరావు, పార్టీ కార్యకర్తలు ఇతర నాయకులు పాల్గొన్నారు



## బాధిత మహిళలకు వన్ స్టాఫ్ సెంటరు ద్వారా మెరుగైన సేవలు అందించాలి

- వరకట్నం నిషేధ చట్టం పక్కాగా అమలు చెయ్యాలి, బాల్య వివాహాలు జరగకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టాలి.
- బాధిత మహిళలు, బాలికలు సహాయం కోసం టోల్ ఫ్రీనెంబర్లు 112, 181, 14416 ద్వారా తెలియ జెయ్యవచ్చును.
- బాధిత మహిళలు సహాయం కోసం ఏర్పాటుచేసిన వన్ స్టాఫ్ సెంటరుకు సహాయం కోసం వచ్చిన మహిళలకు మెరుగైన సహాయం అందించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు



ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం వన్ స్టాఫ్ సెంటరు ఒ వరకట్న నిషేధ చట్టంపై త్రైమాసిక సమీక్ష మరియు కన్వర్జెన్స్ సమావేశ సలహా బోర్డు మిషన్ శక్తి కింద సమావేశాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వన్ స్టాఫ్ సెంటరు ద్వారా మహిళలు, బాలలకు అందుతున్న సహాయ కార్యక్రమాలపై జిల్లా కలెక్టరు అధికారులతో కలిసి సమీక్షించారు. టోల్ ఫ్రీ ద్వారా, పిజిఆర్ యస్ ద్వారా ఎన్ని కేసులు వచ్చాయి, ఎన్ని కేసులు పరిష్కారం అయ్యాయని మండలాలు వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, తదితర బాధిత మహిళలకు ఆశ్రయం కల్పించి, వారి సమస్య పరిష్కారం అయ్యేంత వరకు సహాయం అందించడం వన్ స్టాఫ్ సెంటరు సిబ్బంది బాధ్యత అన్నారు. బాధిత మహిళలు, పిల్లలకు వారి సమస్యలను గుర్తించి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగు ఇవ్వడం, అవసరమైతే ఎఫ్ ఐఆర్ కేసు నమోదు చేసి వారికి సత్వర న్యాయం అందించే దిశగా వన్ స్టాఫ్ సెంటరు సిబ్బంది కృషి చెయ్యాలని అన్నారు. గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు సమస్య బాధితులు టోల్ ఫ్రీ 112, 181, 14416 నెంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చునని, బాధితులకు ఉపయోగపడేలా ఈ ఫోన్ నెంబర్లు అన్ని ప్రధాన కూడళ్లలో డిస్ ప్లే చెయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. వాల్ పోస్టర్లు, కరపత్రాలు విరివిగా పంపిణీ చేసి, అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి ప్రింటు ఎలక్ట్రానిక్ మీడియా వారికి తెలియజేసి పబ్లిష్ అయిన క్లిప్పింగ్లు జిల్లా కార్యాలయం కు పంపించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా బాల్యవివాహాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రోత్సహించినా, జరిపించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందుగా సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచాలని, వెనువెంటనే తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా మహిళలు కుటుంబ తగాదాలతో ఇంటినుండి బయటకు వచ్చిన మహిళలు, ఇంటి సమస్యలు కారణంగా పారిపోయి వచ్చిన బాలలకు కౌన్సిలింగు ఇచ్చి వారిని చేతపట్టుకుని ఇంటికిచేర్చి కుటుంబసభ్యులకు అప్పజెప్పాలని అప్పజెప్పాలని తెలిపారు. ఎటువంటి ఆధారం లేని మహిళలు, పిల్లలకు పునరావాస గృహాలకు తరలించాలన్నారు. బాధిత మహిళలు వారి కాళ్ళపై వారు నిలబడేవిధంగా స్వయం ఉపాధి అవకాశాలు, వారి అర్హతను బట్టి ఉద్యోగమేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, అదనపు ఎస్పీ నక్కా సూర్య చంద్రరావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, ఐసిడి యస్ పిడి పి.శారద, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, సెట్ వేల్ సిఇవో కె.యస్.ప్రభాకర రావు, విభిన్న ప్రతిభవంతుల సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్, యల్డియం డి.నీలాద్రి, వన్ స్టాఫ్ సెంటరు అడ్మినిస్ట్రేటర్ సిహెచ్. నిర్మల, నోడల్ అధికారి ఏలూరు తులసి, కమీటీ సభ్యులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలుకు భద్రతకు చర్యలు..

–జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్.



ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు.గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును ఆయన తో పాటు రెవిన్యూ, ఎన్నికలు, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ,ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. ఈవీఎం గోదాము పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదామును తనిఖీ చేసి, నివేదిక పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ పరిశీలనలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.